సమావేశము – III
వాల్యూము – I
సెం. 5.

వెల : రూ. 11–00
14 మార్చి, 2015
శనివారము,
(శక సం. 1936,
ఫాల్గుణం – 23)

# తెలంగాణ శాసన పరిషత్ కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | ... | 01 –21 |
| 2. | సభా కార్యక్రమం : ... వాయిదా తీర్మానాల తిరస్కరణ గురించి | ... | 22 |
| 3. | 2015–16 సంవత్సరపు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు) | ... | 23 – 47 |


******

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| **డెప్యూటి చైర్మన్** | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | : | డా. వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీమతి యస్. నాగమణి |

* * * * *

# తెలంగాణ శాసన పరిషత్తు

## (మూడవ సమావేశము – ఐదవ రోజు)

## శనివారం, మార్చి 14, 2015

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

* * *

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మిస్టర్ ఛైర్మన్: Question hour. Qn.No. 509, ప్రశ్న వేసిన సభ్యులు శ్రీ పూల రవీందర్ గారు ఇంకా రాలేదు. తరువాత Qn. No. 565. గౌరవ ఆర్థికమంత్రిగారికి శాసన సభలో వేరే బిజినెస్ ఉండటం వల్ల, మొదటగా ఈ ప్రశ్నని టేకప్ చేయవలసిందిగా కోరారు.

**ప్రశ్న నెం. 565:** శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్: గౌరవనీయులైన పౌరసరఫరాలు, ఆహార, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :

ఎ) రాష్ట్రంలో ఇప్పటివరకు జారీ చేసిన ఆధార్ కార్డులు జిల్లా వారీ వివరాలు ఏమిటి :

బి) ఈ పథకం శీఘ్రగతిన సమర్థవంతంగా అమలుచేయడం కోసం ప్రభుత్వేతర సంస్థల సేవలను వినియోగించుకునే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

గౌరవ పౌరసరఫరాలు, ఆహార, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఈటల రాజేందర్ :

ఎ) భారత విశిష్ట గుర్తింపు సంస్థ (UIDAI), SITI, అయోగ్ సమర్పించినట్లుగా రాష్ట్రంలో ఇప్పటివరకు జారీ చేసిన ఆధార్ కార్డుల జిల్లావారి వివరాలను జతపరచడమయినది.

బి) కేంద్ర ప్రభుత్వం, భారత విశిష్ట గుర్తింపు సంస్థ (UIDAI) SITI, అయోగ్, ఈ పథకాన్ని అమలుపరుస్తున్నది. తెలంగాణ ప్రభుత్వానికి ఏవేని అట్టి ప్రతిపాదనల గురించి తెలియదు.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, దీన్ని కొన్ని ప్రైవేటు వారికి అప్పచెప్పడం వల్ల, కొన్ని అక్రమాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం NGO సంస్థలకు అప్పచెబితే, కొంత పారదర్శకంగా ఉండే అవకాశం ఉంది కాబట్టి, ఆ విషయంలో ప్రభుత్వం ఏదన్నా ఆలోచన చేస్తుందా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. మొన్న ప్రైవేటు వారు నిర్వహించిన దానిలో అక్కడక్కడా కొన్ని అక్రమాలు జరిగినట్లు తెలిసింది. అందుకని NGOs/ ప్రభుత్వేతర సంస్థలకు ఇస్తే, కొంతమటుకు న్యాయంగా జరిగే అవకాశం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం ఏదన్నా ఆలోచన చేస్తున్నదా తెలుపగలరు.

శ్రీ ఈటల రాజేందర్(ఆర్థిక మరియు పౌరసరఫరాల శాఖామాత్యులు) : అధ్యక్షా, నిజానికి ఇది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకం. ఇందులో రాష్ట్రాల ప్రమేయం చాలా తక్కువ. ఏ పాలసీ మేటర్ ప్రకటించాలన్నా, కేంద్ర ప్రభుత్వం చెయ్యాల్సిందే తప్ప, రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఏమీ ఉండదు. రెండవది దీనిని మన రాష్ట్రంలో పౌర సరఫరాల శాఖ వారికి ఇవ్వడం జరిగింది. ఇప్పటికే 450 సెంటర్లు నిరంతరంగా గ్రామీణ ప్రాంతాలలో

పనిచేస్తున్నాయి. ప్రారంభంలో 408 సెంటర్లు ఉండేవి. దీనిలో మొదటి విడతగా మహబూబ్ నగర్, నిజామాబాద్, నల్గొండ , హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్ వంటి జిల్లాలలో పని ప్రారంభిస్తే, రెండవ విడతగా మెదక్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం వంటి జిల్లాలలో ప్రారంభించబడింది. దీనిలో జిల్లాల వారీగా కూడా సమాచారం కోరారు. ఇవ్వమంటే ఆ లిస్టు కూడా అందచేస్తాము. కాకపోతే, దీనిలో దేశంలో ఎక్కడ నుండైనా నమోదు చేసుకునే అవకాశం ఉంది కాబట్టి యూనిక్ ఐడెంటిఫికేషన్, బయోమెట్రిక్ అవన్నీ ఉంటాయన్న విషయం గౌరవ సభ్యులకు తెలుసు కాబట్టి, మన జనాభా కంటే కూడా ఎక్కువ నమోదు అయింది అధ్యక్షా. మన రాష్ట్ర జనాభానేమో 3,50,96,453 ఉంటే, ఆధార్ కార్డులు లింకేజీలో 3,62,05,809 వచ్చినాయి. అంటే దాదాపు 103 శాతం ఎక్కువగా నమోదు అయింది. ఇప్పటికే 83% లింకేజీ చేయడం జరిగింది. ఇంకా 12% దానిని సీలింగ్ చేయవలసి ఉంది. త్వరలోనే అది కూడా పూర్తి చేయడం జరుగుతుంది. అయితే దీనిలో మీరు చెప్పినట్లుగా, మొన్న పెన్షన్లు ఇచ్చిన సందర్భంలో ఈ ఆధార్ కార్డులతో అనుసంధానం చేయడం వల్ల దాంట్లో బయో మెట్రిక్ ఉంటుంది, దానివలన duplication జరగకుండా ఉండే ఆస్కారం ఉంటుంది. కాని, దానిలో ఇచ్చినటువంటి data ను ఎప్పటికప్పుడు మార్చుకునే అవకాశం కూడా ఉంటుంది. గతంలో నా వయసు అరవై సంవత్సరాలు ఉండేది, ఇప్పుడు పెన్షన్ పథకం వచ్చింది కాబట్టి మార్పులు చేయమని కొందరు కోరుతున్నారు. ఇలాంటివన్నీ మా దృష్టికి వచ్చాయి. దానిని పరిష్కరించవలసిన అవసరం ఉంది. ఈ ఆధార్ కేంద్ర ప్రభుత్వ పథకమే అయినప్పటికి కూడా, రాష్ట్ర ప్రభుత్వం దీనిని అనుసంధానించుకుంటుంది. రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుగుణంగా దీనిని ఉపయోగించుకోవడం జరుగుతుంది.

## పింఛనుదార్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్

**ప్రశ్న నెం. 509:** శ్రీ పూల రవీందర్ః గౌరవనీయులైన ఆర్థికశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

ఎ) రాష్ట్రంలో పింఛన్‌దార్ల ప్రయోజనం కోసం కేంద్రం ప్రవేశపెట్టిన జీవన్ ప్రమాణ్ మాదిరిగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను ప్రవేశపెట్టాలని ఏదేని ప్రతిపాదన ఉన్నదా :

బి) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవ ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్) :

ఎ) అవునండి.

బి) ఈ ప్రతిపాదన చురుకైన పరిశీలనలో వున్నది. పంపిణీ చేసే అధికారులకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను NIC అభివృద్ధి చేయవలసి ఉంది. అందుకు సంబంధించిన అవసరాలను తెలుసుకోవడ మవుతున్నది. ఇందుకోసం Treasuries Accounts Director వద్ద లభ్యంగా వున్న సాంకేతిక మద్ధతు అనుకూలతను కూడా పరిశీలించడ మవుతుంది.

## తెలంగాణ రాష్ట్రంలో జారీచేసిన ఆధార్ కార్డుల జిల్లావారీ వివరాలు

| జిల్లా | జనాభా | పంపిణీ చేసిన ఆధార్ | పంపిణీ చేసిన ఆధార్ శాతం | శాశ్వత నమోదు కేంద్రాలు |
|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | 27,37,738 | 27,98,146 | 102 | 47 |
| హైదరాబాదు | 40,10,238 | 62,68,817 | 156 | 15 |
| రంగారెడ్డి | 52,96,396 | 47,17,819 | 89 | 36 |
| కరీంనగర్ | 38,11,738 | 36,96,748 | 97 | 54 |
| ఖమ్మం | 26,07,910 | 27,49,628 | 105 | 45 |
| మహబూబ్‌నగర్ | 40,42,191 | 38,28,159 | 95 | 64 |
| మెదక్ | 30,31,877 | 28,80,156 | 95 | 43 |
| నల్గొండ | 34,83,648 | 33,28,933 | 96 | 60 |
| నిజామాబాద్ | 25,52,073 | 24,95,084 | 98 | 39 |
| వరంగల్ | 35,22,644 | 34,42,319 | 98 | 47 |
| మొత్తం | 3,50,96,453 | 362,05,809 | 103 | 450 |

శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం వారు పెన్షన్ల విషయంలో జీవన్ ప్రమాణ్ కార్యక్రమం ప్రవేశ పెట్టారు. గతంలో ఉన్నటువంటి Life Certificate ను తీసుకుని, వ్యక్తిగతంగా వెళ్లవలసిన పని లేకుండా, డిజిటల్ Life Certificate ని produce చేసే విధానం ఏదయితే ఉందో దానిని మన రాష్ట్ర ప్రభుత్వం కూడా చేపట్టినట్లయితే, ఎక్కడ ఉన్నా, [illegible] లో మనం సమర్పించే అవకాశం ఉంటుంది. ఈ అవకాశం మన రాష్ట్రంలో కూడా కల్పించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఇప్పటికే నవంబర్ నుంచి మార్చి వరకు, ప్రతి సంవత్సరం, ఏ పెన్షన్‌దారుడైనా Life Certificate produce చేయవలసి ఉంటుంది. పెన్షన్ తీసుకుంటున్న కార్యాలయంలో గాని, బ్యాంకులో గాని ఆ సర్టిఫికెట్ సమర్పించవలసి ఉంటుంది. ఆ మధ్య కాలంలో పక్షవాతానికి గురయినటువంటి వారుగాని, బాగా వయసు పై బడినటువంటి వారు గాని, ఆఫీసుకి రావడం కష్టమవుతుందని వారికి ఒక సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ విధానంలో సంబంధిత ఆఫీసరే వారి ఇంటికి వెళ్లి, ఆ సర్టిఫికెట్ తెచ్చుకుని, పెన్షను ఇవ్వడం జరుగుతుంది. ఈ మధ్య కాలంలో గౌరవ ప్రధానమంత్రిగారు నవంబరు 10, 2014 నాడు ఈ జీవన్ ప్రమాణ్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దీనిలో పెన్షన్‌దారుడు కంప్యూటర్ కలిగి ఉండి, దానికి ఇంటర్‌నెట్ మరియు వెబ్ కేమెరా ఉన్నట్లయితే , దాని ద్వారా data పంపుకునే అవకాశం కల్పించారు. NIC వారు ఈ విషయంలో ఒక సమావేశం ఏర్పాటుచేస్తే, మన రాష్ట్రంనుంచి Treasuries & Accounts నుంచి అధికారులు హాజరు కావడం జరిగింది. ఇందులో విధివిధానాలు ఎలా ఉంటాయి, మనం చేయవలసింది ఏమిటి, అక్రమాలు జరగకుండా ఎలా నిరోధించాలా అనే అంశాలు పరిశీలించవలసి ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం వల్ల పెన్షన్‌దారుడు స్వయంగా ఆఫీసుకి వెళ్లడం జరుగుతుంది కాబట్టి, అధికారులు నిర్ధారించుకునే అవకాశం ఉంది. ఈ కొత్త విధానం వల్ల ఎప్పుడున్నా రెండు,మూడేళ్ల తరువాత ఏదన్నా అవకతవకలు దృష్టికి వచ్చినట్లయితే, సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకోవలసి వస్తుంది. అందుకని ఎలాంటి తప్పులకి ఆస్కారం లేని రీతిలో, మంచి software లభించి, ఈ పద్ధతిని అమలు చేస్తే, నష్టం లేదు అని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయ పడితే, తప్పకుండా కేంద్ర ప్రభుత్వం యొక్క మంచి ఆలోచనకి రాష్ట్ర ప్రభుత్వం కూడా తోడవుతుందని మనవి చేస్తున్నాను. దానికి సంబంధించి పూర్తి పరిశీలన చేస్తున్నాము.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పినదానిలో వాస్తవం ఉన్నది. అయినప్పటికి మనం Cell Phone ద్వారా కూడా thumb impression చేస్తే సరిపోతుంది. అప్పుడు తప్పులు జరిగే ఆస్కారం ఉండదు. కాబట్టి ఈ అవకాశం కల్పించవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఇంకొకటి దీనికి సంబంధం లేని ప్రశ్న అయినప్పటికి, ఆరోగ్య శాఖ మంత్రిగారికి విజ్ఞప్తి ఏమిటంటే పెన్షనర్స్ అంతా అరవై ఏళ్లు పై బడి, 70, 80 ఏళ్లవయసులో అనారోగ్యాలకి గురవుతున్నారు కాబట్టి, వారికి Health Cards ఇస్తామని మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ప్రకటించి ఉన్నారు. దానికి సంబంధించి 70% పని కూడా పూర్తయిపోయింది. ఇంకొక 30% పని మిగిలిపోయింది. వైద్య సదుపాయం అందించే విషయంలో కార్పొరేట్ హాస్పిటల్స్‌తో ఇంకా ఒప్పందం కుదరలేదు. అందుకని తమరి ద్వారా గౌరవ ఆరోగ్య శాఖ మంత్రిగారికి మరియు గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ Health Cards ని త్వరగా పూర్తిచేస్తే, అందరికి మేలు జరుగుతుంది.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఈ విషయం తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియచేయడం జరుగుతుంది.

భూ క్రమబద్ధీకరణ పథకం

**ప్రశ్న నెం.535** శ్రీ సబావత్ రాములు నాయక్: గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :

ఎ) హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో భూమి క్రమబద్ధీకరణ పథకం క్రింద అందిన దరఖాస్తుల వివరాలు ఏమిటి:

బి) అర్హమైనవిగా, తిరస్కరించదగినవిగా కనుగొన్న దరఖాస్తుల సంఖ్య ఎంత :

సి) అందుకు గల కారణాలు ఏమిటి?

ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) (శ్రీ మహ్మద్ మమ్మూద్ అలీ):

ఎ) అందిన దరఖాస్తుల సంఖ్య :

| జిల్లా | GO Ms.No. 58 ప్రకారం | GO Ms.No. 59 ప్రకారం |
|---|---|---|
| హైదరాబాద్ | 64,246 | 952 |
| రంగారెడ్డి | 1,43,790 | 11,744 |

బి - సి) సదరు దరఖాస్తుల క్షేత్ర పరిశీలన, సరిచూడడం వంటి ప్రక్రియ పురోగతిలో ఉంది. అందువల్ల ప్రక్రియ పూర్తయిన తరువాత మాత్రమే అర్హమైనవిగా, తిరస్కరించదగినవిగా కనుగొన్న దరఖాస్తుల వాస్తవ సంఖ్యను సమర్పించడమవుతుంది.

శ్రీ సభావత్ రాములు నాయక్ (నామినేటెడ్): అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకి గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ, హైదరాబాద్ జిల్లాలో 64,246 దరఖాస్తులు, రంగారెడ్డి జిల్లాలో 1,43,790 (G.O.Ms.No.58), (G.O.Ms.No.59) 11,744 దరఖాస్తులు అందాయని చెప్పడం జరిగింది. కాని ఎంతమందికి క్రమబద్ధీకరణ చేసారో వారి సంఖ్యను చెప్పలేదు. ఈ పథకం క్రింద స్వీకరించిన దరఖాస్తుల సంఖ్యను చెప్పారు కాని, ఎంతమందికి regularization చేసారన్నది చెప్పలేదు. ఆ రోజులలో మన గౌరవ శాసన సభ్యులే మీకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. G.O.Ms.No.59 వల్ల రేపు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలలో ప్రభుత్వానికి చెడు పేరు రావడానికి అవకాశం ఉంది, కాబట్టి పరిశీలించవలిసిందని మీకు, మరియు మంత్రివర్యులు శ్రీ మహమూద్ అలీ గారికి , గౌరవ హోం మంత్రి శ్రీ నాయని నర్సింహా రెడ్డి గారికి, రవాణా శాఖ మంత్రి శ్రీ మహేందర్ రెడ్డి గారికి మరియు వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సి. లక్ష్మారెడ్డి గారికి అనేక కాలనీ వాసులు వచ్చి దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. కాని, ఇంత పని చేసే ప్రభుత్వం G.O.Ms.No.59 వలన రేపు మన హైదరాబాద్‌లో గాని, చుట్టుపక్కల రంగారెడ్డిలో గాని, చాలా చెడు పేరు వచ్చే అవకాశం ఉంది అధ్యక్షా. మీ ద్వారా గౌరవ మంత్రివర్యులకు ఈ G.O.Ms.No.59 లో ఏదయినా క్రమబద్ధీకరణకు వెసులుబాటు కల్పించే ఆలోచన ఉన్నదా, ఉంటే దాని వివరాలు తెలియచేయమని కోరుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI (Assembly Constituency): Sir, the Hon'ble Deputy Chief Minister has given some information in connection with the number of applications received and the status thereto for the housing programme. My point over here is that how come such a less number of applications were received in Hyderabad and R.R. District while there is a huge demand for providing housing to the poor people living in the slum areas. For years together they are eagerly looking forward to the various successive Governments to provide them the necessary houses to live in. Further, the Government has categorically stated in the all-party meeting that it has constituted three Committees such as Sinha Committee, Task Force Committee besides constituting three House Committees in the Legislature and their reports are awaited. Therefore, in this regard, through you, Sir, I would like to request the Government to furnish the details of housing

requirements and the number of applications pending with the Government at various stages particularly in Hyderabad and Ranga Reddy Districts. It is good that the Government has conducted a detailed survey in the recent past and also has come forward to regularize the properties which are not yet been regularized for the last several years. As far as these "yet to be regularized properties" are concerned, several wakf properties are involved besides poromboke lands are also involved. Under such circumstances, how can the Government regularize those properties which are situated in wakf and various other forms of land? That is the reason why, the policy and programme of the Government to regularize the properties, has not become successful. Therefore, considering all these bottlenecks, I urge upon the Government of Telangana to carefully examine the legalities of regularization of those properties which are involved viz., wakf, assigned and other Government lands. As far as G.O.Ms.No.59 is concerned, there is clarity, but, we on behalf of our party, request the Government not to go ahead with the implementation of the G.O.Ms.No.58 and the same should be dispensed with immediately and avoid inconvenience to the general and poor public. I also request the Government to furnish the details of Mandalwise applications received and their status.

صاحب! یہاں پر مسئلہ یہ ہو رہا ہے کہ ایک تو میں آپ سے mandal wise آپ کے ذریعہ ریونیو منسٹر صاحب سے گزارش کرتا ہوں
کہ mandal wise data ہم کو فراہم کیجئے۔ دوسری چیز یہ جو slab system لگایا گیا ہے، upto 125 for poor
اس کے اوپر people, that is being given free, that is wonderful. Sir, that is very good.
جو fees لگائے ہیں، percentage wise in the slab system, صاحب، اس میں مسئلہ یہ ہے کہ حیدرآباد میں کئی ایسی
جائیدادیں ہیں which have been declared by one former Collector, he had taken up a
Survey اور انہوں نے کئی جائیدادوں کو گورنمنٹ بول کر identify کر دیا۔ شہر میں ایسی ہزاروں جائیدادیں ہیں جو انہوں نے
identify کیا ہے، جہاں پر لوگ 50 سال، 60 سال سے، کئی زمانے سے رہ رہے ہیں، اور کئی مالکین ایک کے بعد ایک بدل گئے، ایک
سے دوسرے نے خریدا، اس سے کسی اور نے خریدا اور registrtion کروایا تو آج کی market value کے حساب سے، اگر جو
آدمی already market value دے کر جائیداد خریدا ہے، اگر اس کو پھر 75% یا پھر اس کا 55% دینا پڑے گا تو وہ کہیں سے
نہیں دے سکتا، اتنا پیسہ کسی کے پاس نہیں ہوگا۔ میں سمجھتا ہوں کہ وہ اہم وجہ ہے اس میں، اس لئے یہ اسکیم کامیاب نہیں ہو رہی ہے۔ ہم
حکومت سے یہ کہنا چاہیں گے کہ جہاں پر وقف جائیدادیں شامل ہیں، جو مفت دے رہے ہیں، وہاں پر بہت ہی carefully
examination کرنا چاہئے۔ اور دوسری چیز یہ جو assigned and Government lands ہیں، ان میں بھی جو پرانی
جائیدادیں ہیں، ان کو check کرنا چاہئے، اور ان تمام چیزوں کو check کرتے ہوئے میں تو کہوں گا کہ G.O.No.58 پر ابھی
فی الحال کوئی فیصلہ نہیں لینا چاہئے 59 پر جب تک کوئی clarity نہیں آتی، کیونکہ یہ بہت بڑا burden ہے حیدرآباد کے لوگوں
پر۔ میں آپ کے ذریعہ کہنا چاہتا ہوں کہ منسٹر صاحب اس پر کیا کریں گے، اور mandal wise ہم کو data فراہم کریں۔

SRI MOHAMMED MAHMOOD ALI (HON'BLE DEPUTY CHIEF MINISTER, Revenue Dept.): In accordance with the G.O.Ms.No.58, 64,246 applications and as per the G.O.Ms.No.59, 952 applications have been received in Hyderabad District and as far as the Ranga Reddy District Sri Mohammed Mahmood Ali (Hon'ble Deputy Chief Minister, Revenue Dept.) : In accordance with the G.O.Ms.No. 58, 64,246 applicagions and as per the G.O.Ms.No. 59,952 applications have been received in Hyderabad District ad as far as the Ranga Reddy District is concerned, 1,43,790 applications as per the G.O.Ms.No.58 and 11,744 applications according to G.O.Ms.No.59 have been received. Further, answer to B and C is that the process of field verification, scrutiny etc. of above applications is in progress and as such the exact number of applications found to be eligible /rejected will be submitted upon completion of the process.

ఉ. 10.20 శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు(స్థానికసంస్థలు – హైదరాబాద్): అధ్యక్షా, ఈ 58, 59 జీ.ఓ ల గురించి మనందరికీ బాగా తెలుసు. హైదరాబాదులో సమారుగా పది హేను వందల నుంచి రెండు వేల వరకు స్లమ్స్ ఉన్నాయి. రాజ్ భవన్ దగ్గర ఉన్న మక్తాలో 125 గజాల లోపున్న బిల్డింగులు చాలా ఉన్నాయి. వీళ్లకు జీ.ఓ. నెం.58 వర్తించదు, వీళ్లంతా జీ.ఓ. నెం.59 క్రిందకి వస్తారంటూ ఖైర తాబాదు తహశీల్దారు నోటీసులు ఇచ్చారు. వాళ్లంతా 50, 70 గజాలలో ఉంటున్నారు. ఈ చిన్న స్థలంలోనే స్లాబు వేసుకున్నారు. స్లాబు వేసుకున్నారు కాబట్టి మీరు పేద వారి క్రిందకి రారు, జీ.ఓ. నెం.59 క్రిందకి వస్తారని చెబుతున్నారు. ఆవిధంగా చేయమని ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదే శాలేమైనా వచ్చాయా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, జీ.ఓ. నెం . 58 మరియు 59 ల క్రింద రూ.21వేల కోట్లతో చాలా చక్కటి కార్యక్రమం చేప ట్టారని ఆల్ పార్టీ మీటింగులో చెప్పారు. అయితే ప్రభుత్వం సరిగా exercise చేయకపోవడంతో స్పందన సరిగా రాలేదు.

లీగల్ కేసులకు సంబంధించిన డేటా ఏదైనా ఉందా? ఇప్పటి వరకు ఎన్ని లీగల్ కేసులు కోర్టుల్లో ఉన్నాయి? ఎన్ని గవర్న మెంటు ప్రాపర్టీస్ ఆక్యుపేషన్‌లో ఉన్నాయి? ఈ విషయా లను చర్చించడానికి మీరు మళ్లీ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తారా? దీనికి poor response రావడానికి కారణమేమిటి? ప్రభుత్వం properగా exercise చేయక పోవడానికి కారణమేమిటి? కేసుల డేటాతో సహా అన్ని వివ రాలు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాదరావు(స్థానిక సంస్థలు – కరీంనగర్): అధ్యక్షా, కేవలం హౌస్ కన్‌స్ట్రక్షన్ ఉన్నంత వరకు మాత్రమే రెగ్యులరైజ్ చేసే అవకాశం జీ.ఓ. నెం.లో 59లో ఉంది. గతంలో హుడా, గ్రామ పంచాయతీల పరిధిలో లే అవుట్స్‌కి అప్రూవల్ ఇచ్చారు, ప్లాట్లు అమ్ముకున్నారు, రిజి స్ట్రేషన్ చేశారు. కానీ దాని తర్వాత అది గవర్నమెంటు భూమని, అసైన్డ్ ల్యాండ్ అని పలు రకాల న్యాయపరమైన సమస్యలు రావడం జరిగింది. అటువంటి వాటిని కూడా రెగ్యులరైజ్ చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా? ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు గానీ ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. వాటిని రెగ్యులరైజ్ చేసే అవకాశం ఏమైనా ఉందా? తెలియ జేయాలని కోరుతున్నాను.

جناب محمد سلیم(Janab Mohd.Saleem): چیرمین صاحب! ہمارے ریوینیو منسٹر صاحب سے میری اپیل ہے، ہمارے ڈپٹی سی ایم صاحب سے کہ حکومت 125 sq.yds. جو زمین دے رہی ہے، free regularize کرنے کے لئے، اس میں پبلک بعض وقت یہ کرتی ہے کہ وقف کی زمین کو ایم آر او سے مل کر گورنمنٹ لینڈ قرار دے کر regularize کرنا چاہتی ہے، لیکن اس کی گیزٹ کی تحقیق کر کے اس کو regularize کرنا چاہئے کیونکہ وقف کی زمین کو regularize نہیں کیا جا سکتا۔ اس کے اوپر ہمارے چیف منسٹر صاحب کو ذرا serious لینا چاہئے۔

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి(ఉపాధ్యాయుల నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్): అధ్యక్షా, ఈ జీ.ఓ. 58 అన్నది ...పేద వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో, 125 గజాల లోపున్న వారందరికీ కూడా వాళ్ల ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం ఇచ్చిన జీ.ఓ. దానికి ఎవరికీ ఆక్షేపణ లేదు. కానీ జీ.ఓ. నెం.59 విషయంలో మాత్రం చాలా క్లారిటీ రావలసిన అవ సరం ఉన్నది. నాతోబాటు చాలా మంది హౌసింగ్ సొసై టీలు ఏర్పాటు చేసుకుని హౌస్ సైట్స్ కొనుగోలు చేశారు. మేము కర్మన్‌ఘాట్‌లో ఒక హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసు కున్నాం . పట్టాదారు నుంచి భూమిని కొనుగోలు చేశాం, ఒక్కొక్కరికి మూడు వందల గజాల చొప్పున ప్లాట్లను కేటా యించడం జరిగింది. తీరా ఇళ్లు కట్టుకోవడానికి బ్యాంకు లోన్ కోసం పోతే ... మీరు కొన్నది పట్టాదారు నుంచి కాదు, అది అసైన్డ్ ల్యాండని, మళ్లీ రిజిస్ట్రేషన్ చేయించుకోమని చెప్పారు. ఆనాడున్న రేటు ప్రకారం మేము భూమి కొన్నాం. మరి ఈనాడున్న రేటు ప్రకారం దాన్ని క్రమబద్ధీకరించుకో మని చెబితే అది మాకెంత భారం అవుతుందో తెలియదా? కాబట్టి 59వ జీ.ఓ.లో ఇంకా స్పష్టత రావలసి ఉంది. దాని మీద సరైన వివరణ ఇచ్చి, గతంలో అమ్మిన వారి నుంచి ఈ మొత్తాన్ని వసూలు చేస్తారా లేక ఏమి చేస్తారో డెప్యూటీ చీఫ్ మినిష్టర్/రెవెన్యూ శాఖా మంత్రి గారు చెప్పాలని, దీనికి ఏదైనా ఒక పరిష్కారం మార్గం చెప్పాలని కోరుతున్నాను.

جناب محمد محمود علی(Janab Mohd.Mahmood Ali): چیرمین صاحب! راملو نائک صاحب جو بول رہے ہیں، lands کا جو figure ہے application کا، اس کے لئے 90 دن کا وقت ہے۔ 90 دن پورا correct کرنے کے بعد scrutiny کرنے کے بعد پورا figure ہمارے سامنے آئے گا کہ کون لوگ سرکاری زمین پر ہیں، کون لوگ litigation کی زمین پر ہیں، کون وقف کی زمین پہ ہیں۔ ویسے تو وقف کی زمین اور Endowments کی زمین کے ہم قبول نہیں کر رہے ہیں مگر پوری طریقہ سے detailed ہونے کے بعد 90 دن کے بعد، اور ہمارے الطاف حیدر رضوی صاحب نے جیسا بتایا، ہمارے شہر سے کم درخواستیں آئیں، جو ضلع رنگا ریڈی ہے وہ شہر کے اطراف میں ہے، جیسا اویسی ہے، ایسے بہت سارے علاقے ہیں، وہاں سے کافی درخواستیں آئی ہیں سرکاری اراضی پر لوگ قابض ہیں۔ دوسری بات یہ ہے کہ وقف بورڈ کی زمین ہو یا Endowments کی زمین ہو یا litigation کی زمین ہو، کبھی بھی اس کا settle نہیں کریں گے۔ ایک اور بات میں ہمارے تمام ممبروں سے بتانا چاہتا ہوں کہ already دو میٹنگس ہو چکی ہیں، ایک اور بار پوری درخواستیں آنے کے بعد، اور scrutiny ہونے کے بعد ایک اور میٹنگ بلائی جائے گی۔ پہلے کے لوگ خرید چکے تھے، پھر دو، تین تین بار خرید چکے ہیں، آج جو بھی market value، جو بھی 125 registration value گز سے زیادہ ہے 150، گز تک ہے، only for جو غریب آدمی ہے، ان سے 10% لے رہے ہیں۔ جو Government registration value ہے، اس کا 25 گز کا صرف 10% لے رہے ہیں، کیونکہ All Party Meeting میں یہ طے کیا گیا تھا کہ 125 گز زمین لوگوں کو مفت دیں گے۔ اس کے بعد اگر 140 ہو یا 145 ہو یا 150 گز ہو تو کیا کریں گے؟ registration کا جو market value ہے، اس کا 10% لیں گے۔ اور یہ پورے لوگوں کے ساتھ discuss کرنے کے بعد ہی فیصلہ لیا جائے گا۔ مارکٹ ریٹ نہیں ہے صاحب، یہ جو registration کروائے گے وہ 2014 کا ریٹ ہے، 2nd June کو جو لگا تھا، اس وقت کا جو مارکٹ ریٹ ہے، اس کا 10% لے رہے ہیں ان سے جو غریب لوگ ہیں۔ ان کے لئے اب پربھاکر صاحب نے بھی سوال کیا۔ یقیناً کئی جگہ ایسا ہے صاحب جیسا market value جیسے نیا پرانا شہر میں 50,000 ہے، بعض جگہ سلم ایریوں میں اتنا نہیں ہے، باضابطہ اس کے لئے ہم کمیٹی میں طے کر کے ہمارے ایک ہی مقصد ہے صاحب، ہمارے تمام بھائیوں کا سوال ہے، میں ایک ہی بار میں دیتا ہوں، ہمارا ایک ہی مقصد ہے کہ غریبوں کو relaxation دینا چاہئے۔ ایک اور سوال تھا پربھاکر صاحب وغیرہ کا کہ جو لوگ 60 گز پر بھی گھر بنا لئے، جس پر تین، چار منزلہ مکان بنا چکے ہیں، جو ہم income limit رکھے، دو لاکھ کا شہر کے اندر، وہ دو لاکھ سے زیادہ ان کی آمدنی ہے صاحب ان کا جو کرایہ آ رہا ہے وہ 20,000-30,000 تک صرف کرایہ آ رہا ہے، وہ رہتے ہوئے چار منزلہ بنا دئے ہیں۔ 70 گز بعض جگہ پر ہے وہ سلم ایریے میں روڈ پر ہیں، اس کے لئے باضابطہ ایک کمیٹی تشکیل دی جائے گی، کمیٹی کے ذریعہ commercial دیکھتے ہوئے اس پر غور کر کے کیا جائے گا۔ یہ پورا مکمل ہونے کے بعد ایک میٹنگ اور بلائی جائے گی۔ بھائی پربھاکر صاحب! ابھی اس کا 90 دن کا وقت ہے۔ 90 دن میں سدھاکر صاحب، ہر چیز سامنے آجائے گی۔ جو کورٹ کیس ہے، اس کو کل نہیں کریں گے، جو کورٹ کیس چل رہا ہے، حکومت کو کیا authority رہتی غریب کو allow کرنے کی؟ کورٹ کا فیصلہ ہونے کے بعد اگر وہ حکومت کی زمین ہو تو

الاٹ کیا جائے گا۔ ہمارے سلیم صاحب اور راملو نائک صاحب نے بھی جیسا بتایا کہ جو وقف کی زمین ہے ہم کو کیا حق رہتا وقف کی زمین دینے کا یا Hindu Endowments کی زمین دینے کا؟ ضرور اس کا ایک ہی مقصد ہے۔ تلنگانہ میں خاص طور پر حیدرآباد اور رنگا ریڈی میں litigations کے زمینات بہت زیادہ ہو گئے، حکومت قانون لانا چاہتی ہے جس کی وجہ سے لوگ زمینوں پر ناجائز قبضہ نہ کر سکیں۔ آج حال ایسا ہے کہ بہت سے لوگ جہاں سرکاری زمین نظر آئے، جہاں وقف کی زمین نظر آئے، قبضہ کر رہے ہیں، اس لئے ہم قانون لانا چاہ رہے ہیں تا کہ لوگوں کو قبضہ کرنے کی ہمت نہ ہو سکے۔ یہ وقف اور گورنمنٹ لینڈ تو ریکارڈ میں ہے، وقف کی زمین کا ریکارڈ گیزٹ میں ہے ضرور، آج پچاس سال سے نہیں ہوا، آٹھ نو مہینے میں کیا کیا ہو سکتا ہے؟ اس لئے کوئی درخواست final نہیں کر رہے ہیں، allow نہیں کر رہے ہیں۔ اور آپ لوگوں سے میٹنگ کی جائے گی اور اس سے separate کیا جائے گا۔

سری ایس۔ راملو نائک (Sri S.Ramulu Naik): رضوی صاحب میرا تھوڑا سوال ہے، آپ ذرا بیٹھئے۔ منسٹر صاحب بیٹھے ہوئے ہیں۔

శ్రీ సబావత్ రాములు నాయక్: అధ్యక్షా, 90 రోజుల్లో వివరాలు ఇస్తామన్నారు. 70 గజాలలో ఒక బిల్డింగు కట్టాం. అందులో నలుగురు అన్నదమ్ములుంటారు. ఆ 70 గజాలలో నాలుగు అంతస్తులు వేస్తే నాలుగు కుటుంబాల సభ్యులుంటారు. దాన్ని కమర్షియల్ కన్‌స్ట్రక్షన్ క్రింద పరిగణిస్తే ఎలా? ఈ విషయంపై ఆలోచించాలి. ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసిన తర్వాత, రెవెన్యూ సెక్రటరీ మీనా గారి లాంటి మంచి అధికారులున్న తర్వాత, 59వ జీ.ఓ. లాంటివి రావడం వల్ల కొంత ఇబ్బంది కలుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో నేను తిరుగుతున్నపుడు ఈ 59వ జీఓ ప్రశ్న గురించి ప్రస్తావన వచ్చింది. మీరు కుటుంబ సభ్యుల వివరాలు తీసుకోండి, 70 గజాలలో ఎంత మంది ఉంటున్నారో తెలుసుకోండి. దాన్ని కమర్షియల్‌గా పరిగణించడం వల్ల చాలా ఇబ్బంది అవుతోంది. బంజారాహిల్స్‌లో అనేక స్లమ్స్ ఉన్నాయి. బంజారాహిల్స్‌లో ఉన్న మార్కెట్ వ్యాల్యూ ప్రకారం ఈ పేద వారికి రెగ్యులరైజ్ చేస్తామంటే కట్టుకున్న బిల్డింగు అమ్మినా అంత మొత్తం రాదు. చిన్నాచితకా కుటుంబాలున్నాయి. గ్రేటర్ హైదరాబాదు ఎన్నికలు సమీపంలో ఉన్నాయి. అవి ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. ఈ జీఓకి సంబంధించి ... కుటుంబ సభ్యుల వివరాలు తీసుకోండి, మొత్తం ఎన్ని బస్తీలున్నాయి, ఎన్ని స్లమ్ ఏరియాలున్నాయో చూడండి. రాజ్‌భవన్ దాటి ఇంకొంచెం ముందుకు పోతే మొత్తం స్లమ్ ఏరియానే.

صاحب! ایک منٹ صاحب! منسٹر صاحب نے جو بھی کہا ہے، پھر ایک میٹنگ بلا کے All Party والوں کو کیسے بلائیں گے؟

మన ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని నోటీసుల మీద నోటీసులు మురికి వాడలలో ఇస్తున్నారు. ఒక వైపు క్రమబద్ధీకరణ చేస్తామంటూనే మరొక వైపు నోటీసులు ఇస్తున్నారు. నేను స్లమ్ ఏరియాలో ఉండే వాణ్ణి కాబట్టి ఆ సమస్యలేమిటో నాకు తెలుసు . నేను కూడా బంజారాహిల్స్, జూబ్లీ హిల్స్‌లో ఉండింటే తెలిసేవి కావు. దయచేసి ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్(నామినేటెడ్) : అధ్యక్షా, హైదరాబాదు చుట్టూ అనేక అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయి. వీటికి సంబంధించి ప్రభుత్వం బహుశా పూర్తి స్థాయిలో పాలసీ చేయనట్లుగా ఉంది. నేను యల్.బి. నగర్ ప్రాంతంలోని నాగోలులో అసైన్డ్ భూమిలో ఉంటున్నాను. అక్కడ దాదాపు 20, 25 కాలనీలు ఉంటాయి. అన్నీ కూడా అసైన్డ్ భూములే. నేను కూడా అక్కడే కొన్నాను, అవి అసైన్డ్ భూములని తెలియక కొన్నాను, పేద వాళ్లం కనుక పేదల బస్తీలో కొన్నాను. కొన్నాక తెలిసింది అది అసైన్డ్ ల్యాండని. 95శాతం అక్కుపై చేసుకున్నారు, ఇళ్లు కూడా కట్టుకున్నారు. అక్కడ అంతా లోయర్ మిడిల్ క్లాస్ ప్రజలే. అక్కడికి ఎమ్మార్వో వచ్చిన ప్రతిసారీ నోటీసులు జారీ చేసి ఇబ్బంది పెడుతున్నారు. నేను రాజకీయ నాయకున్ని అయిన తర్వాత ఈ మధ్య కాలంలో అక్కడ కాలనీల వాళ్లంతా నాదగ్గరికి వచ్చి సమస్యలు చెప్పడం మొదలుపెట్టారు. నేను వాళ్లకి ఒక విశ్వాసాన్ని కల్పించాను, పూర్తి స్థాయిలో ప్రభుత్వమే రోడ్లు వేసింది, డ్రెయినేజీ వ్యవస్థని ఏర్పాటు చేసింది, కరెంటు ఇచ్చింది, మీకేమీ ఇబ్బందులు రావు, ముఖ్యమంత్రిగారు పేద వారికి న్యాయం చేస్తానని చెప్పారు కాబట్టి మీకు కూడా ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని వాళ్లకి భరోసా ఇస్తూ వచ్చాను. డెప్యూటీ ముఖ్య

మంత్రి/రెవెన్యూ మంత్రి గారికి, రెవెన్యూ అధికారులకు నా రిక్వెస్ట్ ఏమంటే – అసైన్డ్ భూముల విషయంలో ఒక పాలసీ డెసిషన్ తీసుకుంటే వాళ్ల భయాందోళనలను తీసేసిన వాళ్లం అవుతాం. గతంలో నేను రెవెన్యూ మంత్రిగారిని వ్యక్తి గతంగా కలిసి ఈ సమస్యని పరిష్కారం చేయాలని కోరాను. దీనిపై ముఖ్యమంత్రి గారితో మాట్లాడుతానని వారన్నారు. దయ చేసి అసైన్డ్ భూముల విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది.

جناب سید امین الحسن جعفری (Sri Syed Aminul Hasan Jafri): میں ریونیو منسٹر صاحب سے پوچھنا چاہوں گا کہ ایک بات یہ ہے کہ یہ land regularization کی جو اسکیم تھی، land for the poor, G.O.No.156 اس میں ہزاروں applications آئے تھے، حیدرآباد اور رنگاریڈی اضلاع میں۔ اس کے بعد یہ ہوا کہ Writ Petition جو ہائی کورٹ میں file ہوا، اس کے اوپر اسٹے ہوگیا۔ اس کے اندر جو ہزاروں pending applications ہیں، اس پر کوئی فیصلہ نہیں ہوا ہے۔ اس سے ہٹ کر یہ جو نئے applications ہیں، یہ نئی اسکیم میں آئے ہیں، اور اس کے برخلاف آپ کو جو Urban Land Ceiling surplus lands جو تھے، اس کے چار جی اوز نکلے تھے، اس کے بعد جی او 60 پھر آیا ہے۔ جی او 60 میں یہ کہا گیا ہے کہ پچھلے جو چار جی اوز ہیں، ان پرانے lands کو reconsider کرنے کی بات کی گئی ہے۔ یہ کیسا ہوگا؟ جی او 59 میں 166 کا نہیں کیا گیا ہے، 60 جی او ایک الگ لائے ہیں۔ دوسری چیز یہ ہے کہ آپ کو G.O.No.58 میں آپ کو response اس لئے کم آیا ہے کہ اس میں 2 لاکھ کی income ceiling بتائی گئی ہے۔ آپ کا دو لاکھ نہیں ہے تو آپ application fill up کئے، آپ کا automatic جی او نمبر 59 میں convert ہو جائے گا۔ اس سے ڈر کر لوگ آپ کو G.O.No.58 میں بھی 125 sq.yds. سے کم بھی رہا، اس کے لئے نہیں apply کئے ہیں۔ تو اب income ceiling کے بارے میں کیا کر رہے ہیں اور کیا کریں گے؟ اب دوسری چیز یہ ہے کہ specific assurance ہونا چاہئے، already some Collectors quoted in media, saying 58 کے لئے 31 رجنوری آخری تاریخ تھی، اور 59 کے لئے 29 رفروری آخری تاریخ تھی۔ یہ رہے گا حکومت scrutiny کرنے کے بعد۔ ان کو notices دے کر land resume کریں گے کہ یہ threats دئے جا رہے ہیں، یہ threats کیسے کرسکتے ہیں صاحب؟

శ్రీ ఫారూక్ హుస్సేన్(నామినేటెడ్): అధ్యక్షా, మీద్వారా రెవెన్యూ మినిష్టర్/డెప్యూటీ సియం గారిని అడుగుతున్నాను. ముఖ్యంగా ప్రభుత్వం జారీ చేసిన 58, 59 జీఓల విషయంలో ప్రజలు చాలా హర్షిస్తున్నారు. పేదవారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో జారీ చేయబడిన ఈ జీఓలకు స్వాగతం పలుకుతున్నాం. వక్ఫ్ ఆస్తులు, దేవాదాయ శాఖ ఆస్తులను కబ్జా చేసిన కొంత మంది ల్యాండ్ గ్రాబర్స్ ఈ 58, 59 జీఓలను అడ్డంగా పెట్టుకుని క్రమబద్ధీకరించుకోవడానికి అప్లికేషన్స్ పెడుతున్నారు. అటువంటి వాటిని పరిశీలించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టే అవకాశం ఉన్నదా? తెలంగాణాలోని మొత్తం పది జిల్లాలలోని అన్ని మండలాలలో వేల సంఖ్యలో వక్ఫ్ ఆస్తులున్నాయి. ఆ ప్రాపర్టీస్ ఎన్ని ఉన్నాయి, ఏ ఏరియాలో ఉన్నాయి, ఏ మండలంలో ఉన్నాయి, ఎన్ని ఎకరాలుందో ఈ హౌస్‌కి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): چیرمین صاحب! سب کا ملا کر clarification دے دیں گے۔ G.O.No.58 لایا گیا تھا۔ تمام لوگوں کو جتنے ہمارے سیاسی لیڈر ہیں، اپوزیشن میں بھی ہیں، اور رولنگ میں بھی ہیں، ان کو بلا کر بٹھا کر مشورہ کیا گیا تھا، وہ سب مشورہ دینے کے بعد ہی فیصلہ لیا گیا، G.O.No.58 جاری کیا گیا، G.O.No.59 میں پہلے پیسے کچھ کم تھے، پھر بعد میں لئے گئے، اور جو لوگ کافی زمانہ سے ہیں، جیسا شہر کے اطراف کافی زمانہ سے ہیں، سلم ایریا میں لائیٹ لے لئے، نل لے لئے، ضرور اس جی او پر عمل کرنے میں کافی تکالیف ہوں گے صاحب، ضرور step by step حل کیا جائے گا، لوگ سمجھ رہے ہیں، جیسا مقطہ کے اندر کئی لوگوں نے بتایا، جیسا ہمارے پربھاکر صاحب نے کہا، سدھاکر صاحب نے بھی کئی لوگوں کی طرف سے نمائندگی کی، لیکن جو income limit رکھی گئی تھی، جیسا ہمارے جعفری صاحب نے بھی بتایا کہ دو لاکھ کم ہے، یا دو لاکھ تک ہی بتا رہے ہیں، ضرور اس کو سب نے مل کر طے کیا تھا۔ Urban میں دو لاکھ اور Rural میں ایک لاکھ پچاس ہزار بول کر ایسی ہی اگر کوئی بات ہوگی تو ضرور آگے بھی بیٹھ کر حل کیا جاسکتا۔ کسی کو بھی کوئی آرڈر نہیں دیا جا رہا ہے۔ سب آرام سے دیا جائے گا۔ تیسری بات 160 جی او کی ہمارے جعفری صاحب نے کہا تھا، وہ ہائی کورٹ میں بھی چل رہا ہے۔ یہ نئی حکومت بنی، ضرور کر رہے ہیں اس کے لئے اور اس میں جو بھی عمل آوری ہوگی صاحب، کوئی حکومت زبردستی کسی کو تکلیف دینے کے لئے نہیں بنی، ضرور لوگ اس پر لوگ illegal طور پر قابض ہونے کی وجہ سے نہ ان کو بینک لون مل سکتا نہ وہ کچھ بنا سکتے، اسے پٹہ دینے کے لئے کہہ رہے ہیں، اور ہمارے فاروق بھائی نے جو بتایا، ضرور اوقافی جائیدادوں کا سروے ہونے کے بعد جو بھی رپورٹ آئے گی سروے کروایا جائے گا، ریکارڈ بھی کچھ موجود ہے، وقف اور Hindu Endowments کی جائیدادوں کو ضرور دیکھ سمجھ کر ہی فیصلہ لیا جائے گا اور کوئی بھی شکایت ہوگی تو ڈپٹی کلکٹر سے رجوع ہو سکتے

شکریہ۔

మిస్టర్ ఛైర్మన్ః ప్రశ్న నెం.648 సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయబడింది.

## ఆర్థిక నేరాల న్యాయస్థానాలు

**ప్రశ్న నెం. 370(35)** శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః గౌరవనీయులైన గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ఆర్థికనేరాల కోర్టుల పరిధిని విస్తరింపచేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) సదరు పరిధి విస్తరణ వల్ల న్యాయ వ్యవస్థ కేసులను త్వరితంగా పరిష్కరించడానికి వీలు కలుగుతుందా?

(గౌరవనీయులైన గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి)

అ) అవునండీ.

ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా నిర్దిష్ట కేంద్ర చట్టాల క్రింద ఉత్పన్నమైన ఆర్థిక నేరాలకు సంబంధించిన వ్యవహారాలను చూడడానికి హైదరాబాదు వద్ద జిల్లా మరియు సెషన్స్ జడ్జి కేడరులో ప్రత్యేక జడ్జి కేడరులో ప్రత్యేక జడ్జి కోర్టును మంజూరు చేస్తూ మునుపటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1980 సంవత్సరంలో, 27-3-1980 తేదీ గల హోం (కోర్టులు.ఎ) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.202 ద్వారా ఉత్తరువులను జారీచేసింది.

సదరు కోర్టు మంజూరు పర్యవసానంగా 1973, భారతీయ శిక్షాస్మృతి(1974లో 2వ కేంద్ర చట్టం)లోని 2వ విభాగం (జె) ఖండంతోపాటు 11వ విభాగం లోని (1) ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకుని, ప్రత్యేక శాసనం క్రింద ఉత్పన్నమైన నేరాల కోసం హైదరాబాదు వద్ద ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటిని స్థానిక ప్రాంతంగా నిర్దిష్టపరుస్తూ 4-8-1980 తేదీ హోం(కోర్టులు.ఎ) శాఖ, జి.ఓ.ఆర్.టి. నెం. 1967 ద్వారా ప్రకటనను జారీ చేసింది.

ఇ) అవునండీ.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, 1980లో జిఓ జారీ చేశారు. దాని ద్వారా ఆర్థికనేరాలను అరికట్టడానికి ఒక ప్రత్యేమైన కోర్టును ఏర్పాటు చేసి, ఆ కోర్టుకు సెషన్ జడ్జీ స్థాయిని కలిగినటువంటి జడ్జీని ఏర్పాటుచేయడం జరిగింది. 1980లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా దాని పరిధి ఉండేది. 1980 నుండి ఇప్పటివరకు మనం గమనించినట్లయితే, ప్రస్తుతం ఎలాంటి నేరాలు జరుగుతున్నాయనేది మనందరం గమనిస్తూనే ఉన్నాము. గ్రామాల్లో గానీ, పట్టణాల్లో గానీ చిట్టీల వ్యాపారం చేస్తూ చాలామంది మోసం చేస్తున్నారు. అదేరకంగా పట్టణాల్లో కంపెనీలు పెట్టిమోసం చేస్తున్నారు. ఈరోజు ఒకవార్తాపత్రికలో ఒక వార్త రావడం జరిగింది. ఎలియన్స్ అనే యజమాని సంగారెడ్డి పట్టణంలో ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని తెలిపి చాలామందిని మోసం చేయడంతో అతనిని అరెస్టు చేయడం జరిగింది. హైదరాబాద్‌లో విప్రో అనబడే పెద్ద కార్యాలయం క్రింద ఒక చిన్న సంస్థను ఏర్పాటు చేసుకొని ఉద్యోగాలు ఇప్పిస్తామనడంతో ఎంతోమంది నిరుద్యోగులు నిజంగా విప్రో సంస్థలోనే ఉద్యోగం వస్తుందేమో అనే భావంతో లక్షలాది

రూపాయలు పెట్టి వారి వివరాలు ఆ సంస్థలో నమోదు చేసుకోవడం జరిగింది. తీరా చూస్తే ఆ సంస్థ అక్కడినుండి ఎత్తేశారు. కాబట్టి ఇటువంటివి మనం నిత్యం కోట్లాది నేరాలు చూస్తున్నాము.

గ్రామాల్లో వెలుస్తున్నటువంటి మైక్రో ఫైనాన్స్‌లతో ఎంతోమంది బీద ప్రజలు మోసాలకు గురవుతున్నారు. వీటన్నింటికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రానికి ఒకే కోర్టు ఉంటే సంబంధిత బాధితులకు న్యాయం ఎలా జరుగుతుంది? కాబట్టి, వాటిపైన ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకువచ్చే ఆలోచన ప్రభుత్వానికేమైనా ఉన్నదా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (దేవాదాయ మరియు న్యాయ శాఖామాత్యులు): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు అడిగిన దానికి ఏకీభవిస్తున్నాము. ఎందుకంటే, 1980వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఒక జడ్జితో ఈ కోర్టు ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రం విడిపోయే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 11 కేసులు, తెలంగాణ రాష్ట్రంలో 588కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కాబట్టి, ఈ కేసులన్నీ కూడా సత్వర పరిష్కారం కావాలి. ఆర్థిక నేరాలకు పాల్పడినటువంటి చిన్న, చిన్న సంస్థలను కఠినంగా శిక్షించడానికి కోర్టును విడదీసుకోవడానికి అవసరమైన చట్టాన్ని తొందరలో రూపొందించుకొని కేసుల సత్వర పరిష్కారానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము. రాష్ట్రం విడిపోయినప్పటికీ ఇంకా కొన్ని కోర్టులు విడిపోనటువంటి పరిస్థితులున్నాయి. ఇవన్నీ కూడా విడదీసుకొని సభ్యులు కోరినట్లుగా కేసుల సత్వర పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

## పోలీస్ వ్యవస్థ ఆధునికీకరణ

**ప్రశ్న నెం. 421(36)** సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడి, ఎం. రంగారెడ్డి, ఎం.ఎస్. ప్రభాకర్ రావు : గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను ఆధునీకరించడం కోసం అనేక చర్యలను తీసుకున్న విషయం వాస్తవమేనా ;

ఆ) ఇటీవల వివిధ పోలీసు స్టేషన్లకు సమకూర్చిన వాహనాల వివరాలు, వాటిని కొనుగోలు చేయడం కోసం కుదుర్చుకున్న ఒప్పంద వివరాలు ఏమిటి ;

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహా రెడ్డి ) :

అ) అవునండీ.

ఆ) 1) 10 తెలంగాణ జిల్లాలలోని పోలీసు స్టేషన్లన్నింటికి టాటా సుమోలు, బొలెరో వాహనాలను సమకూర్చడమయింది.

2) హైదరాబాదు, సైబరాబాదు కమీషనరేట్లలోని పోలీసు స్టేషన్లన్నింటికి ఇన్నోవా వాహనాలను సమకూర్చడమయింది.

3) డిజి&డి రేటు కాంట్రాక్ట్ క్రింద వున్నట్టి వాహనాలన్నింటినీ, తయారీదారులు లేదా వారి అధీకృత డీలర్ల నుండి డిజి & డి రేటు కాంట్రాక్ట్ క్రింద నేరుగా కొనుగోలు చేయడమైంది. డిజి&డి రేటు కాంట్రాక్ట్ క్రిందకు

రాని వాహనాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై బహిరంగ టెండర్ విధానం ద్వారా సేకరించడమయింది.

ఇ) ఈ క్రింది వాహనాలను సేకరించడమయింది.

1) బొలేరో - 278

2) టాటా సుమో - 476

3) ఇన్నోవా - 694

అలాగే ఇంకా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నగరాన్ని ప్రపంచస్థాయి గ్లోబల్ నగరంగా అభివృద్ధి చేయడం కోసం దృష్టి సారించింది. దీనిలో భాగంగా బంగారు తెలంగాణ సాధన కొరకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. రాష్ట్ర పోలీసు వ్యవస్థను ఆధునీకీకరణ చేయుట కొరకు ప్రత్యేకంగా హైదరాబాదు నగర వ్యవస్థను ప్రపంచస్థాయి ప్రమాణాలతో అప్‌గ్రేడ్ చేయుట కొరకు సంకల్పించడం జరిగింది. ఇట్టి లక్ష్యంతో ప్రభుత్వం అత్యంత అధునాతన సిటీ పోలీస్ కమీషనరేట్ కార్యాలయాన్ని బంజారా హిల్స్ రోడ్ నెం.12లో గల 6 ఎకరాలలో పోలీస్ శాఖకు చెందిన స్థలంలో నిర్మాణాన్ని ప్రతిపాదించింది. దీనికి రూ.20కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది. టెండర్ ప్రక్రియ కూడా ప్రారంభమైంది. పోలీస్ వ్యవస్థ ఆధునీకీకరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నాము. ఈబిల్లును ఈ సమావేశాల్లో ప్రవేశపెడుతున్నాము. 3620 పోలీస్ స్టేషన్ల కానిస్టేబుళ్లను డ్రైవర్ పోస్టుల మంజూరు కొరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు జనవరి, 2015లో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇట్టి ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. త్వరలోనే ఇది క్యాబినెట్ ముందుకు పోతుంది.

ట్రాఫిక్ వ్యవస్థను కూడా ఆధునీకరిస్తున్నాము. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ ట్రాఫిక్ ఈ-చాలెన్లను ఏకీకృతం చేస్తూ ఆన్‌లైన్ చేయడం జరిగింది. దీనివల్ల అనేక లాభాలున్నాయి. ఇది నేర పరిశోధనలో కూడా ఉపయోగపడుతుంది. ఇప్పుడు ఈ-చలాన్లు పోలీస్ కానిస్టేబుల్స్ ఎవరైనా కానీ బుక్‌లో వ్రాసి ఇచ్చే ప్రశ్నే లేదు. మామూలుగా బుక్ చేస్తారు. ఆ తదుపరి కోర్టుకు వెళ్లి చలాన్లు కట్టాలి. ఇంకా ఏమైనా వివరాలు అడిగితే మాత్రం చెబుతారు.

ప్రభుత్వం హైదరాబాద్, సైబరాబాద్ ప్రాంతంలో షీ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిద్వారా నగరంలోని ఇతర టౌన్‌షిప్‌లకు కూడా నగరాలను విస్తరించడం జరుగుతుంది. మొబిలిటి మెరుగుపరుచుట కొరకు అన్ని ఉపకరణాలతో కూడిన బ్రాండ్ పెట్రోలు వాహనాలను లూప్ హోల్డ్ మోటరు సైకిళ్లను కొని సరఫరా చేయడం జరిగింది. అన్ని Law and Order, Crime పరిస్థితులను, నిఘా ప్రత్యేక వీక్షణ కొరకు సిసీ టీవీలతో కూడిన పెట్రోలింగ్ కార్లను కొనుగోలు చేయడం జరుగుతున్నది. నేర నివారణ మరియు గుర్తింపు కొరకు నగరం మొత్తం సిసీ టివీల నిఘా కెమెరాలను పెట్టడం జరిగింది. పోలీస్ స్టేషన్లలో పోలీసులు పౌరులతో స్నేహపూర్వకంగా ఉండేటట్లు చేస్తున్నాము. ప్రతి పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్‌ను ఆధునీకరించి స్టేషన్‌కి వచ్చిన పౌరులతో స్వయంగా స్నేహాన్ని పెంపొందించడం చేస్తున్నాము.

మెరుగైన సేవల కొరకు ప్రతి పోలీస్ స్టేషన్‌కి నిధులు కూడా కేటాయిస్తున్నాము. హైదరాబాద్, సైబరాబాద్‌లోని పోలీస్ స్టేషన్లలో ఒక్కొక్క దానికి నెలకు రూ.75వేలు, టౌన్ పోలీస్ స్టేషన్లకు ఒక్కొక్క దానికి నెలకు రూ.50వేలు మరియు ఒక్కొక్క గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు నెలకు రూ.25వేల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్లకు ఎవరైనా పోతే వారిని పేపర్ కొనుక్కొని రా, ఇంకా ఏదైనా తెమ్మనే పద్ధతులు మాన్పించాలని, లంచగొండి తనానికి దూరంగా ఉంచేవిధంగా పోలీస్ స్టేషన్లను మెయింటనెన్స్ చేయడం కొరకు నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది. మెరుగైన ఫలితాల కొరకు ఆధునిక, సాంకేతికతను ఉపయోగిస్తున్నాము. పౌరులతో స్నేహపూర్వకంగా ఉండేందుకు పోలీస్ సిబ్బందికి శిక్షణను ఇస్తున్నాము. పోలీస్ సమాచార వ్యవస్థను మెరుగుపరచుట కొరకు పోలీస్ కానిస్టేబుల్ స్థాయి వరకు మొత్తం పోలీస్ ఫోర్స్‌కి సెల్‌ఫోన్‌లు కేటాయించడం జరిగింది.

వేగవంతమైన ప్రత్యేక ఇంటర్‌నెట్‌తోపాటు హైదరాబాద్‌లోని అన్ని పోలీస్ స్టేషన్లకు వైఫై కనెక్షన్ సదుపాయం ఇవ్వడం జరిగింది. పోలీస్ సిబ్బందికి వివిధ విధుల నిర్వహణ కొరకు కావాల్సిన ఉపకరణాలు ఇవ్వబడ్డాయి. క్రైమ్ మరియు నేరస్థుల కంట్రోల్ కొరకు ఆన్‌లైన్ కంప్యూటర్ సదుపాయాన్ని ఉపయోగించడం జరిగింది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరేదేమంటే ఎవరైనా సరే, జవాబు చెప్పేటప్పుడు కొద్దిగా జవాబు పత్రాలను సభ్యులకు సర్క్యులేట్ చేస్తే మాకు సౌకర్యంగా ఉంటుంది. గౌరవ మంత్రివర్యులు సుదీర్ఘంగా జవాబిచ్చారు. చాలా బాగుంది. ఎందుకంటే, లిమిటెడ్ సమయంలో మేము స్పెసిఫిక్‌గా సమాధానం రాబట్టాలి. ఆధునికీకరణపై తీసుకున్న చర్యలకు ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము. భద్రతా, రక్షణ చాలా అవసరం. దానిని మేము స్వాగతిస్తున్నాము. కానీ, జవాబు పత్రాలను సభ్యులకు సర్క్యులేట్ చేయాలి.

దేశంలోనే చాలా అత్యున్నతమైన నైపుణ్యం కలిగినటువంటి పోలీసు వ్యవస్థ మన రాష్ట్ర పోలీసులది. Indian Computer Emergency Responsibility, Director General, Sri Gulshan Rai 32 websitesలో anti Indiansతో ప్రచారం జరుగుతోందన్నారు. దానికి మన ప్రభుత్వం సమాయత్తం అయిందా? లేదా? ఎందుకంటే, APS of Maharashtra, Anti Terrorist Squad వారు complaint చేసినటువంటి నేపథ్యంలో ఈ 32 వెబ్‌సైట్లని బ్లాక్ చేయడం జరిగింది.

అలాగే ఆర్థిక నేరాలకు పాల్పడడం లాంటివి చూస్తే మీకు లాటరీ వచ్చింది, మీరు లండన్, నైజీరియా, బంగ్లాదేశ్ లాంటి దేశాల నుండి ఇన్ని డాలర్లు గెలుపొందారు, అన్ని డాలర్లు గెలుపొందారని మెసేజ్‌లు రావడం జరుగుతోంది. వాటిని మీరు అటెండ్ చేయవద్దని వాటిపై స్టేట్‌మెంట్స్ ఇవ్వడం జరిగింది. దానికి మేము అభినందిస్తున్నాము. కానీ, మీరు ఇంకా ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరముంది. పోలీస్ వ్యవస్థను బలపరచడానికి రూ.1600కోట్లు అవసరం అవుతుందని అంటున్నారు. కానీ, మీరు బడ్జెట్‌లో రూ.400కోట్లు మాత్రమే చూపించడం జరిగింది. నిధులు ఇంకా ఇవ్వాల్సినటువంటి అవసరం ఉంది.

వాహనాలు కొనుగోలు చేశామని చెబుతున్నారు. పారదర్శకంగా, నాణ్యత లోపించకుండా కొనుగోలు చేయాలని తెలియజేస్తున్నాను. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లిలో సంవత్సరం క్రితం సిరి జ్యూవలరీ షాపులో రూ.3.50కోట్ల దోపిడీ జరిగింది. బంగ్లాదేశ్ ముఠామీద అనుమానం ఉందని, దానిలో భాగంగా జార్ఖండ్ వెళ్లవలసిన అవసరం వచ్చింది. కానీ, International Laws అడ్డం వస్తున్నాయని చెబుతున్నారు. దానికి మీరు తీసుకుంటున్నటువంటి చర్యలు ఏమిటి? ఇంకా మన పోలీసు వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఉంది. Safe SSS(Safer Secure Smarter) Colonies అని 40, 50 కాలనీల్లో దొంగతనాల్ని అరికట్టడానికి అలాగే PPP(Police Public Partnership) తో కార్యక్రమాల్ని తీసుకోవడం జరిగింది. ఇవి బాగానే ఉన్నాయి. కానీ, సైబర్ నేరాలు గత సంవత్సరంలో 300పైన ఉంటే, ప్రస్తుతం అవి 600లకు చేరాయి. రెగ్యులర్ నేరాలు గానీ, టెర్రరిస్టుల నేరాలు గానీ, ఆర్థిక నేరాలను అరికట్టాల్సిన అవసరముంది. ఇవన్నీ కూడా ఇంకా thoroughగా పరిశీలించాల్సిన అవసరముందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మన రాష్ట్రానికి మరియు చత్తీస్‌ఘడ్ రాష్ట్రసరిహద్దు ప్రాంతమైన ఖమ్మం జిల్లాలో కూడా నిఘా పెంచాల్సిన అవసరం ఉందని మీద్వారా గౌరవ హోంశాఖ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

ఉ. 11.00 శ్రీ నాయిని నర్సింహారెడ్డి (హోంశాఖామాత్యులు) : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఇంటలిజెన్సు శాఖ ఈ విషయంలో సరైన నిఘా పెట్టడం జరిగింది. ఇది చాలా సున్నితమైన విషయం. కేంద్ర క్రైం నిఘా వర్గాలతో కలిసి పని చేయవలసి వస్తుంది. మనం డైరెక్టుగా చెయ్యడానికి వీలు లేదు. సైబర్ నేరాల మీద మన CIDనియంత్రణ

కొనసాగుతుంది. Cyber crimesని సమర్థంగా ఎదుర్కోవడానికి మన రాష్ట్రంలో ప్రతి ఆఫీసరుకు training ఇవ్వడం మొదలయింది. జిల్లాలో ప్రతి CID ద్వారా ఈ విషయంలో చర్చ చేసి, దీనిని కంట్రోల్ చేసే దానికి పూర్తి ప్రయత్నాలు రాష్ట్రప్రభుత్వం వైపు నుంచి జరుగుతున్నాయి.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి : అధ్యక్షా, అధికారులకి సాంకేతిక పరిజ్ఞానం అవసరం. వందమంది Sub-Inspectors కి శిక్షణ ఇచ్చే కార్యక్రమం ఏదో ఉందని విన్నాం. అది వాస్తవమా? మీరు ఆ technology develop చెయ్యకపోతే జరుగుతున్న నేరాలను అరికట్టలేము. మన సిబ్బందికి అందుకు తగిన technology మరియు శిక్షణ చాలా అవసరం. ఇటీవల సాక్షాత్తు మన DGP గారే చెప్పారు. దాదాపు 135 మంది డ్రైవర్లు driving శిక్షణలో ఫెయిల్ అయిపోయారని. కాబట్టి శిక్షణ అనేది తప్పనిసరి. మీరు బ్రహ్మాండంగా infrastructure develop చేస్తున్నప్పటికి, సిబ్బందిని దానికి సన్నద్ధం చేసే కార్యక్రమానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఈ విషయాలకు specific గా సమాధానం చెప్పమని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు modernization గురించి చాలా వివరంగా, చక్కగా చెప్పారు. మేము కేమేరాలు పెడుతున్నాం, Wi-Fi పెడుతున్నాం, వెహికల్స్ ఇస్తున్నాం, ఇవన్నీ కూడా నేరాల సంఖ్యను తగ్గించడానికి కల్పిస్తాం. ఇవన్నీ introduce అయిన తరువాత ఎంత crime rate తగ్గింది? దీని కొరకు ఎంత ఖర్చు పెట్టారు? వాహనాలు కొనే విషయంలో మహేంద్రా వెహికల్స్ 278 కొన్నట్లు చెప్పారు. బాగానే ఉంది. టాటా కంపెనీ వారినుంచి 476, టయోట కంపెనీ నుంచి 694 అన్నారు. వీటిని ఏ స్థాయి ఆఫీసర్ ఉపయోగించడానికి కొనుగోలు చేసారు? వేరు వేరు కంపెనీల నుంచి ఎందుకు కొన్నారు? ఇన్నోవా కొన్నారు. దాని వలన ఏదన్నా సమస్యలు వచ్చాయా? అందుకని టాటా, టయోట వంటివి కొన్నారా? మరొక అంశం ప్రతి కార్పొరేషన్ పరిధి పోలీస్ స్టేషనుకి రూ.75,000 ఇస్తున్నామని గౌరవ మంత్రి గారు చెప్పారు. దాని వలన ప్రభుత్వం పై ఎంత భారం పడుతుంది? వాళ్లకి అంతా మామూళ్ల ద్వారా వస్తుంది.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ప్రభాకర్ గారు మెచ్చుకోవలసింది పోయి, అందరికి సమానం చెయ్యమంటున్నాడు. అసలు భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా పోలీస్ స్టేషనుకి maintenance కోసం డెబ్బై ఐదు వేల రూపాయలు ఇచ్చిన ఋజువులు లేవు. తెలంగాణ ప్రభుత్వంలో corruption ఉండకూడదు అని, అక్కడ వారి అవసరాలు తీర్చాలని, 'A' Grade Poice Stationకు Rs. 75,000, B Gr.Police Stationకి Rs.50,000 మరియు గ్రామీణ స్థాయి C Grade Police Station లకి Rs.25,000 ఇవ్వడం జరుగుతున్నది. దొంగని అరెస్టు చేసినప్పుడు వాడికి తిండి ఎవరు పెట్టాలి? అలాగే రాజకీయ నాయకులని అరెస్టు చేసి, పోలీసు స్టేషనులో పెట్టినప్పుడు వారికి తిండి ఎవరు పెట్టాలి? ఆ ఖర్చు ఎవరు భరించాలి? కాబట్టి corruption అరికట్టాలంటే, Police Stations కి నెలవారీగా maintenance ఖర్చులు ఇస్తే, పోలీసువాళ్లు ఇటువంటి తప్పుడు పనులు చేయకుండా ఉంటారన్న ఉద్దేశంతోటి ఈ రకమైన ఏర్పాటు చేయడం జరిగింది. అయినప్పటికి తప్పుడు పనులు చేసినట్లయితే, తప్పకుండా వారిమీద చర్య తీసుకుంటాం. ఎవర్నీ వదిలిపెట్టే సమస్య ఉండదు. అందుకొరకే దీనిని మీరు appreciate చెయ్యండి. ఇంత మొత్తంలో భారతదేశంలో ఏ రాష్ట్రం ఇవ్వలేదు. తెలంగాణ ప్రభుత్వంలో మా ముఖ్యమంత్రిగారు చాలా ఉదారభావంతో, corruption కి దూరంగా ఉండాలని ఇది ఇవ్వడం జరిగింది. తరువాత వాహనాలు వేరువేరు కంపెనీల నుంచి ఎందుకు కొన్నారని అడిగారు. ఇన్నోవా వాహనాలు చిన్నచిన్న గ్రామాలలో తిరగడానికి పనికొస్తాయా? అందుకొరకే అక్కడి రోడ్లకి అనువుగా ఉండేలా బొలేరా వాహనాలు కొనడం జరిగింది. గ్రామస్థాయిలో ప్రతి Police

Station కి ఒక బొలేరా వెహికల్, మరొక సుమో వెహికల్ ఇచ్చాం. ఇది కూడా భారతదేశ చరిత్రలో ఎవరూ ఇవ్వలేదు. గతంలో పోలీస్ స్టేషన్‌కి వాహనమే ఉండేది కాదు. చాలా Police Stations లో మోటర్ సైకిల్ మీద వెళ్లి, patrolling duty చేసేవారు. వారి ఇబ్బందులని గమనించాం. అందుకే మన గౌరవ ముఖ్యమంత్రి గారు వారికి అన్ని సౌకర్యాలు కల్పించి, సక్రమంగా పని చేసే వీలు కల్పించారు. మనం మామూలుగా కొంటే ఒక్కో వాహనం ఖరీదు పది లక్షల అరవై వేల రూపాయలు. కాని, ప్రస్తుత కొనుగోలు విధానం ద్వారా మనకు రూ.1,70,000 ఒక్కొక్క vehicle కి మనకు లాభం కలిగింది. అలాగే బొలేరా vehicle market rate Rs. 7,08,390 ఉంటే మనం ఒక్కొక్క vehicle కి లక్షరూపాయలు మిగిలేలా కొనడం జరిగింది. అలాగే సుమో కొనుగోలులో ఒక వాహనం ఖరీదు రూ.6,30,000 ఉండగా, మనకు కలిగిన లాభం రూ.1,05,383. హీరో extreme వాహనం ఖరీదు రూ.73,000 ఉంటే, మనకు ఒక్కొక్క వాహనం కొనుగోలులో రూ.6,770 లాభం కలిగింది. ఈ రకంగా వాహనాలు కొనే విషయంలో మా DGP గారు, ఇతర పోలీస్ అధికారులు చాలా మంచి పద్ధతిని అనుసరించి, ధరలు తగ్గించేలా ప్రయత్నాలు చేసారు. కంపెనీవారితో వారు మాట్లాడి, మన ప్రభుత్వానికి లాభం చేయడం జరిగింది. దీనిని మనమంతా appreciate చెయ్యాలి.

అలాగే సైబర్ నేరాలు అరికట్టడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతున్నది. ఆధునిక యుగంలో కంప్యూటర్ నేరాలు పెరిగిపోతున్నాయి. వాటిని ధీటుగా ఎదుర్కొంటున్నాము. పోలీస్ స్టేషన్లలో ఈ నేరాలను ఎప్పటికప్పుడు register చేస్తున్నాము. సిబ్బందికి శిక్షణ కూడా కల్పిస్తున్నాము. గొలుసు దొంగతనాలు మా ప్రభుత్వం వచ్చిన తరువాత గణనీయంగా తగ్గిపోయినాయి. అదే విధంగా, హైదరాబాద్ మరియు సైబరాబాద్ పరిధిలో గత తొమ్మిది నెలల కాలంలో ఈ నేరాలు 470 నుండి 325 వరకు తగ్గించడం జరిగింది. ఆరు ఎకరాల స్థలంలో పోలీస్ కమీషనరేట్‌ను నిర్మిస్తున్నాము. అది పన్నెండు అంతస్తుల భవన సముదాయం. ప్రతి జిల్లాకు వైర్‌లెస్ కనెక్షన్ ఉండేటట్లు, commandant control ఉండే విధంగా, ఎక్కడ ఏ జిల్లాలో, ఏ మూలన ఏ incident జరిగినా, ఐదు నిముషాలలో హైదరాబాద్‌కు సమాచారం తెలిసేటట్లు , ఈ నేరాలు అరికట్టడానికి, గుండాయిజం, రౌడీయిజంను అరికట్టడానికి, సైబర్ నేరాలని అరికట్టడానికి సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాము. ఈ రకంగా భారతదేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒక నెం.1 పరిపాలనగా చెయ్యడానికి మేము ప్రయత్నిస్తున్నాము. మా అధికారులంతా సహకరిస్తున్నారు. ప్రజలందరూ క్షేమంగా ఉండడమే మా ప్రభుత్వ లక్ష్యం.

## ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి పథకం

**ప్రశ్న నెం.607** శ్రీ బి.వెంకట్రావు: గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :

ఎ) ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర జల సంఘం సమ్మతిని ఇచ్చిన విషయం వాస్తవమేనా?

బి) అయితే ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు):

ఎ) కేంద్ర జల సంఘం (ఇగిఇ) డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు సంబంధించి సవివరమైన ప్రాజెక్టు నివేదిక (DPR)ను రూపొందించడానికి సూత్రప్రాయంగా సమ్మతిని ఇచ్చింది. 2010 అక్టోబర్ లో సవివరమైన ప్రాజెక్టు నివేదికను కేంద్ర జల సంఘానికి సమర్పించడమయినది.

బి) హైడ్రాలజీ, వ్యయ మదింపు అంశాలలోనూ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MOTA), పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ (MOEF)ల మినహా, కేంద్ర జల

సంఘం నుండి అన్ని సమ్మతులు అందాయి. ఈ విషయాన్ని పరిశీలించడమవుతున్నది.

శ్రీ బి. వెంకట్రావు(నామినేటెడ్): అధ్యక్షా, డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు తెలంగాణకు అత్యంత ప్రధానమైన ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టును ప్రారంభించి ఆరు సంవత్సరాలు అయినప్పటికి, ఇప్పటికీ ఇంకా కొన్ని పర్మిషన్లు రాలేదంటే , అందులోను ముఖ్యంగా హైడ్రాలజి, వ్యయ మదింపు పర్మిషన్ రాలేదంటే, మరి ఆ నాడు అంచనా వేసిన రూ. 36,000 కోట్లు. ఇప్పుడు అందాజా ఒక లక్షకోట్ల రూపాయలు కావచ్చు. మరి ఈ రకంగా వ్యయ మదింపు పర్మిషన్ లేకుండా, ఈ పనులు కొనసాగించడం ఏ రకంగా సమంజసమో మంత్రిగారు చెప్పాలి. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు వల్ల ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, రంగారెడ్డి మరియు మెదక్ జిల్లాలలో ఉన్నటువంటి ప్రజలకి, 120TMC ల నీరు అందటమే కాకుండా, 16లక్షల ఎకరాలకి వ్యవసాయానికి పనికివస్తుంది. ఇంత ముఖ్యమైన ప్రాజెక్టుకి జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు రావడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. కారణం ఏమిటంటే కేవలం రాష్ట్ర నిధులతోనే ఈ ప్రాజెక్టుని పూర్తి చేయడం చాలా కష్టం. చాలా సంవత్సరాలు కూడా పడుతుంది. కాబట్టి తెలంగాణకు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నటువంటి ఈ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడానికి గట్టిగా ప్రయత్నించవలసిన అవసరం ఉంది. త్వరలోనే దీనిని పూర్తి చేసే ఆలోచన ఉన్నదా అని అడుగుతున్నాను. ఎందుకంటే పోలవరం ప్రాజెక్టుని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పుడు మరి అయిదు జిల్లాలకు అతి ప్రాముఖ్యమయినటువంటి దీనిని కూడా అదే విధంగా గుర్తించాలి. ముఖ్యమంత్రిగారు కేంద్రంతో మాట్లాడి, దీనికి జాతీయ హోదా వచ్చే విధంగా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్(శాసన సభ నియోజకవర్గం): అధ్యక్షా, మీ ద్వారా ఇరిగేషన్ మంత్రిగారిని అడిగేది ఏమిటంటే దీనిని నేషనల్ ప్రాజెక్టుగా తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నేను అనుకుంటున్నాను. అవసరమైతే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సహకారం కూడా తీసుకుని, నేషనల్ లీడర్స్ ద్వారా ఈ ప్రాజెక్టుకి జాతీయ హోదా వచ్చే విధంగా కృషి చెయ్యాలి. Bifurcation Act లో పోలవరంతో పాటు ప్రాణహిత చేవెళ్ల ని కూడా పెట్టడం జరిగింది. దీనికి CWC clearance వచ్చింది కాని, Tribal Weflare నుంచి ఇంకా రాలేదు అంటున్నారు. దాని గురించి మీరు ఏ చర్య తీసుకుంటున్నారు. ఇకపోతే నా జిల్లా నిజామాబాద్‌లో 20,21,22 మూడు Packages కోసం మూడు లక్షల ఐదు వేల ఎకరాలకి, 25 TMC water, back water Sriram Sagar నుంచి తీసుకున్నట్లయితే చాలా బ్రహ్మాండమయిన కార్యక్రమం ఉంది అధ్యక్షా. ఇతర జిల్లాల గురించి నాకు అంతగా తెలియదు కాని, ఈ ప్రాజెక్టు చాలా viable గా వుంది. దాంట్లో 25% work కూడా జరిగింది. మంత్రిగారిని specific గా అడిగేది ఏమిటంటే ఈ సంవత్సరం రాష్ట్రప్రభుత్వం తరపు నుంచి పనులు ఆగిపోకుండా కేంద్రం నుంచి నిధులు వచ్చే వరకు మీరు ఎన్ని వేల కోట్ల రూపాయలు కేటాయించినారు? మరి దీనిని ఎలా speed up చెయ్యబోతున్నారనేది కూడా చెప్పాలి.

శ్రీ టి. హరీష్ రావు(సాగునీటి పారుదల శాఖామాత్యులు): అధ్యక్షా, గతంలో ఈ ప్రాజెక్టు నీళ్లు ఇచ్చే ప్రాజెక్టుగా చెయ్యలేదు. అంతా గందరగోళ పరిస్థితి ఏర్పడింది. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వడం కోసం కాకుండా, తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడం కోసం ప్రారంభించినటువంటి ప్రాజెక్టు. ఈ మధ్య కాలంలో వాస్తవానికి, ఆరేళ్ల కాలంలో ఒక్క క్లియరెన్సు కూడా సాధించలేకపోయారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒక అగ్రిమెంటు మటుకు చేసుకున్నారు. ఆ సందర్భంలో వారు ఏం చెప్పారంటే 165TMCల నీరు ఇవ్వడానికి అభ్యంతరం లేదు కాని, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల

ఇంజనీర్లతో ఒక Technical Committeeని ఏర్పాటు చేసి, Barrage ఎక్కడ కట్టాలి, ఎంత ఎత్తులో కట్టాలి అనే విషయాలు రెండు రాష్ట్రాలు కలిసి నిర్ణయించాలి అని చెప్పారు. కాని మహారాష్ట్రతో మాట్లాడకుండానే, వారితో కలిసి నిర్ణయించకుండానే, Barrage place ను మనకు మనమే నిర్ణయించి, పనులు ప్రారంభం చేశారు. మహారాష్ట్ర అనుమతి పొందడానికి మన ముఖ్యమంత్రి గారు మొన్న స్వయంగా వెళ్లి, వారితో చర్చిస్తే, మీరు ఏకపక్షంగా start చేసినారు, ఈ రకంగా ఎలా చేస్తారు, ఎవరి అనుమతితో start చేసినారు, మా ప్రాంతం అంతా ముంపుకి గురవుతున్నది. మీరు ఎత్తుని తగ్గించాలి అని వాళ్లు కోరడం జరిగింది. అసలు ఎక్కడ ప్రాణహిత, ఎక్కడ రంగారెడ్డి? ఎక్కడ పడితే అక్కడ కాలువలు తవ్వారు. అసలు పరిస్థితి అధ్యక్షా, ఇది మొత్తం 7 లింకులు, 28 ప్యాకేజీలతో ఈ ప్రాణహిత-చేవెళ్లని డిజైన్ చేశారు. అయితే దీనిలో చాలా ఇబ్బందులు ఉన్నాయి. దీన్ని మొత్తం స్టడీ చేసి, భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉండేలా చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి చెందిన వ్యాప్కోస్ సంస్థను ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు పిలిచి, దాని మీద detailed study చేసి, దీంట్లో ఉన్న ఇబ్బందులను తొలగిస్తూ, భవిష్యత్తులో దీర్ఘకాలికంగా నిలబడే విధంగా ఈ ప్రాజెక్టు తయారయ్యే విధంగా, అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని వ్యాప్కో సంస్థని కోరాము. వారు ఈ మధ్యనే హైదరాబాద్‌కి వస్తే, మన రాష్ట్ర ప్రభుత్వం హెలీకాప్టర్ ఇచ్చింది. వారు మొత్తం స్టడీ చేసి రావడం జరిగింది. నిన్న శాసన సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించి ఉన్నారు. తెలంగాణలో ఇరిగేషన్ ప్రాజెక్టులు అప్పుడు గందరగోళంగా చేయడం జరిగింది కనుక మనం తెలంగాణ సోయితోని, తెలంగాణ కోణంలో ఆలోచించి ఈ ప్రాజెక్టులను re-design చేసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే అప్పుడు ఒక TMCకి 15 వేల ఎకరాలకి నీళ్లు ఇవ్వాలని డిజైన్ చేసారు. ఉదాహరణకు దేవాదుల Phase-1&2 కలిపి 12TMC ల నీళ్లు కేటాయించారు. మూడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వమన్నారు. పన్నెండు TMCల నీరు మూడు లక్షల ఎకరాలకు సరిపోతాయా అధ్యక్షా? అంటే అసలు నీళ్లు ఇచ్చే ఉద్దేశమే లేదు. మనం చేసుకోవాలి. అప్పుడంటే సమైక్య రాష్ట్రంలో అన్యాయానికి గురయినాం కనుక, ఇప్పుడు మనకు తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు ఇచ్చుకునే ప్రాజెక్టులు కావాలి. కాగితాల మీదనో, కమీషన్ల కోసమో, పర్సెంటేజీల కోసమో కాకుండా, నిజంగా తెలంగాణ ప్రజలని కాపాడుకునే విధంగా, తెలంగాణ రైతాంగానికి మేలు జరిగే విధంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టులు కావాలి. అప్పుడు 28 ప్రాజెక్టులకి టెండర్లు పిలిచారు, ఏ అనుమతీ లేదు. Mobilisation advance లు ఇచ్చారు, లెక్కలు చూసుకున్నారు. వదిలిపెట్టి పోయారు. ఇప్పుడు మనం దానిని సరిచేసుకోవాలి. అయితే ముఖ్యమంత్రిగారు నిన్న శాసన సభలో ఒక ప్రకటన చేసారు. తొందరలోనే మనకు గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టులను సమీక్షించడానికి , ఉన్న వాస్తవ పరిస్థితిని అన్ని పక్షాల ముందు పెట్టి, మీ అందరితో చర్చించి, ఒక నిర్ణయం తీసుకుంటాము.

అలాగే కృష్ణానది పరివాహక ప్రాజెక్టులు. ఈ రోజు ఉన్న పరిస్థితి ఏమిటి, రేపు మనం ప్రజలకు నీరు ఇవ్వాలంటే ఏం చేస్తే బాగుంటుంది, ప్రభుత్వం ఆలోచన ఏమిటి, అనేది మీ ముందు పెట్టి, మీ అందరి సూచనలు, సలహాలు తీసుకుని వీటిని పూర్తి చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. సరే, జరిగిన దానిని మనం మాట్లాడుకునే కంటే, మన ప్రజలని మనం ఎలా కాపాడుకోవాలి, ఉన్న పరిస్థితులలో దీనిని ఎట్లా ముందుకు తీసుకుపోవాలి అనే విషయాల పట్ల ప్రభుత్వం పూర్తి ఆలోచనతో ఉంది. త్వరలోనే, సమావేశాలు ముగిసిన తరువాత ఒక మీటింగ్‌కి పిలిచి, దీని మీద పూర్తి స్థాయిలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకి joint survey ఎట్లాగైతే చేస్తున్నారో, పోలవరం ప్రాజెక్టుకి కూడా చెయ్యాలి. నాలుగు లక్షల మంది గిరిజనులు, గిరిజనేతరులు ముంపుకి గురయ్యే ప్రాంతం. చిత్తశుద్ధితో, మన ప్రాంతం ముంపుకి గురి కాకూడదని, ముంపు నష్టం

తగ్గించడం కోసం కేంద్ర ప్రభుత్వం, పక్క రాష్ట్రం, మన ప్రభుత్వం కలిసి పోలవరం ప్రాజెక్టుకు జాయింట్ సర్వే నిర్వహించాలి. ఈ ప్రయత్నంలో భాగంగా పోలవరం డిజైన్ మార్చే ఆలోచన ఉన్నదా? ప్రాణహిత కోసం ఎట్లాగైతే చేస్తున్నారో, పోలవరం కోసం కూడా అదే విధంగా చెయ్యాలి. ఇది ఖమ్మం జిల్లా ప్రజల కోరిక. ఆ ప్రాంత గిరిజనుల కోరిక.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, మన సభలో ఇద్దరు సుధాకర రెడ్డిలు ఉన్నారు. ఇద్దరూ అనర్గళంగా మాట్లాడతారు. మైకుంటే ఏ సమస్యను విడిచిపెట్టరు. ఉపాధ్యాయుల సమస్యల కోసం ఆ సుధాకరరెడ్డిగారు, ఖమ్మం జిల్లా ప్రజుల కోసం ఈ సుధాకరరెడ్డి గారు. ఏ సమస్య వచ్చినా దానిని ఖమ్మంతో ముడి పెడతారు. అయితే ప్రాణహితకు దానికి లింకు లేదు కనుక, అయినా దాని గురించి సమాచారం తెచ్చుకుని, మాట్లాడుకుందాం. అయితే అక్కడ జరిగింది ముంపు తగ్గించడానికి హెలికాప్టర్ పర్యటన కాదు. ఖచ్చితంగా 160 TMCల నీళ్లు తెచ్చుకోవడం కోసం చేసిన పర్యటన.

ఉ. 11.20 అక్కడ ముంపు తగ్గించాలనే ఉద్దేశ్యం కాదు. అల్టిమేట్‌గా ప్రాజెక్టు ఫీజిబుల్ కావాలి. Best available source ఏమిటి, ఇంకా తక్కువ కరెంటు ఖర్చుతో ఎక్కువ నీళ్లు తెచ్చుకునే మార్గాలేమైనా ఉన్నాయా అనే విషయాన్ని చూస్తున్నాం. వ్యాప్కోస్‌కే ఎందుకిచ్చామంటే, ఇనీషియల్‌గా ఆ ప్రాజెక్టుని డిజైన్ చేసింది వాళ్లే. వాళ్లని పిలిచి మాట్లాడితే ఏమన్నారంటే – అప్పుడు చెప్పాం సార్, అప్పటి ప్రభుత్వం మామాట వినలేదు, మీరు ఇక్కడి నుంచే తీసుకోవాలని చెబితే ప్రభుత్వం చెప్పినట్లుగా తయారు చేసి ఇచ్చాం. మేము వాళ్లతో చెప్పిందేమంటే – మేము మీకు ఫ్రీ హ్యాండ్ ఇస్తున్నాం, మా ప్రజలకు నీళ్లివ్వడానికి best source ఏమిటి, ఇప్పటికే కొంత ఖర్చు చేశాం, ఎలా వాడుకోవాలి, ఎలా internalise చేసుకోవాలి, ఉన్న పరిస్థితుల్లో ఎలా ప్రజలకి సహాయం చేయాలో పూర్తి స్థాయి రిపోర్టు ఇవ్వమని చెప్పాం. అది వచ్చిన తర్వాత మీముందు పెట్టి మీ అందరి సూచనలు తీసుకుని దాన్ని ఇంప్లిమెంటు చేస్తాం. గౌరవ సభ్యులు అడిగిన దాని మీద కూడా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. వారు ఇంకొక ఫార్మ్‌లో వస్తే పూర్తి స్థాయి సమాధానం చెబుతాం.

## హైదరాబాద్, నాంపల్లి వద్ద హజ్ వాణిజ్య సముదాయ నిర్మాణం

ప్రశ్న నెం.352 శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: గౌరవ నీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హజ్ వాణిజ్య కాంప్లెక్స్‌ని నిర్మించడానికి హైదరాబాదులోని నాంపల్లి వద్ద గల హజ్ హౌజ్ ప్రక్కన ఒక భవనాన్ని ప్రభుత్వం సేకరించిన విషయం వాస్తవమేనా:

ఆ) అయితే జాప్యానికి గల కారణాలేమిటి? ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రస్తుత స్థితి ఏమిటి :

ఇ) ప్రాజెక్టుని పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున – గౌరవ ఉప ముఖ్య మంత్రి (మహ్మద్ మహ్మూద్ అలీ)

అ) లేదండీ.

ఆ) వక్ఫ్‌బోర్డు వాణిజ్య కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టింది. పని కొనసాగుతున్నది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

جناب محمد محمود علی(Janab Mohd.Mahmood Ali): (اے) جی نہیں۔(بی) وقف بورڈ میں ایک خطہ جائیداد خریدی تھی جو وقف کامپلیکس کے بازو ہے۔وقف بورڈ نے کمرشیل تعمیر کا جو کام شروع کیا ہے، وہ کام جاری ہے۔(سی) سوال پیدا نہیں ہوتا۔

جناب محمد علی شبیر(Janab Mohd.Ali Shabbir): چیرمین صاحب! میں آپ کے ذریعہ ڈپٹی سی ایم صاحب سے پوچھنا چاہ رہا ہوں۔میں 1989ء میں منسٹر بنا لیکن یہ ایسا fake بغیر کوئی study کئے ویسا جواب ہے۔اس میں سوال کیا گیا ہے کہ whether it is a fact that the Government has acquired the building? بولے تو حج ہاؤز کے بازو میں جو زمین ہے، وہ acquire کئے 2006 میں 5,80,000 میں اس کو acquire کئے۔لیکن جو Commercial Complex ہے، وہ خریدا گیا ہے، صحیح ہے۔میں یہ سوال کرنا چاہ رہا ہوں، میرے پورے سوالات ہونے کے بعد آپ جواب دیجئے۔میں سے سوال کرنا چاہ رہا ہوں کہ یہ عمارت کا کام ایک سال سے کیوں رکا ہوا ہے؟ تین فلور نیچے، سات فلور کا structure ہو گیا، یہ تعمیر کیوں رک گئی؟ کیا یہ صحیح ہے کہ Municipal Corporation نے بلڈنگ فی کے ذریعہ 4,65,00,000 روپے بھرنے کا حکم دیا، ورنہ کہا کہ کام روک دیا جائے گا۔نوٹس آئی یا نہیں جس کی وجہ سے کام رک گیا؟ اس لئے رکا ہوا ہے یا کس لئے رکا ہوا ہے؟ اس بلڈنگ کو اگر کرائے پر دینا ہے تو Municipal Corporation کی اجازت ضروری ہے، Municipal Corporation کا اس میں permission ہونا تھا، وہ permission کیوں نہیں ملا؟ یہ بلڈنگ ایک سال سے کیوں بند پڑی ہوئی ہے؟ اس کا جواب دیجئے۔

جناب محمد محمود علی(Janab Mohd.Mahmood Ali): چیرمین صاحب! یہ زمین acquire نہیں کئے تھے، بازو جو کمرشیل کامپلیکش بن رہا ہے، وہ عمارت باضاطہ وقف بورڈ نے خریدی تھی، اس کی تعمیر وائی ایس راج شیکھر ریڈی صاحب کے دور میں 2006 میں خریدی گئی، 22.02.2009 کو وائی ایس راج شیکھر ریڈی صاحب نے foundation ڈالا تھا۔کا شروع ہوا 2011 میں۔2013 میں مکمل ہوا۔صاحب، یہ لوگ عمارت کی تعمیر سے پہلے ہی اجازت لینا تھا، permission fees تقریباً 4 کروڑ محترم چیف منسٹر صاحب حاجیوں کو رخصت کرنے گئے تھے، ان کے علم میں یہ بات لائی گئی تھی کہ یہ عمارت رکی ہوئی ہے، اس کا کام مکمل نہیں ہوا، اس کے لئے بلدیہ کی نوٹس ہے، بلدیہ کی فیس اور penalty باقی ہے۔تو چیف منسٹر صاحب نے اعلان کیا کہ حکومت کی جانب سے باندھ دیا جائے گا، وہ process چل رہا ہے، ضرور بہت جلدی مکمل ہو جائے گا۔

جناب محمد علی شبیر(Janab Mohd.Ali Shabbir): ڈپٹی سی ایم صاحب نے کہا کہ building permission پہلے لینا چاہئے تھا۔آپ کو یہ بتاؤں کے building permission کے ساتھ ہی اس عمارت کو خریدا گیا تھا۔اس کے 90 لاکھ روپے باندھے جا چکے ہیں۔اس کے بعد عمارت بننے کے بعد 4,65,000 میں 1,50,000 روپے جرمانہ ہے، 90,00,000 جو ہم لوگوں نے باندھے تھے، جو پرانا ہم لوگوں نے باندھا تھا، اس کو ان لوگوں نے reimbursement نہیں کیا۔باقی کے ڈھائی کروڑ باندھنے کے لئے جملہ 4,47,000 کا انہوں نے دیا۔آپ پہلے clarity کر لیجئے، جب پہلے وقف بورڈ نے خریدا تھا، Municipal Corporation کو 90 لاکھ روپے permission کے باندھ کر باضابطہ عمارت تعمیر کی گئی ہے۔یہ پورا نمبر ایک ہے۔یہ نمبر دو: میں محترم چیف منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں۔اس کے ساتھ ساتھ میں ان سے سوال بھی کرنا چاہ رہا ہوں۔انہوں نے کہا تھا کہ 15.09.2014 کو کہا کہ حاجیوں کے قافلہ کو وداع کرتے ہوئے، اس کے ڈپٹی چیف منسٹر صاحب کی فوٹو ہے، میں صرف 24 گھنٹے میں 4,65,00,000 کا Municipal Corporation کا جو building fee ہے، میں اس کو waive کر دوں گا۔لیکن تقریباً چھ مہینے ہو چکے ہیں، اب تک کیوں آرڈر نہیں آیا، آپ لوگ سی ایم صاحب تک پہنچے یا نہیں پہنچے؟ آپ نے ان کو یاد دلایا یا نہیں، وہ آپ کا ڈپارٹمنٹ اور آپ لوگ اس کے ذمہ دار ہیں، یہ بلڈنگ کا کام جو رکا ہوا ہے، مسلمانوں کا 30 کروڑ روپیہ آج رکا ہوا ہے، میں ایک بات یہ بتانا چاہ رہا ہوں۔میں 2007 میں جب منسٹر تھا، جب یہ عمارت کا stamp duty 2,50,00,000 ہم نے ایک گھنٹے میں دو کروڑ stamp duty آپ کے ریونیو ڈپارٹمنٹ کا ہم نے waive کیا تھا، کیونکہ یہ نئی بات نہیں ہے، یہ مسلمانوں کے فلاح و بہبود کا کام ہے، اس کے اندر ہر حکومت waive کرتی ہے، یہ کوئی نئی چیز نہیں ہے، 4,65,00,000 آپ کب waive کر رہے ہیں، اس عمارت کا کام کب شروع کر رہے ہیں، یہ بتائیے۔

جناب سید الطاف حیدر رضوی(Janab Syed Altaf Hyder Razvi): شکریہ صاحب! یہ جو Municipal Fees کی building کا sanction ہوتا ہے، plan کے ساتھ فیس کی بات ہوتی ہے، صاحب یہ کام جب شروع ہوا تھا، میں خود وقف بورڈ کا ممبر تھا، I was part of the entire foundation laying also. یہ وقف بورڈ نے اپنے پیسوں کے sanction کروا کے اس عمارت کو شروع کیا تھا۔It is all Wakf Board money. ایک کروڑ روپے کی رقم جو پچھلے لوگوں سے وہ زمین خریدی گئی تھی، as already Municipal permission لیا ہوا تھا، permission پہلے سے تھا، permission lapse ہوا تھا تو ہم نے بورڈ کی طرف سے Municipal authorities کو ہم نے یہ representation کیا تھا چونکہ ہم لوگ ایک کروڑ فیس already باندھ چکے ہیں، لہذا یہاں further کام میں رکاوٹ نہیں آنی چاہئے۔یہ ہے کہ آپ clearance دیجئے۔Municipal Administration اس میں خاموش رہا، آج چار لاکھ سے زیادہ کی نوٹس دی گئی ہے۔I think it is not correct, it is against the very spirit of this entire thing. Government should come to the rescue. Hon'ble Chief Minister has already assured. صاحب! وہاں سے ایک جی او نکالئے، ختم ہو جائے گا، waiver نکالئے، اس میں سب اتنا لمبا کرنے کی ضرورت نہیں ہے، عمارت کا کام رکا ہوا ہے، اس سے وقف بورڈ کی ریونیو میں کمی آ رہی ہے۔اسی لئے اس کو فوری کرنا چاہئے۔اس پر

ہمارے ڈپٹی چیف منسٹر کب waive کر رہے ہیں؟شکریہ۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): ضرور، یہ جو permission لیا گیا تھا، وہ عمارت کے ساتھ ہی اس کی زمین لی گئی تھی۔صاحب! وہ دوسرے لوگ بنانا چاہتے تھے، وہ lapse ہوگیا تھا، بعد میں اس میں تھوڑا deviation بھی تھا۔اس لئے نئے permission کے لئے داخل کیا گیا تھا، مگر وہ permission نہیں ملا، وہ penalty کے ساتھ ہے۔جب چیف منسٹر صاحب حاجیوں کو چھوڑنے کے لئے گئے تھے، ضرور اس بات کا اعلان کئے تھے، اس میں جو پیسے ہیں 4,60,01,085 روپے ضرور حکومت کی جانب سے ادا کئے جائیں گے۔وقف بورڈ میں پیسے نہیں تھے، ضرور file process میں ہے، چونکہ سکریٹری صاحب اس وقت additional work کر رہے تھے، اس کی وجہ سے ضرور کچھ دیر ہوئی مگر جلدی تکمیل کردی جائے گی۔

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): آپ یہ کہہ رہے ہیں کہ وقف بورڈ کے پاس پیسے نہیں ہیں، وقف بورڈ سے کیا تعلق ہے، کیا حکومت نہیں دے سکتی؟

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): نہیں نہیں، ویسی بات نہیں ہے۔وقف بورڈ کے پاس پیسے نہیں ہے بول کے نہیں بولا میں۔وقف بورڈ کو حکومت payment کرے گی۔

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): آپ یہ بولے کہ وقف بورڈ کے پاس پیسہ نہیں ہے۔حکومت کا کام ہے کہ جس طریقہ سے ہم نے کیا تھا، جس طریقہ سے یہ عمارت کا جرمانہ سے ساتھ 4,65,00,000 ہے، اہم ہے منسٹر صاحب! آپ اس کو بڑے دل کے ساتھ قبول کر لیجئے ، مسئلہ حل ہو جاتا، کیونکہ چیف منسٹر صاحب سے اس سوال کا تعلق ہے، سی ایم صاحب نے assurance دیا تمام ہندوستان کے اخبارات میں آ گیا کہ میں 24 گھنٹوں میں clear کر دوں گا۔اب میں یہ چاہتا ہوں کہ 24 گھنٹے جا کر چھ مہینے ہوگئے ہیں، اس کو کم از کم ابھی تو بھی جبکہ سوال آیا ہے، اب سی ایم صاحب آنے والے ہیں، آج اس کا اعلان کر دیجئے، کل اس کا ہم جی او دیں گے، جیسا کہ ہمارے الطاف صاحب نے کہا، اس کے لئے Municipal Adminisration ایک جی او جاری کردو waive کرنے کا۔ہوگئی بات۔اس کے لئے یہ سب ہے۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): ایسا ہے صاحب! جب بھی عمارت کا کام رکا ہوا ہی تھا 2013 میں مکمل ہوا تھا، 2014 تک رکا ہوا تھا۔ضرور، ڈیڑھ سال تک نہیں دیا گیا۔ہم اعلان کر چکے ہیں کہ ضرور بہت جلد کر دیں گے، میں سمجھتا ہوں کہ جلد سے جلد، ناممکن کی بات نہیں ہے۔

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): نہیں تو بدنام ہو جائیں گے۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): کیوں بدنام ہو جائیں گے؟ 10-15 دن میں اس کا جو بھی ہے، حکومت کی جانب سے payment کر دیں گے۔

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం.461 సభ్యుని కోరికమేరకు వాయిదా వేయడమైంది.

## అశ్లీల వెబ్‌సైట్‌ల నియంత్రణ

**ప్రశ్న నెం.410** శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి :గౌరవ నీయులైన హోం శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మహిళలపై క్రూరత్వాన్ని ప్రోత్సహించే అశ్లీల, హింసాత్మక వెబ్‌సైట్లను నియంత్రించ డానికి తీసుకున్న చర్యలేమిటి:

ఆ) వెబ్‌సైట్ల రిజిస్ట్రేషన్ కోసం ఏదైన ప్రతిపాదన ఉన్నదా?

గౌరవ హోం శాఖా మంత్రి (శ్రీ నాయిని నర్సింహా రెడ్డి) :

అ) మహిళలపై క్రూరత్వాన్ని ప్రోత్సహించే అశ్లీల, హింసాత్మక వెబ్‌సైట్లను నియంత్రించ డానికి అనేక చర్యలను తీసుకోవడమువుతున్నది.

1) అశ్లీల, హింసాత్మక వెబ్‌సైట్లు/ఆన్‌లైన్ కమ్యూనికేషన్‌కు సంబంధించి ఏదేని నివేదిక ఇచ్చినపుడు, ఆవిషయాన్ని బ్లాక్ చేయడానికి వేగవంతమైన, సత్వర చర్యను తీసుకోవడమవుతున్నది. దాదాపు 150 అశ్లీల కమ్యూనికేషన్లను బ్లాక్ చేయడమైంది.

2) టి.యస్. పోలీసును పోలిన ఒక అశ్లీల వెబ్‌సైటును అంటే WWW.TSPOLICE.COM ను గుర్తించడమయింది. ఇది 2009లో నెదర్‌ల్యాండ్స్ నుండి హోస్ట్ చేయబడింది. ఈ వెబ్ సైటును కోర్టు ఆదేశాలతో బ్లాక్ చేయడమైంది.

3) జంట నగరాలు, సైబరాబాదులో మహిళలు, పిల్లలపై వేధింపులకు వ్యతిరేకంగా దాదాపు 3000 పాఠశాలల్లో అవగాహన శిబిరాన్ని నిర్వహించడమైంది. అదే విధమైన శిబిరాలను తెలంగాణ రాష్ట్రమంతటా చేపట్టడమయింది.

4) తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా కనిపించే 1400 అశ్లీల వెబ్‌సైట్లను గుర్తించడమైంది. ఈ వెబ్‌సైట్లను బ్లాక్ చేయడానికి చర్యలు ప్రారంభించడమైంది.

ఆ) లేదండీ మహిళలను గౌరవించడం మన సాంప్రదాయం. అనాది నుంచి మహిళలను ప్రథమ స్థాయిలో గౌరవిస్తున్న దేశం మన దేశం . మహిళలను గౌరవిస్తే ఆ సమాజం ఉన్నతమైనది అవుతుంది. ఈనాడు మహిళలు సమాజంలో అనేక పాత్రలు పోషిస్తున్నారు. కుటుంబ నియంత్రణ, ఉన్నత చదువులు, రాజకీయాలు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు మరియు అనేక రంగాలలో మహిళలు ప్రగతిని సాధిస్తున్నారు.

మహిళలపై అశ్లీల, హింసాత్మక వెబ్‌సైట్లు వారి గౌరవానికి భంగం కలిగించడమే గాకుండా సమాజానికి ఎంతో చెడు చేస్తున్నాయి. మహిళలపై అశ్లీల, హింసాత్మక వెబ్ సైట్లు/ఆన్‌లైన కమ్యూనికేషన్ నియంత్రణ, అదుపుపై అనేక చర్యలు తీసుకుంటున్నాం. అసభ్య మరియు హింసాత్మక వెబ్‌సైట్లు/ఆన్‌లైన్ కమ్యూనికేషన్ క్రింద ఏదైన నివేదిక లేదా ఫిర్యాదు వచ్చినపుడు వేగంగా మరియు సత్వరమే చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అట్టి వెబ్‌సైట్లను బ్లాక్ చేయడం జరుగుతోంది. ఇట్టి సుమారు 150 అశ్లీల వెబ్‌సైట్లను ఇప్పటికే నిరోధించడమయింది. టి.యస్. పోలీసు పోలిక గల అశ్లీల వెబ్‌సైటు ఒకటి గుర్తించడం జరిగింది. 2009లో ఇది నెదర్లాండ్స్ నుంచి హోస్ట్ చేయబడింది. దాన్ని విజయవంతంగా కోర్టు ఆదేశాలతో బ్లాక్ చేయడం జరిగింది. హైదరాబాదు, సైబరాబాదులలో సుమారు మూడు వేల పాఠశాలల్లో బాల, బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రమంతటా చేపట్టడం జరిగింది. అశ్లీల వెబ్ సైట్ల ద్వారా సమాజానికి చాలా నష్టం జరుగుతోంది. వీటిని అదుపు చేయడానికి మన పోలీసులు సిఐడి మరియు ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా భారత ప్రభుత్వ శాఖ నిరోధించడం జరిగింది.

ఇంటర్నెట్ నియంత్రణ టెలికాం వ్యవస్థకి సంబంధించిన విషయం. ఇది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంది. అందువల్ల ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ శాఖలకు నివేదికలు పంపడం కూడా జరుగుతోంది. సైబర్ నేరాల నియంత్రణలో మన రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. కేసుల రిజిస్టర్ మరియు శిక్షలు విధించడంలో కూడా మన రాష్ట్రం దేశంలో మొట్టమొదటి స్థానంలో ఉంది. సిబ్బందికి శిక్షణ ఇవ్వడంలో కూడా మనమే ముందు వరుసలో ఉన్నాం . ఇతర రాష్ట్రాల పోలీసు అధికారులకు మన రాష్ట్ర పోలీసు అధికారులు సైబర్ నేరాల నియంత్రణపై శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. సుప్రీంకోర్టు కూడా ఈ అశ్లీల సంఘటనలపై తీవ్రంగా స్పందించి కేంద్ర హోం శాఖకి నోటీసులు జారీ చేసింది. కావున ఈవిధమైన నేరాలను నియంత్రించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, నా ప్రశ్నకి సుదీర్ఘమైన సమాధానం వచ్చింది. నేను సంతృప్తి చెందినప్పటికీ, సుప్రీంకోర్టు ఏదైతే కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందో ... ఇది చాలా సున్నితమైన అంశం. అంతే గాకుండా, మన

హైదరాబాదు మహానగరం విశ్వ నగరంగా రూపకల్పన చేయ బడుతోంది. ఐటి పరిశ్రమ విస్తరించే అవకాశం ఉంది. ఇప్పటికే 1400 అశ్లీల వెబ్‌సైట్లను గుర్తించినట్లుగా మంత్రిగారు తన సమాధానంలో చెప్పారు. అంటే దాని తీవ్రత మన హైదరాబాదు నగరంలో ఎలా ఉందో అర్థమవుతోంది. తెలంగాణ పోలీసు వెబ్‌సైటుని నెదర్లాండ్స్‌లో వాళ్లు కొత్తగా క్రియేట్ చేసిన విషయాన్ని మనం గమనిస్తున్నాం. ఆధునిక మైన పరికరాలు రావడం వల్ల ఇటువంటి ఘోరాలు ఏవిధంగా జరుగుతున్నాయో స్పష్టంగా తెలుస్తోంది. వాటి నియంత్రణ అధికారం మనకు లేదు, కేంద్ర ప్రభుత్వానికి ఉన్న మాట వాస్తవమే. అయితే కేంద్ర ప్రభుత్వానికి సరైన సూచనలు ఇచ్చే సత్తా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే కేంద్ర పన్నులలో మన రాష్ట్ర వాటా తప్పనిసరిగా 32 నుంచి 42 శాతం రావాలని ప్రతిపాదించి సాధించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి దక్కింది. అందువల్ల ఈ విషయంలో కూడా మన దగ్గర ఉన్న ఐటి నిపుణులను సమీకృతం చేసి వారితో ఒక సరైన ప్రతిపాదన చేయించి దాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించే ఆలోచన మన రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నదా? ఇది చాలా సున్నితమైన అంశం కాబట్టి కేంద్రానికి సరైన సూచనలిచ్చే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అనే రీతిలో ఉండాలి. ఆవిధమైన ప్రతిపాదనలు మన రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయా అనే అంశాన్ని మంత్రిగారు వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: ఇంత మంచి కార్యక్రమం జరుగుతోంది, పోలీసు వ్యవస్థ ఆధునీకరణ, సైబర్ నేరాల నియంత్రణ.. మేము ఓపెన్‌గా వెల్‌కమ్ చేశాం . కానీ అక్కడక్కడ కంట్లో నలకలాగా ఇప్పుడేమి స్టేటస్ ఉందో తెలియదు . ప్లే బాయ్ మ్యాగజైన్ దేశవ్యాప్తంగా బ్యాన్ అయింది. హెచ్ఐసిసి నోవాటెల్‌కి ఎందుకు పర్మిషన్ ఇచ్చారు? ఇప్పుడు అది నడుస్తోందా, బ్యాన్ అయిందా? మీరు అనేక రకాలుగా క్లబ్ యాక్టివిటీస్‌ని బ్యాన్ చేస్తున్నారు. మరి అక్కడ ఎందుకు నడుస్తోంది? చాలా రాంగ్ సిగ్నల్స్ పోతున్నాయి, దానిపై మహిళా సంఘాలు నిరసనలు తెలిపిన మాట వాస్తవం. దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, మన సభ్యులందరికీ తెలుసు, ఇది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంది. కానీ ఇప్పటి వరకు కేంద్రానికి నివేదించడం జరిగింది. చాలా సూచనలు కూడా ఇస్తున్నాం. వీలైనంత తొందరలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి కట్టుదిట్టమైన కార్యక్రమాలు చేపట్టడానికి ప్రయత్నం చేస్తాం. మిగతా నిపుణులతో చర్చించి చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాం. 2009లో నెదర్లాండ్స్‌లో ఈ వెబ్‌సైటుని పెట్టారు. టి.జి. అంటే ట్రాన్స్ జెండర్ అని అర్థం. టి.యస్. అంటే ట్రాన్స్ సెక్సువల్ . మన వెబ్‌సైటు సురక్షితంగా ఉంది.

ఉ. 11.40

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల తిరస్కరణ గురించి

అధ్యక్షా, సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారికి, మిగతా సభ్యులందరికీ తెలుసు. ఇది కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటుంది. ఇప్పటికే కేంద్రానికి మనరాష్ట్రం నుండి చాలా సూచనలు చేయడం జరుగుతోంది. ఇంకా ఎవరైనా అనుభవజ్ఞులతో సంప్రదించి వీలైనంత తొందరలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నం చేస్తాము. దానికి తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో కట్టుబడి ఉందని సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: శ్రీయుతులు అరికెల నర్సారెడ్డి మరియు పోట్ల నాగేశ్వర రావు గార్లు కేంద్ర ప్రభుత్వం లెవీ పైన తీసుకున్న నిర్ణయం వల్ల తెలంగాణ రైతులకు రాబోయే ప్రమాదంపై చర్చించాలంటూ ఇచ్చినటువంటి వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నాము. ఇంకా ఏదైనా వేరే ఫాంలో వస్తే చర్చకు అనుమతిస్తామని ప్రకటిస్తున్నాను.

తేనీటి విరామం కొరకు సభను 15నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను.

(Then, the House was adjourned for Tea Break at 11.44 A.M.)

మ.
12.00

(After Tea-break the House re-assembled at 12.00 Noon with the Hon'ble Chairman in the chair)

## 2015-16 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు)

మిస్టర్ ఛైర్మెన్ : రెండవ రోజు బడ్జెట్‌పై సాధారణ చర్చ . శ్రీ కర్నె ప్రభాకర్‌గారు చర్చను కొనసాగించాలని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా నిన్న చెప్పినట్లుగా, ఈ ప్రభుత్వం, మన ప్రభుత్వం చెప్పిందే చేస్తుంది, చేసేదే చెప్తుంది అని చెప్పడానికి గత బడ్జెట్‌లో పెట్టినటువంటి అనేక సంక్షేమ పథకాల అమలుతీరు ఈ బడ్జెట్‌లో చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. అందులో భాగంగానే గత బడ్జెట్‌లో 480 మంది అమరులను గుర్తించి, వారికి రూ.48 కోట్లను నష్టపరిహారంగా చెల్లించడానికి ప్రతిపాదించడం జరిగింది. అలాగే ఈ బడ్జెట్‌లో కూడా దానికి సంబంధించిన కేటాయింపులు చూపడం చాలా సంతోషకరం. ఉద్యమకారులు, త్యాగాలు చేసినటువంటి అనేకమంది బిడ్డలు గతంలో ఉద్యమం చాలా తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు, ఒక్కొక్కరు తెలంగాణ రాష్ట్రం వస్తుందో, రాదో అనే నిరాశా,నిస్పృహలతో ఆత్మహత్యలు చేసుకుంటుంటే, మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ నాడు ఒక ఉద్యమకారుడిగా అనేకమంది బలిదానాలు చేసుకున్న వారి శవాలు మోసిన సందర్భాలు ఉన్నాయి. అవన్నీ మేము కళ్లతో చూసాం, అనుభవించాం. ఆ మృతదేహాలను వారి ఇళ్లలో అప్పగించి వస్తుంటే, మా కుటుంబంలో ఒక సభ్యుడు పోయినంత బాధ కలిగేది. ఇది ఆషామాషి విషయం కాదు.

గతంలో, ఉద్యమం జరుగుతున్న కాలంలో ఈ నష్టపరిహార ప్రతిపాదన అప్పుడు చేయలేదు. ఎందుకంటే ఆర్థికంగా బలహీనంగా ఉన్నటువంటి వారు కూడా ఇటువంటి నిర్ణయం తీసుకునే అవకాశాం ఉంటుందనే ఆలోచన వల్ల. తెలంగాణ రాష్ట్రం వచ్చి, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత, చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతున్నది. ప్రతిపక్షం వారు దానిని కూడా రాజకీయం చేయడం అనేది సరైనది కాదు. మన ప్రభుత్వం అందరి పట్ల సమదృష్టిని కలిగి ఉన్నది. ఇంకా సహాయం అందవలసిన అమరవీరులు ఎవరైనా మిగిలిపోయి ఉన్నట్లయితే, వారికి సంబంధించిన వివరాలు అధికారులకి అందచేయమని ప్రభుత్వం చెప్పడం జరిగింది. మేము కూడా విజ్ఞప్తి చేస్తున్నాం. మిగిలిపోయిన వారి వివరాలు ప్రభుత్వానికి అందచేసినట్లయితే తగు చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టిన ఈ ప్రభుత్వం ఎంతైనా అభినందనీయం. రైతుల ఋణమాఫీకి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. ఎర్రజొన్నలు పండించేటటువంటి 33లక్షల నిరుపేదల కుటుంబాలకి ఆసరా పథకాన్ని అమలు చేయడం జరిగింది. అలాగే 11 లక్షల మంది విద్యార్థులకు రెండు కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌ల బకాయిలు చెల్లించడం జరిగింది. కళ్యాణ లక్ష్మి, దళితులకు మూడు ఎకరాల భూమి, మిషన్ కాకతీయ, వాటర్ గ్రిడ్‌కి సంబంధించిన నిధులను సమీకరించి, సమకూర్చుకుని, పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది.

గత బడ్జెట్‌లో ప్రవేశపెట్టినటువంటి ప్రతిపాదనల్ని అమలు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని మన స్ఫూర్తిగా అభినందిస్తున్నాను. కేంద్రం నుంచి మనకు రావలసిన నిధులు పూర్తి స్థాయిలో రావలసిన అవసరం ఉన్నది. కాని మొన్న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ చూస్తే, ఈ రాష్ట్రానికి రావలసిన నిధులు సగం కూడా రాలేదు. రూ.11,781 కోట్ల

నిధులు మనకి సాయంగా రావలసి ఉంటే, కేవలం రూ.4,147 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. అయినప్పటికి ఈ ప్రభుత్వం ఆత్మవిశ్వాసంతో ముందుకి అడుగులు వేస్తున్నది. వారి సహాయం అరకొరగా ఉన్నప్పటికి, సమర్థవంతమైన పాలన, పారదర్శకతతో, ఇక్కడ ఉన్నటువంటి నిధులతో, మనకు లభించే ఆదాయాలను కలుపుకుని, ఈ రోజు రూ.1,15, 680 కోట్లతో మన ఆర్థిక మంత్రిగారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఇంతగొప్ప బడ్జెట్‌ను చూసి భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ప్రశంసిస్తున్నాయి. చిన్న రాష్ట్రం, కొత్తగా ఏర్పడినటువంటి రాష్ట్రం, అనేక సవాళ్ల మధ్య, అనుమానాలు, అవహేస్యాల మధ్య, ఏ విధంగా ముందుకి పోతుంది, అసలిది సాధ్యమేనా అని మాట్లాడినటువంటి వారున్నారు. ఈ రోజు వాళ్లంతా ఆశ్చర్యంతో ముక్కున వేలు వేసుకుంటున్నారు. మనసుంచి విడిపోయిన పక్క రాష్ట్రం ఏ పరిస్థితుల్లో ఉన్నదో మనకు చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. వారి బడ్జెట్‌ని చూస్తే, మన రాష్ట్రంతో ఎక్కడా పోలిక కనిపించదు. కారణం మనకు సమర్థవంతమైన పాలన ఉన్నది. ఈ మధ్య కాలంలో ప్రతిపక్షాల వారు అనవసరమైన రాద్ధాంతాలు చేస్తున్నారు. చాలా విచిత్రమయినటువంటి విమర్శలు చేస్తున్నారు. నిజానికి ఈ రోజున యావత్ తెలంగాణా అంతా ఒక కుటుంబంలా కలిసి ఉండాలనే ఒక భావన సమాజంలో కనిపిస్తున్నది. ఇలాంటి తరుణంలో కొంతమంది మన గౌరవ ముఖ్యమంత్రిగారిని సామాజికవర్గం పేరుతో ముడిపెట్టి మాట్లాడుతున్నారు.

ఈ తెలంగాణలో గతంలో అనేక సామాజిక ఉద్యమాలు, వామపక్ష ఉద్యమాలు జరిగాయి. ఉద్యమంలో అగ్రభాగాన ఉండి, నడిపించి, పోరాడిన నాయకుడికి కులం, మతం ప్రాతిపదికలు ఉండవు. కారణం ఆయన చూపు అంతా ఈ సమాజాన్ని తీర్చిదిద్దే విధంగా ఉండడమే. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపుకి తీసుకువెళ్లాలని, పేద వర్గాలకు బాసటగా నిలవాలని ఉంటుంది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ ప్రకారంగా 14 సంవత్సరాలు కుల, మత భేదాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాలతో మమేకమై, ఉద్యమం కొనసాగించారు. అందరిని కలుపుకుంటూ ముందుకు తీసుకుపోయిన మన గౌరవ ముఖ్యమంత్రిగారిని పదేపదే కులం పేరుతో మాట్లాడుతూ ఉంటే, మొత్తం రాష్ట్రప్రజలందరూ బాధపడుతున్నారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో సంపద ఉన్నప్పటికి, మరోపక్క పేదరికంతో కొట్టుమిట్టాడుతున్నది.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు (స్థానికసంస్థలు-ఖమ్మం): అధ్యక్షా, ఈ రోజు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నతస్థానాలను అలంకరించిన అధికారులు ఏ సామాజిక వర్గానికి చెందిన వారో పాలక పక్షం ఒక్కసారి గుర్తు చేసుకోవాలి.

శ్రీ టి.భానుప్రసాద రావు: అధ్యక్షా, కులమే ప్రాతిపదికగా అధికారులను నియమిస్తారా? వారి యొక్క సమర్థతని ప్రాతిపదికగా తీసుకుని నియమిస్తారా, వారి అనుభవం, వగైరాలను పరిగణనలోకి తీసుకుని నియమిస్తారా, లేక కుల,మతాలను ప్రాతిపదికగా నియమిస్తారా, ఈ విషయాలన్నీ ఆలోచించండి. మొత్తం ఇంజనీరింగ్ శాఖని నడిపే అత్యున్నతమైన పదవికి కులం ఆధారంగా ఎక్కడైనా సెలక్షన్ జరుగుతుందా? తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఆలోచనా విధానమే ఇదా అనిపిస్తుంది. మేము పసుపు రంగు చూసి భయపడుతున్నామని అంటున్నారు. భయం దేనికి అధ్యక్షా, అది మా తల్లి పాదాల పారాణి. పసుపు రంగు చూసి భయపడే స్థితిలో ఈ తెలంగాణా రాష్ట్రం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, ఇంటికి నాలుగు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన వారు దానిని రుజువు చెయ్యాలి.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసన సభ నియోజకవర్గం): అధ్యక్షా, సామాజిక వర్గాల గురించి మాట్లాడిన వారు పత్రికలు చదవడం లేదా అని నేను అడుగుతున్నాను. పేర్లు ప్రస్తావించను గాని, ఒకనాయకుడు అస్తమానం నందగిరి హిల్స్ అని, నార్సింగ్ అని, సామాజిక

వర్గం అని పేరు పెట్టి విమర్శిస్తే, తాటికాయంత అక్షరాలతో కొన్ని పత్రికలలో వస్తుంటే కూడా, మేము అలా మాట్లాడలేదని చెప్పడం చాలా శోచనీయం. అది సమాజానికి మంచిది కాదు.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, నిజానికి ఇక్కడ ఉన్నటువంటి గౌరవసభ్యులు ఈ సభలో ఉన్నటువంటి అంశాలే కాకుండా, రాష్ట్రంలో ఉన్న సమస్యలు, అనేక విషయాలపైన సమగ్రంగా సమీక్షించుకుని, మాట్లాడే వేదిక. నేను దారిన పోయే దానయ్యల గురించి మాట్లాడటం లేదు. బాధ్యత గల మనుష్యులు, ఈ సమాజాన్ని రెండుగా విడదీయాలని, కులాలు, మతాల పేరిట చిచ్చు రేపాలనేటటువంటి దుర్మార్గమైన ఆలోచన ఉన్నదని చెప్పడానికే ఈ ప్రయత్నం చేసాను. ఎవరికైనా వారివారి నైపుణ్యాలను బట్టే ఉద్యోగాలు వస్తాయి కాని, కులాల ఆధారంగా రావు. ఆశ్చర్యకరంగా మా ప్రాంతంలో కూడా కులాల ప్రస్తావన తీసుకువస్తారు. పటేలా కూలికి వస్తావా అని అడుగుతారు. దొరా కూలికి వస్తావా అని అడిగే పద్ధతి ఇప్పటికీ ఉన్నది. కులాలు అనేవి వృత్తి పరంగా ఏర్పడినవే తప్ప, ఇతరత్రా కాదు. ఆ విషయం అర్థం కానివారు, ఈ రోజు కుల ప్రస్తావన తీసుకువస్తున్నారు. వారు పదేపదే ఆ ప్రస్తావనతో సమాజాన్ని విడదీసే ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికి గుణంలో గొప్పవాడయినటువంటి మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రోజు తన జీవితమంతా దళిత వర్గాల కోసం, బడుగు,బలహీన వర్గాల కోసం, మైనారిటీ సోదరుల కోసం పనిచేసినటువంటి విషయం అనేక సందర్భాలలో రుజువు అయింది. తన విధానాలకు రూపకల్పన చేసి, ఈ బడ్జెట్‌లో దానిని చాలా స్పష్టంగా నిరూపించడం కూడా జరిగింది. అంతేకాదు. వారు MLAగా ఉన్నప్పుడు కూడా సిద్దిపేటలో దళిత చైతన్యయాత్ర పేరుతో గ్రామగ్రామలలో ఉన్న దళితవాడలను ఏకం చేసి, వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి విషయం ఇక్కడ ఉన్న గౌరవ సభ్యులందరికి తెలియనిది కాదు. అంతేకాదు తాను MLAగా ఉన్నప్పుడు తను సంతకం పెడితే, రాజకీయ ఉద్యోగం వస్తుందని తెలిసి, ఆ సంతకం ఎవరికి పెట్టారో తెలుసా అధ్యక్షా? శ్రీ దానయ్య అనే ఓ దళిత వ్యక్తికి మార్కెట్ కమిటి ఛైర్మెన్‌గా తన సంతకం ద్వారా పదవిని వచ్చేలా చేసి, దళిత జాతి అభివృద్ధికి దోహదం చేసిన వ్యక్తి మన గౌరవ ముఖ్యమంత్రిగారు. అంతేకాదు, శాసన సభ్యుడిగా తన మొదటి జీతంతోటి, మైనారిటి వర్గానికి చెందిన వ్యక్తికి సాయం చేసి, సైకిల్ స్టోర్ పెట్టుకుని, జీవనోపాధి కల్పించినటువంటి మహానుభావుడు. ఆ విషయాలన్నీ ఈ నాడు ప్రతిపక్షాలకి చెందినవారు మరిచిపోతున్నారు. మాకు విమర్శించడానికి అవకాశమే లేకుండా ఈ ప్రభుత్వం అన్ని కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నదని వారి బాధ. ఏదో ఒకటి విమర్శించాలి కాబట్టి విమర్శిస్తున్నారు కాని, మరొకటి కాదు. వినమ్రంగా అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. ఈ రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహకారం అందించండి. సలహాలు, సూచనలు ఇవ్వాలి తప్ప, విమర్శలకు పోకండి.

ఈ బడ్జెట్‌లో దళిత సంక్షేమం కోసం రూ.5,547 కోట్లు, గిరిజన సంక్షేమం కోసం రూ.2878కోట్లు, వెనుకబడిన వర్గాల కోసం రూ.2172 కోట్లు, మైనారిటీల వారి సంక్షేమం కోసం రూ.1105 కోట్లు కేటాయించిన గౌరవ ఆర్థిక మంత్రి శ్రీ ఈటల రాజేందర్ గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. గతంలో మనం చూసాం. ఎన్నికల హామీలు నీటిమీద రాతలుగా మారిపోయాయి. గత ప్రభుత్వాలు రెండువందల రూపాయలు పెన్షన్ ఇస్తుండేవి. ఈ ప్రభుత్వం వారి ఇబ్బందులు గమనించి, రెండువందల రూపాయల పెన్షన్ సరిపోదని, వెయ్యి రూపాయలు పెన్షన్ ఇచ్చే పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రకటించింది. అలాగే ఐదు వందల రూపాయలు ఉన్న వికలాంగుల పింఛన్‌ను పదిహేను వందల రూపాయలకు పెంచడం జరిగింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ప్రభుత్వం ఇది. ఇందుకు నేను అభినందనలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, మీకు కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. మీరు ఉద్యమ నాయకులు. మీకూ తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం ఉంది. మీరు TNGO ల పక్షాన పోరాటం చేసిన విషయం ఈ రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. ఉద్యోగ హక్కుల కోసం పోరాటం చేసిన మీరు ఆ తరువాత సామాజిక స్పృహతో, సమాజంలో మార్పు రావాలని, ఉద్యమాన్ని ముందుకి తీసుకువెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులకి PRCలో 43% Fitment ఇవ్వడమంటే, ఇచ్చిన మాటని నిలబెట్టుకోవడం, ఉద్యమకాలంలో ఉద్యోగస్తులు పోషించిన చురుకైన పాత్రని గుర్తించి, గౌరవించడమే. తెలంగాణ ఇంక్రిమెంటు, హెల్త్ కార్డుల వంటివి ప్రభుత్వ చిత్తశుద్ధికి, ఇచ్చిన మాటని నిలబెట్టుకునే నైజానికి రుజువులు. నేను ఒక ఉపాధ్యాయుని కొడుకుని. వెనకటి కాలంలో అనేవారు బతకలేక బడిపంతులు అని. కాని ఈ రోజు ఈ ప్రభుత్వ విధానాలు చూస్తుంటే, బతకడానికి బడిపంతులు అనిపిస్తుంది. ఉద్యోగస్తులలో ఒక భాగమైనటువంటి ఉపాధ్యాయుల జీతాలు కూడా అదే విధంగా పెంచడం జరిగింది. ఉద్యోగస్తుల జీతభత్యాల కోసం రూ.22,800 కోట్లు ప్రతిపాదించిన ఈ ప్రభుత్వానికి, గౌరవ ఆర్థిక మంత్రిగారికి నా అభినందనలు తెలుపుతున్నాను. మన గౌరవ ఆర్థిక మంత్రిగారు పేద వర్గానికి చెందిన వారు. వారి జీవితమంతా పేదరికం అనుభవించిన వారే. వారు విద్యార్థిగా ఉన్నప్పుడు సంక్షేమ హాస్టల్‌లో ముక్కిపోయినటువంటి బియ్యం తిన్నటువంటి రాజేందర్ గారు తన సొంత అనుభవంతో పేదవాడైనా మనిషిమనిషే అవుతాడు, మనిషికి కనీస అవసరాలు తీర్చాలనేటటువంటి ఉద్దేశ్యంతో, మనిషికి ఆరోగ్యమే ముఖ్యమనే ఉద్దేశ్యంతో తన స్వీయ అనుభవంతో, స్కాలర్ షిప్‌ల కోసం పోరాటాలు చేసినటువంటి వ్యక్తి ఆయన. తను విద్యార్థిగా ఉన్న కాలంలో మెస్ చార్జీలు పెంచమని ఉద్యమాలు చేసిన సందర్భాలు ఉన్నాయి. వారు హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థులకు సన్నబియ్యం అందించే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

మ. 12.20

అటువంటి రాజేందర్ ఈరోజు వారి స్వీయ అనుభవంతో సన్నబియ్యం అనే కార్యక్రమం ప్రవేశపెట్టినందుకు ప్రజలందరూ హర్షిస్తున్నారు. ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారు, మంత్రులు,ఎమ్మెల్యేల కంచాలలో ఏదైతే అన్నం ఉంటుందో అదే అన్నం మన పేద బిడ్డలు ఎవరైతే హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్నారో వాళ్ల కంచాలలో కూడా ఉండాలనే ఆలోచన చేసిన ఈ ప్రభుత్వానికి తెలంగాణ సమాజం మనస్ఫూర్తిగా శిరస్సు వంచి నమస్కారం చేస్తోంది.

అధ్యక్షా, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదు, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అంటారు. సమైక్య రాష్ట్రంలో అదే జరిగింది. సమైక్య రాష్ట్రంలో ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడలేదు, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడలేదు. కాబట్టి గత సమైక్య రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. అందుకే ఆ పరిస్థితి ఈరోజు రాకూడదని, వ్యవసాయ రంగంలో అనేక మార్పులు తీసుకురావాలని, మూస పద్ధతిలో వ్యవసాయ రంగం ఉండకూడదని భావించి, ఆధునిక పద్ధతులు కొనసాగించాలని గ్రీన్ హౌస్ కల్టివేషన్, పాలీహౌస్ కల్టివేషన్, వ్యవసాయోత్పత్తులను నిల్వ చేసుకోవడానికి గిడ్డంగుల నిర్మాణానికి ఈ బడ్జెటులో పెద్ద ఎత్తున కేటాయింపులు చేశారు. నాకు గుర్తుకు వచ్చిన ఒక సంఘటనని ఈ సందర్భంగా మీతో పంచుకోవాలనుకుంటాను. చాలా బాధాకరం. ఉద్యమ సందర్భంలో మేము పాద యాత్రలు చేసినపుడు అనేక విషయాలు మాదృష్టికి వచ్చాయి. 2002లో ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ గారు ఆలంపూర్ నుంచి గద్వాల్ వరకు పాదయాత్ర చేస్తుంటే నేను కూడా వారి వెంట ఉన్నాను. ఆలంపూర్ నుంచి 20 కిలోమీటర్లు దాటిన తర్వాత అనుకుంటా, మేము బాగా నడిచి నడిచి అలసిపోయి ఒక ఆముదం చేనులో కలుపు తీస్తున్న మహిళల దగ్గరికి వెళ్లి కూర్చున్నాం. కెసిఆర్ గారు వాళ్లు తెచ్చుకున్న టిఫిన్ బాక్సులు తీసి, ఏమి తెచ్చుకున్నారో చూసి వాళ్లని ఒక మాట అడిగారు. అమ్మా, మీరంతా ఈ ఎర్రటి ఎండలో పని చేస్తున్నారు కదా,

మీకెంత కూలీ ఇస్తున్నారని అడిగితే – రోజుకి రూ.15లు ఇస్తున్నారని వాళ్లు సమాధానం చెప్పారు. ఇంత తక్కువా! అని కెసిఆర్ గారు ఆశ్చర్యపడి పెంచమని అడగలేదా? అని అన్నారు. అప్పుడు ఆ మహిళలు ఏమన్నారంటే – దీంతో ఏదో ఒక విధంగా ఇప్పుడు బతుకుతున్నాం, ఒక వేళ కూలీ పెంచమని మేము అడిగితే మా రైతు వ్యవసాయం బంద్ చేస్తే ఎలా బతుకుతాం సార్, అందుకే పెంచమని మా రైతుని అడగడం లేదన్నారు. అధ్యక్షా, ప్రపంచంలో ఎక్కడైనా రైతు వ్యతిరేక, రైతు కూలీ ఉద్యమాలు జరిగాయి కానీ రైతు మీద సానుభూతి చూపించిన పరిస్థితి ఎక్కడా ఉండదు, అది బహుశా ఒక్క తెలంగాణాలోనే జరిగింది. నాకళ్లతో చూశాను సార్ స్వీయ అనుభవంతో చెబుతున్నాను. ఈ వ్యవసాయం మూస పద్ధతిలో ఉండకుండా ఆధునిక పద్ధతులు వ్యవసాయ రంగంలో పాటించాలనే ఆలోచనతో ఈ బడ్జెటులో ప్రభుత్వం రూ.8432కోట్లు కేటాయించినందుకు సభంతా మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేయవలసిన అవసరం ఉంది.

ఈరోజు నల్గొండ ఘోష ఎవరికి చెప్పాలి అధ్యక్షా ! లోకమంతా చెప్పాం, నిజానికి నల్గొండ జిల్లా ఘోష ఒకరోజు ఒడిసేది కాదు. నాగార్జున సాగర్ నుంచి పొరుగు రాష్ట్రం వాళ్లు దొంగతనంగా నీళ్లు తీసుకపోతుంటే కెసిఆర్ గారు స్వయంగా ఉద్యమ నాయకుడిగా అనేక సందర్భాలలో ధర్నా చేశారు. పాద యాత్రల రూపేణ కోదాడ నుంచి హాలియా వరకు కెసిఆర్ గారు అనేక సందర్భాలలో స్వయంగా ఉద్యమాలు చేశారు. మహబూబ్‌నగర్ మరియు నల్గొండ జిల్లాలలోని పరిస్థితిని అధిగమించడానికి ఈబడ్జెటులో దాదాపు రూ.8500కోట్లు కేటాయించారంటే ఈ ప్రభుత్వం సాగునీటి రంగానికి ఎంత ప్రయారిటీ, ప్రాముఖ్యతని ఇస్తోందనే విషయం మనకి అర్థమవుతోంది. నక్కలగండి ప్రాజెక్టు ద్వారా నల్గొండ జిల్లాని సస్యశ్యామలం చేయాలని అనేక సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీలు , అన్ని ప్రజా సంఘాలు ఉద్యమాలు చేస్తే ఏఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదు. నల్గొండ జిల్లా ప్రజలు కాళ్లు వంకర, చేతులు వంకరతో అలాగే బతుకుతారని పూర్తిగా నల్గొండ జిల్లాని మరచిపోయారు, డెలిట్ చేశారు,ఎవ్వరూ పట్టించుకోలేదు. ఈప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో 3.40లక్షల ఎకరాలకు నీరివ్వడానికి నక్కలగండి ప్రాజెక్టుని ప్రతిపాదించినందుకు ఆ రెండు జిల్లాల పక్షాన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నిన్న మిత్రులు, పెద్దలు రంగారెడ్డి గారు మాట్లాడుతూ, చాలా విచిత్రంగా మిషన్ కాకతీయని కూడా విమర్శించే పరిస్థితికి వచ్చారు. మిషన్ కాకతీయని చూసి మొత్తం తెలంగాణ ప్రజానీకం సంతోషపడుతోంది. మిషన్ కాకతీయ ద్వారా మేము పోగుట్టుకున్న చెరువులను తిరిగి తెచ్చుకుంటామనే విశ్వాసం ఈరోజు ప్రజలలో కనిపిస్తోంది. కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు మాత్రం ప్రాణహిత-చేవెళ్లనుంచి నీళ్లు నింపాలని మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వ విధానం ఏమిటో మిషన్ కాకతీయ ద్వారా అర్థమవుతోంది. ఇప్పటికే నష్టపోయిన తెలంగాణ ప్రాంత రైతాంగాన్ని కాపాడాలనే ఆలోచనతో ఈసంవత్సరం 3500 చెరువులను చేపట్టామంటే తప్పకుండా ఇది వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసే బడ్జెటనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. చాలా విచిత్రమైన విషయం, అసలు ఏమీ చేయకముందే, ఏమీ జరగకముందే, అసలు టెండర్లే పిలవలేదు, ఎస్టిమేషన్స్ కాలేదు కానీ మిషన్ కాకతీయలో అక్రమాలు జరిగాయని అంటున్నారు. చాలా ఆశ్చర్యకరమైన విషయం అధ్యక్షా. అసలు టెండరే కానప్పుడు అక్రమాలు ఎక్కడ జరుగుతాయి? కేవలం ఫ్యాషన్ కోసం విమర్శించినట్లుగా కనబడుతోందే తప్ప మరొకటి కాదు. ఈరోజు ప్రభుత్వం చిత్తశుద్ధితో 475 చెరువులకు టెండర్లును పిలవడం, ఆ పిలిచిన టెండర్లలో భాగంగా మొన్నటికి మొన్న మా ముఖ్యమంత్రిగారు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో, తాను ఈ సమాజానికి ఒక గొప్ప దిక్సూచిగా ఉండాలనే ఉద్దేశ్యంతో తనే తట్ట మోసి చెరువుల పునరుద్ధరణకి శ్రీకారం చుట్టడం

జరిగింది. 14సంవత్సరాల ఉద్యమ సందర్భంలో గ్రామ గ్రామాన తిరిగిన మా ముఖ్యమంత్రిగారు ఒక ఉద్యమ నాయకుడిగా, ఒక సామాజిక కార్యకర్తగా ఎన్నో అంశాలను గుర్తించారు. కళ్ల ముందు చెరువులన్నీ వెలవెలబోతుంటే, చెరువులను గత పాలకులు పట్టించుకోకపోతే, ఈరోజు చెరువుల పునరుద్ధరణ కోసం నడుం బిగించి, రాబోవు ఐదు సంవత్సరాలలో దాదాపు 46వేల చెరువులను పునరుద్ధరించాలనే సంకల్పంతో ముందుకు పోతుంటే దాన్ని కూడా విమర్శిస్తున్నారు. మిషన్ కాకతీయలో భాగంగా ఈ సంవత్సరం రూ.2083కోట్లు కెసిఆర్ గారి నేతృత్వంలో రాజేందర్‌గారు బడ్జెట్‌లో కేటాయించినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇక రహదారుల గురించి మాట్లాడితే రామాయణమంత ఉంటుంది. చాలా బాధాకరమైన విషయం. తెలంగాణాలో టోల్ కట్టే రోడ్లు తప్ప ఏఒక్క చోట కూడా డబుల్ రోడ్లు కనిపించవు. రోజూ యాక్సిడెంట్లలో చనిపోతున్న సందర్భాలు కనిపిస్తాయి. రక్తసిక్తమైన రోడ్లు అని రోజూ పత్రికలలో కనిపిస్తుంది. కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత, మా ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో రాజేందర్ గారు రోడ్ల అభివృద్ధి కోసం రూ.2420కోట్లు కేటాయించడమంటే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో చాలా స్పష్టంగా అర్థమవుతుంది. ఈ సందర్భంగా ఒక ఉదాహరణ చెబుతాను. మా ఊరు నల్గొండ జిల్లా, సంస్థాన్ నారాయణపూర్. అది మునుగోడు నియోజకవర్గంలో ఉంటుంది. నేషనల్ హైవేమీద ఉన్న చౌటుప్పల్ నుంచి మా ఊరు 11కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆరు కిలోమీటర్లు డబుల్ రోడ్డు అయింది. ఇంకా ఐదారు కిలోమీటర్లు డబుల్ రోడ్డు కావాల్సి ఉండె. ఒక రోజు మాప్రాంతానికి చెందిన పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆనాడు సభలో టిఆర్‌యస్‌యల్‌పి లీడర్‌గా ఉన్న రాజేందర్‌గారిని కలిసి, వారితో అందరమూ వెళ్లి పంచాయతీరాజ్‌మంత్రిగా ఉన్న జానారెడ్డి గారిని కలిశాము. క్షమించాలి, ఈ సభలో లేని వ్యక్తి పేరు తీసుకున్నందుకు. జానారెడ్డిగారి దగ్గరికివెళ్లి – సార్, అక్కడ రోజూ యాక్సిడెంట్లు జరుగుతున్నాయి, రోజూ ఒకరు చనిపోతున్నారు ఈ యాక్సిడెంట్లలో, అది ఆర్ అండ్ బి రోడ్డు అయినప్పటికీ మీరు పంచాయతీరాజ్ మినిష్టర్‌గా ఉన్నారు కాబట్టి మీ సహకారంతో ఈ రోడ్లను బాగు చేసే పరిస్థితి ఉందంటే – ఆయన చాలా ఆశ్చర్యకరమైన మాట అన్నారు. జానారెడ్డిగారు అన్న మాట ఏంటంటే – తెలంగాణ వచ్చినపుడు మీ రోడ్డు వస్తుందయ్యా – ఇది ఆయన ఆన్ రికార్డు అన్న మాట . అంటే తెలంగాణ రావడం ఎంత కష్టమో, మీ ఆరు కిలోమీటర్ల రోడ్డు రావడం కూడా అంతే కష్టమన్నారు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: తెలంగాణ రాదని జానారెడ్డిగారు అన్నట్లుగా ఇంప్రెషన్ ఇస్తున్నారు ప్రభాకర్‌గారు. వారు ఆవిధంగా ఏ context లో అన్నారో గానీ... గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుగారే on record చెప్పారు కదా, but for Smt. Sonia Gandhi, తెలంగాణ సాధ్యమయిందని. కాబట్టి ఆవిధంగా జానారెడ్డి మాట్లాడినట్లు ఆపాదించడం తగదు.

శ్రీ కర్నె ప్రభాకర్: నేను ఒకవ్యక్తిని తక్కువ చేయడానికి మాట్లాడడం లేదు. తెలంగాణ రాకముందు, తెలంగాణ పల్లెల్లో రోడ్ల పరిస్థితి గుర్తు చేస్తూ నా స్వీయ అనుభవాన్ని చెప్పాను. రాజేందర్‌గారు యల్‌పి లీడరుగా ఉన్నపుడు వారిని తీసుకొని జానారెడ్డి గారి దగ్గరికి వెళ్లాను. జానారెడ్డిగారు sarcasticగా అన్నారని నేను చెప్పడం లేదు. పంచాయతీరాజ్ మినిష్టర్‌గా ఉండి కూడా ఆయన నిస్సహాయత వెలిబుచ్చారనే విషయాన్ని మాత్రమే చెప్పదలుచుకున్నాను. అది ఆర్ అండ్ బి రోడ్డు కావచ్చు, మీరు జిల్లా మంత్రిగా ఉన్నారు కదా, రోజూ యాక్సిడెంట్లు జరుగుతున్నాయి, మా కళ్ల ముందే చనిపోతున్నారు, ఆదుకోండని అడిగాం. గతంలో జరిగిన సంఘటన గురించి చెప్పాను, ఒక రోడ్డుకోసం ఎన్ని కష్టాలు పడ్డామో చెప్పడానికి

మాత్రమే ప్రయత్నం చేశాను, ఒకరిని తక్కువ చేసి మాట్లాడడం నా ఉద్దేశ్యం కాదు.

ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే – నేను ఎమ్మెల్సీ అయిన తర్వాత ఇద్దరు ఆడపిల్లల్ని తీసుకుని ఒక ట్రైబల్ అమ్మాయి నాదగ్గరకి వచ్చింది. వచ్చి ఏమన్నదంటే – అన్నా, నాకు ఒక ఉద్యోగం కావాలని అడిగింది. నేను ఆశ్చర్యపోయాను. మీ భర్త లేడా అమ్మా అని అడిగితే – ఎక్కడి భర్తన్నా, 20రోజుల క్రితమే చనిపోయాడని చెప్పింది. ఎలా చనిపోయాడని అడిగితే – మేము టివియస్ మీద పోతున్నం, ఒక ఆటో వచ్చి గుద్దింది, ఆ ప్రమాదంలో నాభర్త చనిపోయాడన్నా అని చెబుతూ కన్నీటి పర్యంతమయింది ఆ ఆడబిడ్డ. రోడ్ల విస్తరణ జరగకపోవడం వల్ల, రోడ్లు సరిగా లేక రోజుకొకరు బలైపోతుంటే, ప్రజల ఇబ్బందులను చూసి, ఇది ప్రజల ప్రభుత్వం, ఇది ప్రజల సంక్షేమం కోరుకునే ప్రభుత్వం కాబట్టి రోడ్ల విస్తరణ కోసం, రోడ్ల అభివృద్ధి కోసం రూ.2421కోట్లు కేటాయించడం జరిగిందంటే, తప్పకుండా ఇది ప్రజలకు సంబంధించిన బడ్జెట్, ఇది ప్రజల బాగోగులు చూసే ప్రభుత్వమని స్పష్టంగా అర్థమవుతోంది.

ఈరోజు మనం వాటర్‌గ్రిడ్ పనుల గురించి మాట్లాడుకోవాలి. ప్రపంచంలో నీటిలో అతి ఎక్కువ పిపియం ఉన్న ప్రాంతం ఏదైనా ఉందంటే అది నల్గొండ జిల్లా మాత్రమే. నల్గొండ జిల్లాలో నీటిలో ఫ్లోరైడ్ 15శాతం దాటిపోతోంది. 15శాతం దాటితే అది విషం. మా ప్రాంతంలో చూస్తే మీరంతా ఆశ్చర్యపోతారు. ''ఈ బావిలో నీళ్లు తాగడానికి పనికి రావు'' అని బోర్డులు రాసిపెట్టి ఉంటాయి. ఈనాటి ముఖ్యమంత్రి ఆనాడు తెలంగాణ ఉద్యమకారుడిగా, ఒక సామాజిక కార్యకర్తగా గ్రామాలలో పర్యటిస్తున్న సందర్భంలో మా నల్గొండ జిల్లాలోని 59మండలాలలో తిరిగారు. దాదాపు ఎనిమిది రోజులు యాత్ర చేస్తూ మాజిల్లా పరిస్థితిని కళ్ల ముందు చూశారు. జిల్లాలోని పరిస్థితిని చూసి, అనేక సందర్భాలలో ప్రసంగాలు చేస్తున్నపుడు కంటతడి పెట్టారు నేటి ముఖ్యమంత్రి గారు. మాప్రాంతానికి చెందిన అనేక మంది నాయకులు గత ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రుల ముందు ఈ విషయం గురించి నిరసనలు వ్యక్తం చేశారు. అంగవైకల్యం గల అంశుస్వామి, తిరుపతమ్మ అనే అమ్మాయిని తీసుకొని పోయి వాళ్ల ముందు నిరసనలను వ్యక్తం చేశారు. అటువంటి పరిస్థితులున్న తెలంగాణాలో ఇంటింటికీ రక్షిత మంచినీటి కోసం నల్లా కనెక్షన్ రావాలని, నల్గొండ జిల్లాలో కూడా ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వాటర్ గ్రిడ్ పథకాన్ని ప్రవేశపెట్టిన ఈ ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈరోజు ప్రపంచంలో అన్ని సంపదలకన్నా మానవ సంపద గొప్పది. మానవ సంపదను తయారుచేసే ఆధునిక దేవాలయాలైన విద్యాలయాలను గత పాలకులు వ్యాపారమయం చేసి వాటిని ఏ నారాయణ సంస్థలకో, చైతన్య సంస్థలకో అప్పజెప్పిన పరిస్థితి ఉంది. పేద, పెద్ద అనే భేదం లేకుండా కెజి టు పీజీ క్రింద అందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో, వారందరినీ అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో, విద్య బాగుపడాలని, పాఠశాలల అభివృద్ధి కోసం ఈ బడ్జెటులో రూ.11216కోట్లు విద్యావ్యవస్థకి కేటాయించినందుకు ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అడవుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న గొప్ప నిర్ణయాలను చూసి తప్పకుండా ఎవరైనా అభినందించి ఉంటారు. రాచకొండ గుట్టలను ఆనుకునే మాప్రాంతం ఉంది. అక్కడ గతంలో చాలా చెట్లుండేవి, వర్షాకాలంలో రెండు, మూడు రోజులకు ఒకసారి తప్పకుండా వర్షాలు వచ్చేవి. గొప్ప అటవీ సంపద ఉండేది. ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతానికి వచ్చిన సందర్భంలో – ఇక్కడ గొప్పగా చెట్లు ఉండేవని చెప్పారు, చూడడానికి జానెడు చెట్టు కూడా లేదు, ఏమిటి పరిస్థితి అని అడిగారు. వారు మాట్లాడుతున్న సందర్భంలో నేను అక్కడ ఉన్నాను. అక్కడ ఉన్న అడవి అంతా హైదరాబాదుకి కలపగా మారింది, ఎడారిగా మారిన పరిస్థితి ఉంది. వర్షాలు లేని పరిస్థితి.

రాచకొండ గుట్టల పరిస్థితి కళ్ల ముందు కనిపిస్తున్న సందర్భంలో, తెలంగాణంతా పచ్చదనంతో ఉండాలనే ఏకైక లక్ష్యంతో, అడవుల పెంపకం, హరిత తెలంగాణ కోసం ఈ ప్రభుత్వం బడ్జెటులో రూ.325కోట్లు కేటాయించినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు ఉద్యమ నాయకునిగా ఉన్న సందర్భంలో, ఎన్నికల సందర్భంలో మాట్లాడుతూ చాలాసార్లు చెప్పారు, కరెంటు కష్టాలు ఈ తెలంగాణ ప్రాంతానికి తప్పవని, గత వారసత్వ సంపదగా చీకట్లో మగ్గిపోక తప్పదని 70 సభలలో చెప్పడం జరిగింది. ఈరోజు ఉత్పత్తి అవుతున్న కరెంటు 4320 మెగావాట్లయితే, 2018నాటికి 23675మెగావాట్లు లక్ష్యంగా పెట్టుకుని, దాన్ని సాధించి కనురెప్ప పాటు కూడా కరెంటు పోకుండా ఉండే పరిస్థితిని తీసుకొస్తామని ముఖ్యమంత్రిగారు పదేపదే చెప్పడం జరిగింది. దాంట్లో భాగంగా ఈ బడ్జెటులో రూ.7400కోట్లు కేటాయించినందుకు మన ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా అభినందనలు చెప్పని మనుష్యులుండరు. దీన్ని కూడా విమర్శిస్తే, ఇక అంతకంటె దుర్మార్గం మరొకటి ఉండదు.

అధ్యక్షా, ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఒక కుటుంబంలా ఉండవలసిన అవసరం వుంది. ఆవిధంగా ఉంటేనే 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా చేసే అవకాశం ఉంటుంది. నిర్మాణాత్మకమైన సలహాలు ఎవరిచ్చినా స్వీకరించవలసిన అవసరం ఉంది. మన ప్రభుత్వానికి, మన ముఖ్యమంత్రిగారికి, అదే విధంగా ఇంత గొప్ప బడ్జెటుని ప్రవేశపెట్టిన ఈటల రాజేందర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు మనస్ఫూర్తిగా నమస్కారాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇక్కడికి రావడం వల్ల ఈరోజు సభ నిండుగా ఉంది, చాలా సంతోషం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎనిమిది పథకాలకు కోత విధించడం వల్ల ongoing welfare activitiesకి చాలా ఇబ్బంది ఉంది. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కోరిక నెరవేరిన నేపథ్యం ఇది, కొత్త రాష్ట్రం వచ్చింది. మీరు అనుమతిస్తే, ఈ సభద్వారా ముఖ్యమంత్రి గారి సమక్షంలో కేంద్ర ప్రభుత్వానికి అప్పీల్ చేస్తూ ఒక రిజల్యూషన్ పాస్ చేసి పంపుదాం. ఎందుకంటే వెనుకబడిన ప్రాంతాల సహాయ నిధి పోయింది, జాతీయ ఈ-గవర్నెన్స్ కార్యక్రమం పోయింది, పోలీసు బలగాల ఆధునికీకరణ కార్యక్రమం పోయింది, రాజీవ్‌గాంధీ పంచాయతీ స్వయంశక్తీకరణ అభియాన్ పోయింది. ఇక్కడి నుంచి ఒక మెస్సేజ్ కేంద్రానికి పోవాలి. నిధుల కోత జరిగింది.

మ. 12.40

శ్రీ కె. చంద్రశేఖర రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మరియు శ్రీ పోట్ల నాగేశ్వర రావు గారు చాలా చక్కటి అంశాన్ని లేవనెత్తడం జరిగింది. తీర్మానాన్ని కూడా పాస్ చేయాలన్నారు. చాలా సంతోషిస్తున్నాను. కాని ఒక ప్రబలమైన మార్పు దేశంలో చోటు చేసుకున్నటువంటి సందర్భం. గతంలో ఆనాటి ఫైండింగ్ ఫాదర్స్ స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో, దేశంలో ఎలా ముందుకు పోవాలి, ఏ పద్ధతిలో జరగాలనే దానిని ఆలోచిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి పార్లమెంటరీ డెమోక్రటిక్ సిస్టమ్స్ అన్నీ స్టడీ చేసి ఒక ప్రణాళికా బద్ధంగా ముందుకు పోవాలి, ప్రణాళిక లేకుండా ఉండకూడదనే సదుద్దేశంతో శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారు Planning Commission of Indiaని తెచ్చారు. దాంతో ఈ దేశానికి ఒక గొప్ప ప్రారంభాన్ని ఇచ్చారు. అందులో ఎటువంటి సందేహం లేదు. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. సభ్యులందరికీ, ప్రతిపక్షనాయకులైన శ్రీ డి. శ్రీనివాస్ గారికి బాగా తెలుసు. శ్రీ పండిట్ నెహ్రూ గారు స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ఆనాడున్నటువంటి 542 సంస్థానాలు Indian Unionలో కలపడానికి Appeasing Methodలోకి పోయినారు. వాళ్లందరిని నొప్పించకుండా, ఇబ్బందులు లేకుండా, దేశంలో అంతర్యుద్ధాలు రాకుండా ఒక dignified పద్ధతుల్లో వారందరిని సంజాయించుకుంటూ

చివరికి రాజభరణాలు, రకరకాల పేర్లమీద రాజ్ ప్రముఖ్ అని, గవర్నర్ పదవులు, కేంద్రంలో మంత్రి పదవులు, పార్లమెంట్ సభ్యులుగా, కొందరికి రాష్ట్రాలల్లో పదవులు కూడా ఇచ్చినారు. అది స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో అది కరెక్ట్ అక్కడికి సరిపోయింది. తదనంతరం స్వయాన వారి కూతురు శ్రీమతి ఇందిరా గాంధీ గారు రాజభరణాలు రద్దు చేసినారు. ఆరోజు శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు వారిని కలిపి దేశాన్ని యునైట్ చేయడం అక్కడికి అది చాలా గొప్ప. దేశమంతా, ప్రపంచమంతా దానిని స్వాగతించింది.

శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధానమంత్రి అయ్యే నాటికి దేశంలో ఉన్నటువంటి పరిణామాలను చూసుకొని వారు రాజభరణాలు రద్దు చేస్తే శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయ్ గారు కూడా పార్లమెంటులో శ్రీమతి ఇందిరా గాంధీ మహాకాళి, భద్రకాళి అని పొగిడారు. అంత గొప్ప పొగడ్త కూడా వారికి వచ్చింది. తండ్రిగారు పెట్టినదానిని పెట్టినప్పుడు సమంజసం, ఆయన కూతురే మళ్లీ దేశ ప్రధానిగా తీసేసినప్పుడు ఆరోజుకు అదే సమంజసం. ఇట్లాంటి పరిణామాల నేపథ్యంలో దేశ పురోగమనం దాదాపు ఆరున్నర దశాబ్దాలు కొనసాగిన సందర్భంలో ప్రస్తుతం ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం Planning Commission of Indiaను రద్దు చేసి 'నీతి ఆయోగ్' అనే సంస్థను తీసుకువచ్చినటువంటి సందర్భం మనందరికీ తెలుసు. ఆ transitionలో, ఆ చర్చల్లో ప్రధాన మంత్రి గారు ముందుగా దేశంలోని ముఖ్యమంత్రులందరిని సమావేశపరిచినారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చాలా సుదీర్ఘమైనటువంటి చర్చలు జరిగినాయి. జరిగిన తరువాత 99శాతం ముఖ్యమంత్రులందరు కూడా ఈరోజు ఉన్నటువంటి పరిస్థితుల్లో మార్చాల్సిందే అని అడిగారు. ఎందుకు అడిగారంటే, దానిలో ఒక కిటుకు ఉంది. చాలా ప్రధానమైన అంశం కాబట్టి సభ్యులకు తెలియజేసే బాధ్యతగా భావించి నేను తెలియజేస్తున్నాను. బయట చాలామందికి ఈవిషయాలు తెలువవు. ఒక ప్రబలమైన మార్పు జరుగుతున్నప్పుడు ఇది దేనిమీద ఆధారపడి జరుగుతుంది, ఎందుకు జరుగుతుందనే లోతుపాతులు ఇంకా కూడా బయటి ప్రపంచానికి రాలేదు. రాబోయే రోజుల్లో విస్తృతమైన చర్చ జరుగుతుంది. మార్చాలంటే, గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం 122 పథకాలు Centrally Sponsored Schemes(CSS), పెట్టారు. దానితో రెండు Anomalies వచ్చాయి. రెండు anomalies ఏమంటే, ఒకటి విద్యా విభాగం, మరొకటి ఆరోగ్య విభాగం ఉంది. విద్యావిభాగంలో కస్తూరీబా గాంధీ బాలికల పాఠశాల, నవోదయ పాఠశాల, కేంద్రీయ పాఠశాల, సర్వశిక్ష అభియాన్ పేరుతో, శ్రీ రాజీవ్ గాంధీ పేరుమీద కొన్ని వచ్చాయి. అట్లానే adult education మీద ఒక ప్రోగ్రాం ఉంది.

ఆరోగ్య విభాగం క్రింద Rural Health Scheme అని, మరోటని, మరోటని మరో పది రకాల పథకాలు వచ్చాయి. చాలామంది నివ్వెరబోయే విషయం ఏమంటే, హైదరాబాద్‌లో నేను బాధ్యతలు స్వీకరించిన తరువాత దాదాపు 30 నుండి 35వరకు భవనాలను చూడడం జరిగింది. వాటిని ఎందుకు నిర్మించారని నేను అడిగాను. కేంద్ర నిధులు కదా సార్ వినియోగించుకొని కట్టాలి కదా కట్టినాము అన్నారు. అది under used ఉన్నా ఫరవాలేదు కాని Unused ఉంది. అసలు వాడిన వారే లేరు. తమరి గ్రామం ప్రక్కనే Agricultural Universityలో తమరికి తెలుసు. ఆ కొండమీద భయంకరమైన భవనాన్ని నిర్మించారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో ఒకరోజు బడ్జెట్‌పై చర్చించుకోడానికి ఎక్కడైనా separate place కొద్దిగా access లేనటువంటి స్థలాన్ని చూడమని నేను చెబితే అధికారులు నన్ను అక్కడికి తీసుకుపోయారు. ఇది ఏం బిల్డింగని నేనడిగితే, ఎం లేదు సార్, ఇది వట్టిగనే ఉందని చెప్పారు. తమరికి ఆ భవనం తెలుసు, దానిని రోజు చూస్తుంటారు. అట్లా ఒక 30 నుండి 35 భవనాలున్నాయి. ఇవి వాడకం కూడా లేదు. కేంద్రం నిధులిస్తుంది కాబట్టి,

ఉపయోగించుకోకపోతే రాష్ట్రాలు సన్నాసి అవుతుంది కాబట్టి, తప్పని పరిస్థితుల్లో కడుతున్నారు.

గతంలో ఉన్నటువంటి కేంద్ర పథకాలలో 70శాతం మేము పెడతాం, 30శాతం మీరు పెట్టండని లేదు 30శాతం మేము పెడతాం, 70శాతం మీరు పెట్టండని అని చెబుతారు. అప్పుడు ఏమైతదంటే, అవసరమున్నా లేకున్నా కేంద్రం ఇచ్చేటువంటి నిధులను వాడుకోవాలి అనే ఆత్రుతలో రాష్ట్ర ఖజానా నుండి కూడా తప్పనిసరిగా విధిలేకుండా టైఅప్ చేయాలి. అంటే, In a way, the Government of India and the Planning Commission of India were laying the hands of State exchequer also by not giving freedom and autonomy to the State. ఇంకొక అనామలి ఏమిటంటే, ప్రజాస్వామ్యంలో ఉండగూడనటువంటి విషయం. ఆరోజు నీతి ఆయోగ్ రావడానికి ముందు జరిపిన చర్చలలో ఆర్థిక నిపుణులు గాని, ఫిలాసఫర్స్ గాని, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు గాని, అందరు అభిప్రాయపడ్డది ఏమంటే, రాష్ట్రాలకు untiring funds ఇవ్వాలి. నిబంధనలు లేని నిధులివ్వాలి. మీరు తెలంగాణ రాష్ట్రానికి ఒక రూపాయి ఇస్తరు, fine పది రూపాయలు విద్యకోసం ఖర్చు పెట్టండని చెప్పండి. మేము పెట్టకపోతే తప్పు పట్టండి. ఇరవై రూపాయలు ఆరోగ్యం కోసం పెట్టండని చెప్పండి. పెట్టకపోతే రెవ్యూ చేయండి. కేరళ ముఖ్యమంత్రి గారైన ఉమెన్ చాందీ గారు ఒక ఆసక్తికరమైన ముచ్చట చెప్పారు. నా రాష్ట్రంలో ఇప్పుడు 100శాతం లిటరేట్ ఉంది. మరి మీరు adult education క్రింద నిధులు పెట్టారు. వాడుకోకపోతే ఎట్లా, నేను కూడా అబద్ధం చెప్పి నాదగ్గర కూడా కొంతమంది illiterates ఉన్నారని కాకి లెక్కలు చూపించి ఆ నిధులు తీసుకోవాలి. ఈ తప్పులు మీరెందుకు చేపిస్తున్నారు, వద్దు అని చెప్పారు.

వీటన్నింటిని సమీక్షించనటువంటి కొత్త కేంద్ర ప్రభుత్వం ఏదైతే ఉందో ఆ 122 పథకాలను కుదించి నీతి ఆయోగ్ రావడానికన్న ముందే 66 పథకాల క్రిందకు మార్చారు. ఆ తరువాత నీతి ఆయోగ్ వచ్చింది. నీతి ఆయోగ్‌లో ఇప్పుడు ఉన్నటువంటి ఒక మంచి సదుపాయం ఏమంటే, గతంలో Planning Commission of India monopoly ఎక్కువ అయిపోయి ముఖ్యమంత్రులు ప్లానింగ్ కమీషన్ కార్యాలయానికి వెళితే వారిని బిచ్చగాళ్ల లాగా చూసేవారు. రాష్ట్రాలంటే చాలా చిన్నచూపు ఉండేది. కానీ, ఈరోజు వచ్చినటువంటి మార్పు, అలాగే నీతి ఆయోగ్‌కి, ప్లానింగ్ కమీషన్‌కి ఉన్నటువంటి తేడా(transition) ఏమంటే, నీతి ఆయోగ్‌లో భారతదేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్ర ముఖ్యమంత్రులందరూ కూడా సభ్యులు. అందులో ఉండేటువంటి సబ్ కమిటీల్లో కూడా సభ్యులు. నేను కూడా ఒక సబ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నానని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, నేను సభ్యుడిగా ఉన్నట్లుగా నీతి ఆయోగ్ నుండి నాకు నిన్ననే లేఖ వచ్చింది. ఇట్లా టాస్క్ ఫోర్స్ లాగా కమిటీలు వేసి ముఖ్యమంత్రులే పాత్ర వహించి, ముఖ్యమంత్రులు ఇచ్చినటువంటి సూచన మేరకే దేశాన్ని ముందుకు తీసుకుపోవాలి అనే మాటలో ఇదంతా వచ్చింది. ఈ సందర్భంలో మిత్రులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు గానీ, ఇతర మిత్రులు గమనించాల్సింది ఏమంటే, untiring funds ఇచ్చేది గానీ, Centrally Sponsored Schemes(CSS) పథకాలను తగ్గించుకోవడం కావచ్చు, ఆ పరిణామ క్రమంలో కేంద్రం నుండి రాష్ట్రాలకు devolution పెంచారు. గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సంవత్సరం రూ.1,78,000కోట్లు వరకు పెంచడం జరిగింది. Central Devolution పెంచిన దానిలో మన రాష్ట్రానికి కూడా రూ.3000కోట్లు వచ్చాయి.

That is free money, at your will మనందరం కలసి ఏ నిర్ణయం చేస్తే, ఆ బడ్జెట్ పాస్ అవుతుంది. దాంతోపాటు మళ్లీ ఢిల్లీకి వెళ్లడం జరుగుతుంది. FRBM ఏదైతే ఋణ పరిమితి ఉంటుందో దాన్ని కూడా మనకు పెంచారు. దానిమీద కూడా రూ.3500కోట్లు అదనంగా అప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వంగా ఈరోజు మనకు రూ.6000కోట్ల నుండి రూ.6500కోట్లు

at our will, at our choice and at our interest ఖర్చు పెట్టుకునేటువంటి వెసులుబాటు వచ్చింది. కేంద్రం రద్దు చేసిందని పూర్తి స్థాయిలో చెప్పడానికి లేదు. రాష్ట్రాలే కోరాయి. దీనిమీద గౌరవ సభ్యులకు నా ప్రార్థన ఏమంటే, కేంద్ర ప్రభుత్వంతోని వ్యవహారం చేసేటప్పుడు మనం కటువుగా విమర్శించినట్లు కాకుండా కేంద్రం అవలంభించే విధానంలో ఎక్కడెక్కడ మనకు ఇబ్బందికర పరిస్థితి ఉందో తప్పకుండా దానిని ఎత్తి చూపాల్సిన బాధ్యత రాష్ట్రశాసనసభ ప్రతినిధులుగా, శాసన మండలి ప్రతినిధులుగా, రాష్ట్ర ప్రజాప్రతినిధులుగా గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చేసిన ప్రస్తావన వంద శాతం కరెక్ట్.

రెండు, మూడు రోజుల్లోనే శాసనసభ, శాసన మండలి సభ్యులతోని శాసనసభ ఆవరణలోనే, అవసరమనుకుంటే శాసన మండలి ఆవరణలోనే హౌజ్ లేని సమయంలో ఇదే హాలులో గాని, ప్రక్కన ఎక్కడైనా గాని, ఒక కంబైన్డ్ సమావేశం ఏర్పాటు చేసుకుందాం. దానికి ఆర్థిక నిపుణులను, ఆర్థికశాఖ కార్యదర్శిని, రాష్ట్రముఖ్య కార్యదర్శిని రిపోర్టు తీసుకొని రమ్మని, మనందరికి సర్క్యులేట్ చేయించి మనందరం కూర్చొని ఏ, ఏ విభాగాల్లో ఏ, ఏ పథకాలు లోపభూయిష్టంగా ఉంది, ఎక్కడ మనం ప్రొటెస్ట్ చేయాల్సిన అవసరముంది, ఏది మనం నొక్కి చెప్పాల్సిన అవసరం ఉంది, ఏది రాబట్టుకోవాల్సిన అవసరముందని మనం చర్చించి ఆపైన సభా సమావేశాలు ముగియకముందే ఖచ్చితంగా తీర్మానం పెడదాం. మన హక్కుల కోసం మనం పోరాడాల్సిందే. శ్రీ పొంగులేటి సుధాకర్ లేవనెత్తినటువంటి అంశాన్ని నేను స్వాగతిస్తున్నాను. వంద శాతం మన ప్రజల తరఫున మనం నిలవాల్సిన బాధ్యత మనపైన ఉంటుంది. కాబట్టి కొట్లాడుదాం, పోరాడుదాం. ఈ సభలోనూ, ఆ సభలోనూ ఇది ఏకగ్రీవ తీర్మానం చేయాల్సిన అవసరం ఉంటుంది. దీనిలో difference of opinion ఉండడానికి వీలు లేదు. కాబట్టి వారు ప్రతిపాదించిన అంశాన్ని స్వాగతిస్తూ ఒక రెండు, మూడు రోజుల సమయంలో సమావేశం పెట్టుకొని కూలంకషంగా చర్చించుకొని అందులోని పాయింట్స్ పెట్టుకొని వాటిని తీర్మానాల రూపంలో రెండు సభల్లో చేద్దాం. కేంద్రానికి పంపిద్దాం. అవసరమైతే All party delegation ఢిల్లీకి కూడా పోదాం. నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ గారిని, ప్రధాన మంత్రి గారిని, దేశ ఆర్థిక మంత్రి గారిని కలుద్దాం. All party delegation కూడా నేనే లీడ్ చేస్తాను. అందరం కలిసి మన హక్కులు సాధించుకోడానికి ప్రయత్నం చేద్దాం.

శ్రీ డి.శ్రీనివాస్ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, వాస్తవంగా అయితే నేను మాట్లాడే ప్రోగ్రాం లేకుండే. మా డెప్యూటీ లీడర్లు ముగ్గురు మాట్లాడతారని అనుకున్నాను. అనుకోకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చారు. కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకురావాలనే భావనతో నేను మాట్లాడుతున్నాను.

టిఆర్ఎస్ ప్రభుత్వం రావడానికి కేవలం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమే కారణం. ఎందుకంటే అదివరకు ఉన్నటువంటి ప్రభుత్వం కాదిది. వారి performance ను చూసి ఓట్లు వేసింది కాదిది. తెలంగాణ కోసం పోరాటం చేయడంలో శ్రీ కె. చంద్రశేఖర రావు గారు ముఖ్యపాత్ర పోషించినప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ కూడా అనుకూలంగా ఉంది. స్వయాన శ్రీమతి సోనియా గాంధీ గారే వారి శ్రద్ధతో, వారికున్న సానుభూతితో యువకుల యొక్క ఆత్మహత్యలతో చలించిపోయి ఆమె తెలంగాణ రాష్ట్రం ఇస్తున్న మాట శ్రీ కె.చంద్రశేఖర రావు గారికి కూడా చెప్పారు. ఆ రకంగా జరిగింది గనుక, It is a compilation. Whatever it is, ప్రజలు టిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించారు. మీరు ప్రభుత్వంలోకి వచ్చారు, సంతోషం. దానిలో విభేదించేది ఏమి లేదు. అంతిమంగా ప్రజల తీర్పు, తీర్పే. అయితే కాంగ్రెస్ పార్టీ ఏదో పొరపాటు చేసిందని గానీ, తప్పులు

చేసిందనే భావనతో మమ్మల్ని ఇంటికి పంపలేదు. బ్రహ్మాండమైన సంక్షేమ పథకాలు పెట్టినప్పటికీ కూడా, రెండు పర్యాయాలు ప్రజలు గెలిపించినప్పటికీ కూడా, మూడవసారి టీఆర్ఎస్ పార్టీకి ఖచ్చితంగా పట్టం కట్టాల్సిందే అనే నిర్ణయంతో ప్రజలు ఓట్లు ఇచ్చినారు. దానికి సంతోషం. తెలంగాణ రాష్ట్రాన్ని బ్రహ్మాండమైన అభివృద్ధి పథంలో నడిపిస్తారనే విశ్వాసం మాకుంది. అయితే ఏ రకంగా ఏమేమి జరుగుతాయనేది, నేనొకటే కోరేది ప్రధానంగా దీనిలో ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా కావాల్సిన అభివృద్ధిని సాధించాలన్నా, మనం తీసుకున్న నిర్ణయాలు ఇంప్లిమెంట్ చేయాలన్నా, అంతో ఇంతో కేంద్ర ప్రభుత్వం యొక్క పాత్ర ఖచ్చితంగా ఉంటుంది. మాకెందుకో కేంద్ర ప్రభుత్వం రోల్ గురించి చాలా అనుమానస్పదంగా ఉంది.

State Re-Organization Actలో ఆనాడు యుపిఏ ప్రభుత్వం చాలా పకడ్బందీగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేకంగా తెలంగాణాకు ఒకవైపు రాయలసీమ జిల్లాలు కలపాలని వచ్చినా, ఇంకేదో వచ్చినా, ఇంకేదో వచ్చినా ఆనాడు కేవలం హైదరాబాద్ రాజధానితో కూడిన పది జిల్లాల తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ఇప్పుడు జరుగుతున్న పరిణామం చూస్తూ ఉంటే State Re-organization Act లో పొందుపరచిన చాలా అంశాలకు మన The attitude of the Government of India appears to be Luke-warm చూస్తే వారు పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. అదేరకంగా ఖమ్మం జిల్లాను తీసుకుంటే మండలాలను ట్రాన్స్‌ఫర్ చేయడం, మిగతా చాలా రకాల ఇబ్బందులు రావడం, ప్రజలందరు ఇబ్బందులు పడడం చూస్తున్నాము. ఈరోజు మీరు కొత్త బడ్జెట్ ఇచ్చారు. కొత్త బడ్జెట్‌లో ఒక మెన్షన్ కూడా చేయడం జరిగింది. కేంద్రం నుండి రావాల్సిన కొన్ని నిధులు రాకపోవడం వల్ల కొంత ఇబ్బంది అవుతుందనేది చూశాం. అదేమాట ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో కూడా పొందుపరచబడ్డది. ఈ రకంగా ఎందుకు జరుగుతుందనేది కొంత బాధాకరమైన విషయం. దానిపైన సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లు గట్టిగా స్పందించాల్సిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా అనుకూలంగా ఉన్నారు చాలా సంతోషం. మీరు మొన్న ప్రవేశ పెట్టినటువంటిది రెండవ బడ్జెట్. Result orientedగా బడ్జెట్ కనిపించడం లేదు. ఇవి, ఇవి మా టార్గెట్స్ దానిలో గత తొమ్మిది మాసాల్లో మేము చేసిన achievement ఇది. భవిష్యత్తులో ఈరకంగా పొదలచుకున్నాము అనే క్లారిటీతో ఈ ఫిగర్స్ ఏమీ లేవు. Ambitious Budget ఉంది. చేయాలన్న ఉద్దేశ్యం ఉంది. చేస్తారని మేము నమ్ముతున్నాము. చేయకపోతే మట్టుకు కొంత ఇబ్బంధికర పరిస్థితి వస్తుంది గనుక తప్పకుండా చేయాలని కోరుతున్నాను.

ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ గురించి గాని, మైనారిటీల గురించి గాని పెద్దపీట వేశారు. చాలా సంతోషం. కానీ, అతి ఎక్కువగా పాపులేషన్ ఉన్నటువంటి బిసిలను neglect చేసినట్లుగా కనిపిస్తోంది. దానిపైన పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే దాదాపు 120పైనున్నటువంటి కులాలు. వృత్తిపరంగా జీవనాధారపై ఆధారపడి ఉన్నటువంటి కులాలు.

అదేరకంగా తెలంగాణ ఉద్యమంలో చాలా ప్రముఖమైన పాత్ర పోషించింది విద్యార్థులు, యువకులు. వారు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఉద్యోగాల కొరకు వారు ఎంత తాపత్రయపడుతున్నారో గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలుసు. ఆ తాపత్రయం ఆయనకు లేదని నేను అనడం లేదు. కాని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సుమారుగా సంవత్సరం కావస్తున్నది. మరి మనం వారికి ఏమి చెయ్యాలి? వారు త్యాగాలు, పోరాటాలు చేశారు. వారికి వయసు పైబడి పోతుంది. ఇటువంటి పరిస్థితుల్లో వారిని ప్రత్యేకంగా అవసరమని అనుకుంటే age relaxation కూడా ఇచ్చి వారికి ఎంప్లాయ్‌మెంట్ అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. వారు ఏమంటున్నారు, నేరుగా వారు ఉద్యోగం ఇవ్వమని

అనడం లేదు. కాంపిటేటీవ్ పరీక్షల్లో మా ప్రయత్నం మేము చేసుకునే అవకాశాన్ని ఇవ్వమని అడుగుతున్నారు. కనుక ఆ రకంగా చేయాల్సిన అవసరం ఉందనే మాట నేను మనవి చేస్తున్నాను.

ఇరిగేషన్ ప్రాజెక్టులో కాకతీయ మిషన్ అని పెట్టారు. It is a good thing. We do appreciate it. ఎందుకుంటే, చెరువులు పాడుపడిపోయాయి. కాన్సంట్రేషన్ తగ్గిన మాట వాస్తవం. వాటి పూడికలు తీసుకోవాలనేది 2004లో వాళ్లా చట్టం వచ్చినప్పుడు NREGS పథకం వచ్చినప్పుడు, NREGS పథకం ద్వారా కొంత ప్రయత్నం జరిగింది. కానీ, అది సరిపోలేదు. దానిలో కొన్ని ఇబ్బందులండే. కానీ, ఇప్పుడు ప్రత్యేకంగా ఏదైతే తీసుకుంటున్నారో ఇవి జరిగినట్లయితే బాగుంటుంది. అయితే ఎన్నో ప్రాజెక్టులు మన రాష్ట్రంలో చివరి దశకు వచ్చాయి. కొన్ని 50, 60శాతం పూర్తయ్యాయి. వాటిని పూర్తి చేసుకొని వాటితోపాటు ఈ చెరువులని పునరుద్ధరించే కార్యక్రమం చేస్తే బాగుంటుందనే మాట మనవి చేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా దృఢంగా వచ్చే సంవత్సరానికల్లా విద్యుత్ చాలా మెరుగుపడుతుందని. రానున్న మూడు సంవత్సరాల్లో అసలు విద్యుత్ కొరత ఉండనే ఉండదనే విషయాన్ని తెలియజేస్తున్నారు. It is a past story అనేది చెబుతున్నారు. వీటన్నింటికి కూడా ఏరకంగా ముందుకు పోతున్నారో దానిమీద దయచేసి ఒక క్లారిటీతో గౌరవ ముఖ్యమంత్రి గారు చెబితే బాగుంటుందనే మాట మనవి చేస్తున్నాను.

అదేరకంగా హైకోర్టు విభజన విషయం నాకు అర్థం కావడం లేదు. ఈ రాష్ట్రంలో ఎందుకు ఇలా జరుగుతోంది. లాయర్లు strike చేస్తూనే ఉన్నారు. కేసులు ఎక్కడా ముందుకు పోవడం లేదు. నాకు తెలిసి ఇదివరకు కూడా రెండు రిజల్యూషన్స్ పంపించాము. అవసరమని అనుకుంటే మరోసారి రిజల్యూషన్ పంపించి, ఇది కేవలం deliberate negligenceగా కనబడుతోంది. ఆరోజుల్లో సమైక్యాంధ్రాలో ఉన్ననాడు తెలంగాణ ప్రాంతం deliberate negligenceకి ఏవిధంగానైతే గురైందో, ఇప్పుడు తెలంగాణ ప్రాంతం కూడా ఆరకంగా గురవుతుందనేది కనిపిస్తోంది. మరి దానిని ఎవరు ప్రభావితం చేస్తున్నారు. ఎవరి ప్రభావితంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోందో నాకైతే అర్థం కావడం లేదు. తెలంగాణ నాయకులు, తెలంగాణ రాజకీయ పార్టీలు, తెలంగాణ ప్రజలు ఏమాత్రం తక్కువ కాదనే మాట రుజువు చేసుకోవాల్సిన అవసరముందనే మాటను నేను మనవి చేస్తున్నాను.

మ. 1.00

నిన్ననే గౌరవ పంచాయతి రాజ్ మంత్రిగారు లోకల్ బాడీస్ ప్రజాప్రతినిధుల జీత భత్యాలు పెంచుతున్నట్లు ప్రకటన చేయడం జరిగింది. వాస్తవంగా that is most deserving. చాలా సంతోషం. కాని సర్పంచ్‌లు మటుకు కొంచెం బాధలో ఉన్నారు. దాని గురించి మీరు కొంచెం పునరాలోచన చేస్తారా, లేక వారిని ఒప్పిస్తారా ఏదో ఒకటి చేయండి. But in general, we appreciate it, కాని నేను కోరేది ఒక్కటే. లోకల్ బాడీస్‌కి సంబంధించిన ప్రజాప్రతినిధులు కూడా MLAలు, MPల మాదిరిగా ప్రజల ద్వారా ఎన్నుకోబడి, గెలిచిన వారే. ఈ రెమ్యునరేషన్ పెంపుతో పాటు వారి ఆత్మ గౌరవం కూడా చాలా ముఖ్యమయినది. వారికి సెల్ఫ్ రెస్పెక్ట్ లేకుండా పోతున్నది. వారివారి ప్రాంతాలలో వారి గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. MPTC, ZPTCలను ఎవరూ పట్టించుకోవడం లేదు. పెత్తనమంతా MLAలు, MPలే జరిపిస్తున్నారని కొన్ని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అది మటుకు మంచిది కాదు. మా నిజామాబాద్ జిల్లాలోనే ఆ విధంగా జరుగుతున్నది. నిజామాబాద్ జిల్లాలో రెండు నియోజకవర్గాలలో ఈ సమస్య ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ విషయాన్ని ఇదివరకు గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది. వారికి స్వేచ్ఛలేకుండా పోతున్నది. మనం పెద్ద స్థాయిలో ఉన్నాము. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక స్పష్టతతో కూడిన ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం ఉన్నది.

క్రింది స్థాయిలో ఉన్న ప్రజా ప్రతినిధుల హక్కులని కూడా మనం కాపాడలేకపోతే మనం వారికి అన్యాయం చేసినవాళ్లమవుతాము. నేను కోరేది ఒక్కటే. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తేవడంలో ఒక ప్రధానమైన పాత్ర పోషించింది. మన అందరి నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీగారి ఆశీస్సులు ఉండటం వల్లనే ఈ కల సాకారమయింది.

ఈ కొత్త రాష్ట్రం అంచెలంచెలుగా ఎదగాలని నేను కోరుకుంటున్నాను. దేశంలో ఇది నెంబర్ 1 రాష్ట్రంగా నిలబడాలని ఆకాంక్షిస్తున్నాను. అందుకు మా పార్టీ తరఫున నిర్మాణాత్మకమైన సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలుపుతున్నాను. అదే రకంగా పొరపాట్లు జరిగితే మేము ఎత్తిచూపుతామని, అడ్డు తగులుతామని, ప్రశ్నిస్తామని కూడా మనవి చేస్తున్నాను. నేను ఇప్పుడు లేవనెత్తిన కొన్ని అంశాల పట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందిస్తారని ఆశిస్తున్నాను. ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం యొక్క వైఖరి పట్ల మనం స్పందించవలసిన అవసరం ఉంది. అభివృద్ధికి సంబధించినంత వరకు మా పార్టీ పూర్తి సహకారం ఉంటుందని, అలాగే అన్ని పార్టీలు కూడా ఐక్యతతో పనిచేయవలసిన అవసరం కూడా ఉన్నదని మనవి చేస్తూ, అవకాశం ఇచ్చినందుకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, శ్రీ శ్రీనివాస్ గారు చాలా అనుభవజ్ఞులు. వారి ఆవేదన వ్యక్తం చేసారు. లోకల్ బాడీస్ వేతనాలు పెంచినారు, మంచిదేనంటూ సర్పంచ్‌ల విషయం వారు ప్రస్తావించారు. నేను విమర్శలకు పోవడం లేదు. ఇది అనేక సంవత్సరాలనుంచి పెండింగ్‌లో ఉంది. గతంలో ఎవరూ ఆలోచించిన పాపాన పోలేదు. మొత్తం భారతదేశంలో ఒక్క కేరళ రాష్ట్రంలో మాత్రమే సర్పంచ్‌లకు రూ.6,600 ఇవ్వడం జరుగుతున్నది. కారణం ఏమిటంటే వారికి ఉన్న గ్రామపంచాయతీలు మొత్తం 967. ముప్పై, నలభై వేల జనాభాతో ఆ గ్రామపంచాయతీలు కూడా చాలా పెద్దగా ఉంటాయి. మన రాష్ట్రంలో MPTCలు, సర్పంచ్ లు కలిపి 15,000కి పైగా ఉంటాయి. వాస్తవంగా చెప్పాలంటే మన రాష్ట్రంలో రూ.5,000 చెల్లిస్తూ, దేశంలో రెండవ స్థానంలో ఉన్నాము. జీతాల పరంగా చూసినట్లయితే మనది రెండవ స్థానం అయినప్పటికి, లోకల్ బాడీస్‌కి చేస్తున్నటువంటి ఖర్చు పరంగా చూసినట్లయితే we are No.1 అని చెప్పవలసి ఉంటుంది. బడ్జెట్‌లో వారు పెట్టే ఖర్చుకి, మనం పెట్టే ఖర్చుకి లెక్క తీస్తే, we are No.1, ఇది మొదటి స్టెప్.

గౌరవసభ్యులు శ్రీ శ్రీనివాస్ గారు చెప్పినట్లు స్థానికసంస్థల ప్రతినిధులను గౌరవించాలి. మనతో పాటు వారిని ముందుకు తీసుకుపోవాలి. వారివారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదు. వారు కూడా కొన్ని వనరులను సమకూర్చుకోవాలి. వారు స్వయం సమృద్ధమయ్యేటట్లు చూడాలి. ఆ చర్యలన్నిటిని తీసుకుంటాము. నిన్ననో, మొన్ననో శాసన మండలిలో గనుల శాఖ మంత్రిగారు చెప్పినట్లు వారికి చెందవలసిన సీనరేజి చార్జెస్‌గాని, అలాగే రిజిస్ట్రేషన్ చార్జీలు గాని, తప్పకుండా చెల్లిస్తాం. ఇప్పటికిప్పుడు పెంచడం సాధ్యంకాకపోయినా, తు.చ.తప్పకుండా వారికి పోవలసినవాటా 100 % చెల్లిస్తాము.

హైకోర్టు గురించి గౌరవ సభ్యులు శ్రీ శ్రీనివాస్‌గారు చాలా చక్కగా చెప్పారు. న్యాయవ్యవస్థ కాబట్టి కొన్ని విషయాలు మనం కామెంట్ చేయలేం, కొన్ని చెప్పలేం. కొన్ని శక్తులు, కొందరు వ్యక్తులు దీనిని ఆపుతున్నాయి. ఈ రోజు మన తెలంగాణ అడ్వకేట్స్ అసోసియేషన్ వారు ఢిల్లీలో ఉన్నారు. అక్కడ వారు కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ సదానంద గౌడ్‌ను సంప్రదించారు. నేను కౌన్సిల్‌కి బయలుదేరేముందే వారు నాకు ఫోన్ చేసి 15 రోజులలోపల చేస్తామని చెప్పినట్లు వారు నాకు తెలియచేసారు. ఒకటి, రెండు రోజులలో మన హైకోర్టు ఛీఫ్ జస్టిస్ గారిని కూడా నేను కలవబోతున్నాను. వారి దగ్గర అపాయింట్‌మెంట్ కోరడం జరిగింది. అడ్వకేట్స్ ఆందోళన చేస్తున్న మాట వాస్తవమే. హైకోర్టు విభజన జరిగేవరకు రాష్ట్ర విభజన పూర్తయినట్లు కాదు. అప్పటివరకు అసమగ్రంగానే ఉన్నట్లు మనం భావించవలసి ఉంటుంది. కాబట్టి అది కావలసిందే.

అందరం పట్టుబడుతున్నాం. చేయవలసిన అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. అడ్డంకులన్నీ తీరిపోయాయి. త్వరలోనే మనం ఎదురుచూస్తున్న శుభవార్త వింటాం.

ఇక విద్యుత్తు గురించి నేను ఒకటే మాట మనవి చేయదల్చుకున్నాను. సరిగ్గా గత సంవత్సరం ఇదే రోజున రాష్ట్రంలో భయంకరమైన విద్యుత్ కోతలు ఉన్నాయి. పరిశ్రమలు, వ్యవసాయం ఇలా అన్నిటికి కోతలే. భగవంతుడి దయవల్ల, ఈ రాష్ట్రప్రభుత్వం చేసిన కృషి వల్ల ఈ సంవత్సరంలో ఇప్పటిదాకా కోతలు విధించలేదు. ఈ గంట వరకు విద్యుత్ కోత లేదు. I can challengingly say this. నిన్నగాక మొన్న CII (Confederation of Indian Industry) వారితో మాట్లాడుతూ నేను చెప్పాను. ఈ సంవత్సరం ఇంతవరకు పరిశ్రమలకు కోత లేదు. గత సంవత్సరం జనవరినుంచే కోతలు మొదలు పెట్టారు. మూడు రోజులు, వారం రోజులు, పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించారు. ఆ పారిశ్రామికవేత్తలు ఇందిరా పార్కు దగ్గర ధర్నాలు కూడా చేసారు. ఆ విషయం మనకందరికి తెలుసు. కాని వారికి ఇప్పుడు పవర్ కట్ లేదు. ఈ రాష్ట్రంలో ఇకముందు కరెంటు కోతలు ఉండవు. 100% ఉండవు. ఇందులో ఎవరికి అనుమానం అవసరం లేదు. నేను మొన్న శాసన సభలో కూడా ఇదే విషయాన్ని చెప్పడం జరిగింది.

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మనకు చాలా లాభం చేసారు. ఎందుకంటే, హిందూజా, కృష్ణపట్నంలో మనకు వాటా రావాలి. ఆయన ఇవ్వడానికి నిరాకరించారు. కేంద్రానికి మనం ఫిర్యాదు చేసాం. వారు లిఖిత పూర్వక ఆదేశాలు ఆ రాష్ట్రానికి పంపారు. అయినా కూడా పట్టించుకోలేదు. ఇవ్వను గాక ఇవ్వను అన్నారు. దానివల్ల మనం కొంత ఇబ్బందికి గురైనాము. ఒక విధంగా అది కూడా మనకి మంచే చేసింది. Blessing in disguise అంటారు. తెలంగాణలో ఒక సామెత ఉంది. పొట్టివాని నెత్తిని పొడుగున్న వాడు కొడితే, పొడుగున్నవాడి నెత్తిని పోచమ్మ కొట్టిందని. అదే కరెక్టుగా ఇక్కడ జరిగింది.

గత UPA ప్రభుత్వం తెలంగాణ పరిస్థితి చాలా జాగ్రత్తగా గమనించి మనకు 53.89% కరెంటుని మనకు కేటాయించారు. మిగిలిన దానిని వారికి కేటాయించారు. గత అయిదు సంవత్సరాల వినియోగాన్ని పరిశీలించి, లభ్యత ఉన్న కరెంటులో ఇలా మనకు 53.89% కేటాయించడం జరిగింది. అది చట్టం, దానిని గౌరవించవలసి ఉంది. ఆయన విజ్ఞతకు వదిలిపెట్టాం. దరిమిలా జరిగింది ఏమిటంటే మనం కూడా 46% ఇవ్వవలసి ఉంది. కృష్ణపట్నం, హిందూజా అక్కడ పవర్ తయారు చేసేది ప్రైవేట్ పార్టీలు. వారి cost రూ.7.20 నుంచి రూ.7.80 వరకు ఉంటుంది. అదే మనం సింగరేణి, భూపాలపల్లిలో మనం తయారుచేసుకుంటే రూ.3.25 నుంచి రూ.3.50 మాత్రమే ఉంటుంది. ఆ ప్రభుత్వం దగ్గర నుంచి మనం కరెంటు తీసుకున్నట్లయితే, రూ.7.50కి కరెంటు మనం తీసుకుని, రూ.3.50 కరెంట్ చౌకధరకు మనం వారికి ఇవ్వవలసి వచ్చేది ఈ కంచి గరుడ సేవ ఎవరికి అవసరం, ఏ రాష్ట్రానికి కావాలి? ఇరవై ఏదేళ్ల మన ప్రయోజనాలు దెబ్బతిన్నాయి. ఇరవై నాలుగ్గంటలు నేను కష్టపడుతున్నాను. ఇంట్లో, నా కార్యాలయంలో, విద్యుత్ ఉత్పత్తి గురించి అనుక్షణం, అప్రమత్తంగా పరిశీలిస్తున్నాను. ప్రతి విషయం నిమిష, నిమిషము పర్యవేక్షణ జరుపుతున్నాను. దాని ఫలితంగా మన KTPS లో కూడా 93 శాతం కరెంటు ఉత్పాదన జరుగుతున్నది. భూపాలపల్లి ప్రపంచంలోనే The best Unit. ఈ విధంగా నిరంతరం మానిటర్ చేయడం వలన, మనకు అదనంగా 170 MW పవర్ ఉత్పత్తి జరుగుతున్నది. గాయత్రి పవర్ నుంచి మనకు 270 MW PPA ఉంది. 660 x 2 = 1320 MW. అందులో మనకు 270 MW వస్తుంది. ఇంకొక 166 MW కూడా మనకే ఇస్తామని చెప్పారు. ఇంకొక 660 MW జూన్ నెలలో మనకు వస్తుంది. ఇంకొక 500 MW. కూడా మన రాష్ట్రానికి ఇవ్వడానికి వారు సిద్ధంగా ఉన్నారు. Genco Chairman, మరియు Delhi అధికారులతోను ఫోనులో మాట్లాడి నేను నేరుగా ఇక్కడికి రావడం జరిగింది.

అధ్యక్షా, ఇవి కాకుండా, ఈ రోజు తమరంతా పేపర్లలో చూసే ఉంటారు. గ్యాస్ కేటాయింపులు చేసారు. ఫెర్టిలైజర్ కంపెనీల ద్వారా మనకు మరొక 260 గి రెండు,మూడురోజులలో రాబోతుంది. ఇప్పటిదాకా కరెంటు కోత రాలేదు. భగవంతుడి దయ, అందరి సహకారం. 101% I assure you. ఉంటే,గింటే చిన్నచిన్న అవాంతరాలు 25th March నుంచి 20th April మధ్యనే ఉంటాయి. Only 30 days. అప్పుడు వ్యవసాయం పీక్‌లో ఉంటుంది. రైతులంతా పెట్టుబడి పెట్టి ఉంటారు . పంటలు చేతికంది వచ్చే సమయం. దానిని ఎండిపోనివ్వకూడదు కాబట్టి, ఒకవేళ వస్తే 1,2 రోజుల పాటు చిన్న అవాంతరాలు ఏర్పడవచ్చు. వేసవిలో ఎండ తీవ్రత పెరుగుతూ ఉంటే పవర్ సప్లై జరిగే **<u>ట్యూబ్స్‌లో</u>** చిన్నచిన్న లీకేజీలు ఏర్పడి, దానివల్ల షట్‌డౌన్ జరగవచ్చు. మళ్లీ ఒక రోజు సమయం తీసుకుని పునరుద్ధరణ అవుతుంది. ఇవన్నీ చిన్నచిన్న సాంకేతిక సమస్యలు. ఆ సమస్యల కారణంగా విద్యుత్ సరఫరాలో చిన్నచిన్న ఇబ్బందులు వస్తే రావచ్చునేమో, ఇది కూడా ముందు జాగ్రత్త కోసం చెబుతున్నాను. అసలు పవర్ కట్టే ఉండదు. మే నెల తరువాత తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కోత ఉండదని పెద్దలు శ్రీ డి. శ్రీనివాస్‌గారికి మనవి చేస్తున్నాను. ఆ ప్రశ్న ఉత్పన్నమే కాదు. ఆ సమస్య సమస్యే కాదు. చెయ్యాలనుకుంటే, చేసే శక్తి ఉంటే, నిబద్ధత ఉంటే, ఈ రోజు మేము 6000MW పవర్ ప్రొడక్షన్ ఇచ్చాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కంపెనీకి ఇచ్చాము. చాలామంది ప్రైవేట్ ప్రొడ్యూసర్లు నన్ను సంప్రదించారు. మేము చేస్తామంటూ పోటీలు పడ్డారు. ఇచ్చేది లేదంటూ తేల్చి చెప్పాం.

మన రాష్ట్ర వ్యవసాయానికి కావలసింది 2200MW నుంచి 2500MW వరకు ఉంటుంది. ఒకసారి ఆ అవసరాలు తీర్చగలిగితే మిగిలినదంతా కమర్షియల్ అవసరాలకే కేటాయించుకోవచ్చు. మనకి తద్వారా ఆదాయం లభిస్తుంది. ఆ ఆదాయం Gencoకి వస్తే, అది మన Public Sector. అంటే ప్రభుత్వానికి ఆ ఆదాయం చెందినట్లే. అదే ఏ L&T నో, లేదా మరో సంస్థకో అయితే ఆ డబ్బు ప్రైవేటుపార్టీకి వెళుతుంది. ప్రజలకి వచ్చేదేముంది? Nothing doing. Non-Progressive mentality అనుకున్నా పరవాలేదు. ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వం, పబ్లిక్ సెక్టర్‌కే ఇస్తామని చెప్పాం. అక్కడ BHEL Central Public Sector కి ఇచ్చాము, ఇక్కడ Genco మన Public Sectorకి ఇచ్చాము. గత ప్రభుత్వంలో మన కాకతీయ పవర్ ప్లాంటుకి, భారత ప్రభుత్వం వారు తాడిచర్ల అనే ఒక బొగ్గు గనిని కేటాయించడం జరిగింది. గౌరవ డా.రాజశేఖర రెడ్డి గారినుంచి మొదలుకొని శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డిగారి దాకా దానిని ముట్టను కూడా ముట్ట లేదు. ఒక తట్టెడు మట్టి కూడా తవ్వలేదు. మీ బంధువులకిద్దామా, మా బంధువుల కిద్దామా, కాంట్రాక్టు ఎవరికిద్దాం అనే మీమాంసలో కనీసం టచ్ చేయలేదు. దాని ఫలితమే మొన్న సుప్రీం కోర్టు కొట్టివేసిన కేసుల్లో ఆ తాడిచర్ల బొగ్గు గని పోయింది. మళ్లీ ఇప్పుడు మనం దరఖాస్తు పెట్టడం జరిగింది. అది మా రాష్ట్రానిది, మా Genco కి కేటాయించారు, ఇది ప్రైవేటు కంపెనీది కాదు అని చెప్పాం .

We are quite hopeful . మేము వచ్చిన 9 నెలల కాలంలోనే ఇంత అభివృద్ధి ఎట్లా సాధించాము? నిబద్ధత ఉండి, కష్టపడి పనిచేస్తే సమస్యలు ఉండవు. మే నెల తరువాత ఈ తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కోతలు ఉండవు. 2016 సంవత్సరం నుంచి రైతులకు పూర్తిగా పగటి పూటనే కరెంటు సప్లై చేస్తాం, రాత్రిపూట కరెంటుతో వారికి కష్టాలు ఉండవు. ఒకటే స్పెల్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 వరకు నిరంతరాయంగా వారికి కరెంటు ఇవ్వబోతున్నాము. ఈ విషయాన్ని సంతోషంగా ఈ సభలో ప్రకటిస్తున్నాను అధ్యక్షా. పాములు కరవవు, తేళ్లు కుట్టవు. కరెంటు షాకులుండవు. అలాగే 2017 సంవత్సరం నాటికి రైతులకు 24 గంటల విద్యుత్తు సప్లై చేయబోతున్నాము. ఒక్క రైతులకే కాదు, పరిశ్రమలు, గృహావసరాలకు అందరికి 24 గంటల

విద్యుత్ సరఫరా చేస్తాం. ఒక ముఖ్యమంత్రిగా నేను సభకు హామీ ఇస్తున్నాను. ఇంకెవ్వరూ కూడా కరెంటు గురించి బాధపడే పరిస్థితి రాదు. ఈ విధంగా వనం ముందుకుపోదాం.

మ. 1.20 దీంట్లో హైప్ ఏమీ లేదు. 100% షీట్స్ మాదగ్గర ఉన్నాయి. దీంట్లో హైప్ ఏమీ లేదు. వాటిని మిని స్టర్స్ ద్వారా మీకు పంపిస్తాం. నిన్ననే అసెంబ్లీలో ఇచ్చాం. ఇక్కడ కూడా ఇస్తాం, నేను మళ్లీ కౌన్సిల్‌కి రావలసి ఉంటుంది. వచ్చిన టైములో నేను తమరికి ఇస్తాను. టార్గెట్ ఏమిటి, యాక్షన్ ప్లాన్ ఏమిటి, ప్రోగ్రామంతా అందులో ఉంది, గౌరవ సభ్యులకు ఇస్తాం.

ఇరిగేషన్ గురించి పెద్దలు శ్రీనివాస్ గారు చెప్పారు. సార్, మిషన్ కాకతీయ డిఫరెంట్, మేజర్ ప్రాజెక్టులు డిఫ రెంట్. ఈ విషయం పెద్దలు శ్రీనివాస్ గారికి తెలియంది కాదు. ప్రజల కార్యక్రమం కాబట్టి రెండు, మూడు ప్రాజెక్టు లను ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాము క్రింద ప్రభుత్వం తీసుకుంది. దానికి రెండు, మూడు రకాల ఫండ్స్ టైఅప్ ఉంటుంది. గవర్న మెంటు బడ్జెటులో చూపించింది ఒకటే ఉంటుంది, అదొక ప్రయత్నం, ప్రభుత్వ ఖజానా నుంచి, ప్లాన్ ఎక్స్‌పెండిచర్ క్రింద మనం పెట్టే ఖర్చు అది. రెండు - ఈరోజే చర్చ జరి గింది, వాళ్లు అగ్రిమెంటు చేశారు. వాటర్ సప్లైకి సంబంధించిన మన తెలంగాణ వాటర్ గ్రిడ్ కి రూ.10వేల కోట్లు, సంవత్సరానికి రూ.2.5కోట్ల చొప్పున ఇవ్వడానికి హడ్కో ముందుకు వచ్చింది. రూ.3కోట్లు ఇవ్వడానికి నాబార్డు ముందుకు వచ్చింది. ఆ ప్రాజెక్టుతోబాటు మన మిషన్ కాక తీయకి నాబార్డు వెయ్యి కోట్లు, జపాన్‌కి చెందిన జైకా సంస్థ వాళ్లు రూ.3వేల కోట్లు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. రేపు మాతో వాళ్లు అగ్రిమెంటు చేసుకుంటున్నారు. బడ్జెటులో చూపించింది మీకు గ్లేరింగ్‌గా కనబడుతుంది కానీ ఈ ప్రయత్నం మీకు కనబడదు, గవర్నమెంటు చెబుతుంటే తెలు స్తుంది. మీరు ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వాన్ని ప్రశ్నించవచ్చు, దానికి సమాధానం చెప్పడం మా బాధ్యత. తమరు అడిగిన సందేహాలను నివృత్తి చేయాలి. మిషన్ కాకతీయ కి ఫండ్స్ విషయంలో ఇతరత్రా టైఅప్ కూడా ఉంది.

ఇక మేజర్ ఇరిగేషన్ - నేను నిన్న శాసనసభలో చెప్పాను, It is 100% fact, మీ అందరి సహకారం కూడా కావాలి. నిన్న జానారెడ్డి గారు మాట్లాడితే నేను చెప్పాను. దాని మీద మనమందరమూ కూర్చోవలసిన అవసరం ఉంది. మాకేమీ అహంకారం లేదు, ఒంటెద్దు పోకడలు పోవాలని మాకసలే లేదు. అందరమూ కలిసి మనం కొన్ని తీవ్రమైన నిర్ణయాలు చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జున సాగర్ నుంచి మొదలు ... హైదరాబాదు స్టేటు ఆంధ్రప్రదేశ్‌లో కలిసిన తర్వాత చాలా క్రూరంగా, ఘోరంగా, యస్ఆర్‌సి ఉన్నప్ప టికీ దాన్ని నిర్లక్ష్యం చేస్తూ, మన దేవనూరు, బీమా, అప్పర్ కృష్ణ, గోదావరి, మల్టీపర్పస్ ప్రాజెక్టులన్నింటినీ abandon చేశారు. ఆ తదనంతరం ఒకే ఒక్క ప్రాజెక్టు యస్ఆర్‌య స్‌పి వచ్చింది. అది కూడా పెద్దలు శ్రీనివాస్ గారికి బాగా తెలుసు . బహుశా వారు ఆ సమయంలో మినిస్టర్‌గా ఉన్నా రనుకుంటా, if I am not wrong. 1978లో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన తెలంగాణ బిడ్డ, తెలంగాణ ఉద్యమకారుడు. అదే సమయంలో కోటిరెడ్డి అనే ఇంజినీర్ కూడా ఉన్నారు. వారిద్దరి కాంబినేషన్ కలి సింది కాబట్టి, చెన్నారెడ్డిగారు డబ్బులు ఇచ్చారు కాబట్టి, ఆనాడు యస్ఆర్‌యస్‌పి నిర్మాణం జరిగి ఈరోజు ఒకనాలు గైదు లక్షల ఎకరాలకు నీరు వస్తోంది. Only because of Chenna Reddy and Koti Reddy, వారు చేసిన ప్రయత్నం వల్ల ఇది సాధ్యమయింది.

జి.వి. సుధాకర్ గారు ఆనాడు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారు. ఆ విషయం శ్రీనివాస్ గారికి బాగా తెలుసు . ఈ ముగ్గురి ప్రయత్నం వల్ల ఒక్క యస్ఆర్‌యస్‌పి నిర్మాణం జరిగి, కొద్దిగా కడుపు నిండి ఇంత నీరు వస్తున్నట్లుగా కనబ డుతోంది. కొంచెం సంతోషం కలుగుతుంది. మిగిలిన ప్రాజె క్టుల విషయంలో సమైక్య పాలకులు - తెలంగాణ రైతులు, తెలంగాణ ప్రజల మీద చేసిన వికృతమైన క్రూర పరిహాసమనే

మాట చెప్పక తప్పదు. I want to place it on record. ఏ ప్రాజెక్టు చూసినా గోల్‌మాల్, అది కాకుండా, దాంట్లో తాకు లాట, పంచాయతీ inter-state difference, inter-state disturbance. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకి సంబంధించి ఓ అని ఎలిగెత్తితే అసలు సంగతేంటో, మంచి చెడ్డలేమిటో చూద్దామని నేనే స్వయంగా మహారాష్ట్రకి వెళ్లాను. ఇప్పుడున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారంటే- అయ్యా, ఆనాడు మీ ముఖ్యమంత్రి గారు, మా ముఖ్యమంత్రి గారు చేసుకున్న ఒప్పందం.. ఆ నీళ్లు తీసుకపోవడానికి మాకు అభ్యంతరం లేదు, 160 టియంసిలు మీరు తీసుకపోండి. ఇంకా కావాలంటే ఒక ఐదు టియంసిలు ఎక్కువ తీసుకపోండి, అక్కడ పంచాయతీ లేదు కానీ మా భూములు మునిగిపో తున్నాయి. మాకు కుంట భూమి పోరదు, రెండు, రెండు న్నర వేల ఎకరాల భూమి మాది మునిగిపోతోంది. ఆనాడు మా మహారాష్ట్ర ముఖ్యమంత్రి సంతకం పెడితే, ఆనాడు ప్రతి పక్ష నాయకునిగా నేను దాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా చేశాను, జైలుకు పోయాను, పోలీసులు అరెస్టు చేశారు . ఇప్పుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేను ఒప్పుకోను, ఒప్పుకోజాలను కూడా . ఆ సైటు కూడా మీకు అంత సూటబుల్ కాదు, పెన్‌గంగలో flashy floods ఉంటాయి, మీకూ తెలుసు, వేరే సైటు వెతుక్కోండి, నీరు తీసుకెళ్లండి, లేదా ఎత్తుని పూర్తిగా తగ్గించమన్నారు, submergenceని maximum తగ్గించమన్నారు. ఆవిధంగా ప్రాజెక్టు నిర్మాణం చేస్తే మనకి ప్రయోజనం లేదు.

ఆ ప్రాజెక్టుకి సంబంధించిన ఎస్టిమేషన్స్ మీకు తెలి యంది కాదు. అవి గతంలో చేసిన ఎస్టిమేషన్లే. టెండర్లు పిలి చింది ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి గారు. వర్క్స్ కూడా ఆయనే let out చేశాడు. కొత్తేమీ కాదు, మేము ఏమీ చేయలేదు, అందులో మాపాత్ర కూడా ఏమీ లేదు. ప్రాణహిత నుంచి ఎల్లంపల్లి బ్యారేజీకి నీళ్లు తీసుకరా వడానికి ఆనాటి సర్కారు ప్రతిపాదించిన ఖర్చు, పిలిచిన టెండర్లు, దాని వ్యాల్యూ రూ.18వేల కోట్లు. ఎక్కడి వరకు వస్తాయి నీళ్లు? ఎల్లంపల్లి వరకు మాత్రమే. ఎల్లంపల్లి నుంచి మళ్లీ మిడ్ మానేరు, మిడ్ మానేరు నుంచి ఇంకా చాలా తతంగం ఉంది. ఈవిధంగా చేశారు. ప్రాణహిత తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీళ్లు తేవడానికి 111కిలో మీటర్ల కాలువ, లిఫ్ట్, మళ్లీ కాలువ నిర్మించాలి, ఇది జరగాలి. ఎందుకు ఆ ప్రతిపాదన? నాకు అర్థం కావడం లేదు. మనకి నీళ్లు వచ్చేనా? మనం ఒకసారి ఆత్మవిమర్శ చేసుకుందాం, open mindedగా మాట్లాడుకుందాం. ప్రాణహిత తుమ్మి డిహట్టి నుంచి వంద కిలోమీటర్లు ప్రయాణం చేసి గోదావ రికి వస్తుంది. ఏ లిఫ్ట్ లేదూ, ఏమీ లేదు. naturalగానే వస్తుంది. వచ్చి కాళేశ్వరం దగ్గర గోదావరిలో కలుస్తుంది.

కాళేశ్వరం దగ్గర ఎవరి భూములు మునిగిపోవు. అక్కడ గోదావరి 3.5కిలోమీటర్ల వెడల్పు ఉంది. అక్కడ 18, 20, 30 ఫీట్ల లోతుంది, బ్యాంక్స్ బ్రహ్మాండంగా ఉన్నాయి. 20కిలోమీటర్ల వరకు బ్యాంక్స్ అలా ఉన్నాయి. కాళేశ్వరం క్రింద తిమ్మాపూర్, కందెల అనే గ్రామాలున్నాయి. అక్కడొక చిన్న బ్యారేజీ ఒక ఎకరం భూమి, తెలంగాణాది గానీ మహారాష్ట్రది గానీ మునగకుండా కట్టుకున్నట్లయితే ఐదారు టియంసిల నీరు గోదావరి నదిలోనే రిజర్వ్ అయి ఉంటాయి. చాలా కంఫర్టబుల్‌గా తీసుకోవచ్చు. కాళేశ్వరం క్రింది పాయింట్ నుంచి ఎల్లంపల్లి 70కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. పది, పదకొండు వేల కోట్ల ఖర్చుతో నీళ్లు ఎల్లంప ల్లికి వచ్చే ఆస్కారం ఉంది. ఏడెనిమిది వేల కోట్లు దుబారా తగ్గే ఆస్కారం ఉంది. ఇనీషియల్‌గా ఈ ప్రాజెక్టుకి సంబంధించి బేసిక్ సర్వే చేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్‌ని పిలిపించాం. వాళ్లను మళ్లీ సర్వే చేయమన్నాం, వాళ్లకి హెలికాప్టర్ ఏర్పాటు చేశాం. వాళ్లు వెళ్లి సర్వే చేశారు. ఇంకొక నాలుగైదు రోజుల్లో వారు రిపోర్టు ఇస్తున్నారు. నిన్న శాసనసభలో ప్రతిపక్షనాయ కులు జానారెడ్డి గారు అడిగితే నేను చెప్పాను. ఈవిధంగా మనం ఇప్పుడు ప్రతి ప్రాజెక్టుని రీ-ఇంజినీరింగ్ చేయాలి.

గవర్నమెంటు ఒక్కటే చేయదు, మీరు కూడా భాగ స్వాములు కండి. అందరమూ కూర్చుని... తెలంగాణానికి

ప్రాజెక్టులు ఎలా ఉండాలి, నీళ్లు తెచ్చుకునే పద్ధతులు ఎలా ఉండాలి, ఏవిధంగా చేయాలో నిర్ణయం తీసుకుందాం. పెద్దలు శ్రీనివాస్ గారు మరొక మాట చెప్పారు. నేను ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాను. తమరు కూడా వస్తారు, అన్ని పార్టీల సభ్యులు కూడా వస్తారు, అందరమూ కూర్చుందాం. ప్రజెంటేషన్ ఇవ్వమని చెబుదాం. పూర్తి స్థాయిలో అవగాహన చేసుకుందాం. రీఇంజినీరింగు చేసు కుని తెలంగాణ ప్రాంతానికి నీళ్లు తెచ్చుకునే ప్రయత్నాన్ని ముమ్మరం చేద్దాం .

దక్షిణ తెలంగాణాలో యస్ఎల్బిసి ఉంది, అది కొనసాగవలసిందే, అది కంప్లీట్ కావలసిందే. దాన్ని యుద్ధ ప్రాతిపదికన చేయవలసిందే. అలాగే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ఉంది, దానికి పెట్టుబడులు పెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా డబ్బులు ఖర్చు పెట్టారు. దాన్ని పూర్తి చేయాలి. ఒక ఐదారు వందల కోట్లతో అది పూర్తి అయ్యే ఆస్కారం ఉంది. దాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసుకోవాలి. నెట్టెంపాడు పాలమూరు జిల్లాలో ఉంది. దాని మీద ఖర్చు చేశాం, దగ్గర పడింది, ఆ పని కూడా పూర్తి చేయాలి. బీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము 80శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మాత్రమే మిగిలి ఉంది. దాని మీద కొన్ని డబ్బులు ఖర్చు పెడితే ప్రజ లకు నీరు అందుతుంది. పాలమూరు జిల్లా భయంకర మైన కరువు జిల్లా కాబట్టి తుది దశలో ఉన్న నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా ప్రాజెక్టులను టాప్ ప్రయారిటీలో తీసుకుని పూర్తి చేద్దాం .

పెద్దలు శ్రీనివాస్ గారు గమనించే ఉంటారు. ఇరిగే షన్కి గతంలో బడ్జెటు పెడితే ఫలానా ప్రాజెక్టుకి ఇంత అని పెట్టేవారు. మేము అలా పెట్టలేదు, ఉద్దేశ్యపూర్వకంగానే పెట్ట లేదు. అందులో ఫలానా ఫలానా ప్రాజెక్టులు చేరి ఉంటా యని చెప్పాం. రూ.8వేల కోట్ల పై చిలుకు పెట్టి, ఇదిగో ఈ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్టాలనే ఆలో చన చేస్తోందని చెప్పాం. అంటే మనకి కుషన్ ఉంది. బడ్జెట్ స్టాట్యుటరీ కాబట్టి పెట్టాం, హౌస్ పాస్ చేస్తుంది. Before the House ends, ఈ రెండు, మూడు రోజుల్లోనే కూర్చుందాం, మాట్లాడుకుందాం, ప్రాధాన్యతలను అంద రమూ కలిసి నిర్ణయిద్దాం. అందరమూ కలిసి ఒక ఫైనల్ డెసి షన్ తీసుకుందాం. ఏ ప్రకారంగా చేస్తే ప్రజలకు ఎక్కువ లాభం జరుగుతుందో దాన్ని తీసుకుందాం. ఆ క్రిటికల్ మిక్స్ని మీకు చూపిస్తాను. అందరమూ కలిసి ప్రజెంటేషన్ చూద్దాం ఏ డాక్యుమెంటు కావాలన్నా ఇస్తాం, స్టడీ చేసి అందరమూ కూడా కూర్చుందాం. వాటిని మీకు ముందే పంపమని అధి కారులకు చెబుతాను. రెండు రోజుల ముందు మీకు పంపిస్తే తమరు స్టడీ చేసి రావడానికి అవకాశం ఉంటుంది. అందరి విజ్ఞతని కలబోసి ఆ ప్రాజెక్టులను టేకప్ చేద్దాం. దీంట్లో ఎటు వంటి ఇబ్బందీ లేదు.

రిక్రూట్మెంటు గురించి పెద్దలు శ్రీనివాస్గారు చెప్పారు. 100% I agree with you Sir. తెలంగాణ వస్తే మాకు లాభం చేకూరుతుంది, చాలా వరకు ఉద్యోగాలు వస్తాయని యువకులు ఆశించారు. నూరు శాతం వాళ్లు ఆశపడవలసిందే, మనం తప్పకుండా ఆ పని చేయవలసిందే. అయితే దానికి రెండు, మూడు చిన్న చిన్న సమస్యలున్నాయి. ఒకటి- కమల్నాథన్ కమిటీ తన final verdict ఇవ్వలేదు. తమరికి కూడా తెలుసు, తమరు ఉద్యోగ సంఘాల నాయ కులుగా పని చేశారు. Final verdictలో ఎవరు ఆంధ్రాకు పోతారు, ఎవరు మనకి వస్తారనే విషయం తేలిపోతుంది. మన దగ్గర చాలా టిపికల్ సమస్య ఒకటుంది. నాలుగో తర గతి ఉద్యోగులు మన దగ్గర ఎక్కువగా ఉన్నారు. మేమెక్కడ ఆంధ్రాకి పోయేదని వాళ్లు మొత్తుకుంటున్నారు . ఇతరత్రా ఉద్యోగులు వాళ్లు ఎక్కువగా ఉన్నారు, మనకి తక్కువగా ఉన్నారు. అది ఒకసారి తెగితే పోస్టుల సంఖ్య నిర్ధారణ అవు తుంది. జెన్కో లో ఆరు వేల మెగావాట్లు తీసుకుంటున్నాం, ఇతరత్రా కూడా పవర్ తీసుకుంటున్నాం. జెన్కో, ట్రాన్స్కో, డిస్కం .. ఈ మూడు కలిస్తే ఒక 20వేల మందికి వీటిల్లో ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే ఒక ఐదువేల ఉద్యోగాలకు ఆదేశాలు ఇచ్చాం. పోలీసు శాఖలో 3726 ఉద్యోగాలకు

ఆర్డర్ ఇచ్చాం. వాళ్లు రిక్రూట్‌మెంటు మొదలు పెట్లారు. ఆర్‌డబ్ల్యుయస్ డిపార్టుమెంటులో ఒక ఆరు వందల మంది ఇంజినీర్ల రిక్రూట్‌మెంటుకి ఆల్‌రెడీ ఆదేశాలు ఇచ్చాం . తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఆ పనిలో నిమగ్నమై ఉంది. వివిధ శాఖలలో ఉన్న అన్ని పోస్టుల ఖాళీలను తీస్తు న్నారు. ఆల్‌మోస్ట్ దగ్గర పడుతోంది.

Definitely I assure the Hon'ble Leader of Opposition and through him, I assure the youth of the Telangana, in the next two years to come, ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో, next Financial Yearలో almost లక్షమందిని తెలంగాణ ప్రభుత్వం రిక్రూట్ చేయబోతోంది, చేస్తాం . త్వరలో one by one notifications వస్తాయి. ఇప్పుడు సర్దుబాటు అయ్యాం కాబట్టి తప్పకుండా చేస్తాం. తదనంతరం డియస్సీ ద్వారా టీచర్స్ రిక్రూట్‌మెంటు. దాన్ని మనం చాలా తీవ్రంగా చూడ వలసిన అవసరం ఉంది. ఎందుకంటే విద్యార్థులు లేరు టీచర్స్ ఉన్నారు. విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు, టీచర్స్ తక్కువగా ఉన్నారు. రేషనలైజేషన్ చేయాలి, వాళ్లను పిలిచాం, చేస్తున్నారు. అవసరం లేని డియస్సీ పెట్టి, అవసరం లేని ఉద్యోగాలు ఇచ్చి, దాన్ని మనం చేయాలంటే మనం తప్పు చేసిన వాళ్లం అవుతాం, బాధ్యతారాహిత్యమైన పని అవుతుంది. కాబట్టి అర్జంటుగా ఉద్యోగాలు ఇవ్వడం కోసం డియస్సీలు పెట్టం గాక పెట్టం. One should have courage to say. ఎందుకంటే ఉద్యోగాలు ఇవ్వడం కోసం డియస్సీలు ఉండవు. పిల్లలకి చదువు చెప్పడానికి ఉపాధ్యాయులను రిక్రూట్ చేస్తారు. ఆ పద్ధతిలో ఉంటుంది కాబట్టి ఉద్యోగాలు ఇవ్వడం కోసం రిక్రూట్‌మెంటు ఉండదు. ఏ పిచ్చి ప్రభుత్వం కూడా ఆ పని చేయదు. డెఫినెట్‌గా ఎంత గ్యాప్ ఉందో చూడాలి. ఆ గ్యాపు ఉందో లేదో చూడాలి. ఆ విషయాలు కూడా మీముందు ఉంచుతాం. నిర్ణయాలు తీసుకుందాం. కొద్దో గొప్పో తేడా వస్తే ఏవిధంగా నిర్ణయం తీసుకోవాలో ఆవిధంగా తీసుకుందాం, అందులో అనుమానం లేదు.

ఉర్దూ టీచర్ల ఖాళీలున్నాయి. దానిలో కొన్ని నిబంధ నలున్నాయి. ఉర్దూ స్కూల్స్ సఫర్ అవుతున్నాయి. 1500 నుంచి 2000 ఖాళీలున్నాయి. తక్షణమే టేకప్ చేయాలి. నూటికి నూరు శాతం తీసుకుంటాం. దానికి కొన్ని సడ లింపులు చేయాలి. రోస్టర్ పద్ధతి కుదరడం లేదు. రోస్టర్ పద్ధతి కుదిరేలా చేసి ఇతర చోట్ల ఇతరులకు 100% ఇచ్చి, వాళ్లు ఇక్కడికి రాకుండా చేసి ఆ గ్యాపును సరిజేసి చేపడతాం. అధికారులు ఆ పని చేస్తున్నారు, షార్ట్ పీరియడ్‌లో ఉర్దూ మీడియం టీచర్స్, లెక్చరర్స్‌కు సంబంధించి సుమారుగా 1500 నుంచి 2000 మందిని రిక్రూట్ చేయబోతున్నాం. 100% ఆ రిక్రూట్‌మెంటు జరుగుతుంది. త్వరలో దానికి నోటిఫికేషన్ వస్తుంది. అవసరం. ఉన్న చోట్ల చాలా తక్షణమే తీసుకుంటాం. అవసరం ఉందో లేదో పరిశీలన చేస్తాం. రేష నల్‌గా, ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోవడం జరుగుతోంది.

పెద్దలు శ్రీనివాస్ గారు ఒక మంచి సలహా ఇచ్చారు. యస్, కంబైన్డ్ స్టేటులో ఉన్నప్పుడు మనకి నష్టం జరిగింది. ఆ నష్టాన్ని భర్తీ చేయాలి. వయో పరిమితికి సంబంధించి ఉన్న నిబంధనల వల్ల వాళ్లకి అవకాశాలు రాలేదు. ఈరోజు వచ్చాయి. నేను ఐదు సంవత్సరాలు exemption ఇవ్వమని చెప్పాను. గౌరవ సభ్యులు సూచిస్తే, పది సంవత్సరాలు exemption ఇవ్వడానికి మాకేమీ అభ్యంతరం లేదు. తప్పకుండా age relaxation ఇద్దాం. మన పిల్లలకి న్యాయం జరగాలి. ఎంత ఇవ్వమంటారో చెప్పండి. అందరూ కలిసి నిర్ణయం చేయండి. తప్పకుండా ఇద్దాం. ఐదు సంవత్సరాలు ఆల్‌రెడీ ఇచ్చాం. లేదు, పది సంవత్స రాలు మన పిల్లలకి ఇద్దామంటే ఇద్దాం. మాకు భేషజాలు లేవు, అందరూ కలిసి నిర్ణయిస్తే మాకు అభ్యంతరం లేదు. Definitely age relaxation ఇద్దాం, మన పిల్లలకి న్యాయం చేసుకుందాం.

బి.సి. వర్గాల ప్రజల గురించి పెద్దలు శ్రీనివాస్ గారు ఒక పాయింట్ చెప్పారు. దాని మీద పెద్ద చర్చ జరగాలి.

మేము చేయించిన సమగ్ర కుటుంబ సర్వేలో కూడా 51శాతం బిసిలు వచ్చారు. అయితే ఇప్పుడున్న బడ్జెటులో వివిధ సంక్షేమ పథకాలు కావచ్చు, వివిధ అభివృద్ధి పథకాలు కావచ్చు, towards B.C.s flow అవుతున్నది ఎంత? అదనంగా మనం చేయవలసిందేమిటి? అనే దాని మీద పెద్ద చర్చ జరిగితే బాగుంటుంది. Nomadic B.C.లని ఉంటారు, సంచార జాతులు బి.సిలలో కూడా ఉన్నారు. వీళ్లనే MBC-Most Backward Caste అంటారు. వీళ్లు దళితులకన్నా హీనంగా ఉన్నారు, చాలా పేదరికంలో ఉన్నారు. ఇంత కాలం ఎవ్వరూ వీళ్లని పట్టించుకోలేదు. ఇప్పుడు పట్టించుకోవాలని మేము ఒక నిర్ణయానికి వచ్చాం. సమగ్ర కుటుంబ సర్వే లో వాళ్ల సంఖ్య కూడా తేలింది. ఈ బిసిల విషయంలో నేను ఒక సారి చర్చ ఏర్పాటు చేస్తాను, దయచేసి అందరమూ కూర్చొని మాట్లాడుదాం. హౌస్‌లో చర్చించినా నాకు ఇబ్బంది లేదు. చర్చించిన తర్వాత పెద్దలు ఏమి చెబుతారో దాన్ని చేయాలి. తెలంగాణాలో అత్యధికులు బిసిలున్నారు కాబట్టి వాళ్లకి న్యాయం జరగాలి. మేము గత సంవత్సరం మీద కేటాయింపులు కొంచెం పెంచాం. అది స్పెసిఫిక్‌గా బిసి లకు పోయేది, అదర్‌వైజ్ బిసిలకు పోయేది చాలా ఉంది. మనం రేషన్‌కార్డు ఇచ్చాం. అందులో బిసి లు 50శాతం ఉంటారు, పెన్షన్లు ఇస్తున్నాం, అక్కడా బిసిలుంటారు. ఇవన్నీ మనం చేసినట్లయితే ఎంత వరకు ఇస్తాం, ఇంకా ప్రత్యేకంగా ఏమి చేయవలసి ఉందో తప్పకుండా తీసుకుందాం .

శ్రీనివాస్ గారికి ఒక విజ్ఞప్తి. బడ్జెట్‌కి సంబంధించి వారొక మాట అన్నారు. గత సంవత్సరానికి ఇప్పటికీ లింకు లేకుండా పోయిందన్నారు. పాపం జానారెడ్డి గారు కూడా అదే మాట అసెంబ్లీలో అన్నారు. నిజానికి అధ్యక్షా, మన రాష్ట్రం ఏర్పడిన క్రొత్తలో మనము ఏమిటో మనకే తెలియదు ఈ విషయం గత సభలోను, ఈ సభలోను చెప్పాను. ఒక అర్థం, ప్రాతిపదిక లేదు. అయినదే క్రొత్తగా అది కూడా half the way అయ్యాము. అది కూడా రాష్ట్ర విభజన జరిగిన నేపథ్యంలో మన ఆదాయం తగ్గుతుందా, పెరుగుతుందా, అసలు మన రియాక్షన్స్ ఎలా ఉంటాయి? ప్రతిక్రియలు ఎలా ఉంటాయి? ఇది ఎవరూ అశ్రద్ధ చేయలేని పరిస్థితి. మనకు గౌరవనీయులు ప్రొఫెసర్ జి.ఆర్.రెడ్డిగారు, మన అదృష్టం, మన తెలంగాణ ముద్దుబిడ్డ, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ వాసి. ఆయన ఒకప్పుడు ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియాకే అడ్వైజర్‌గా పనిచేశారు. గొప్ప ఆర్థికశాస్త్ర నిపుణులు. ఆ జిఆర్ రెడ్డిగారు ఇచ్చిన సలహా, సూచన, మన ఫైనాన్స్ డిపార్టుమెంటు వారు చేసిన అంచనాలు, వాటి ఆధారంగా గత బడ్జెట్ పెట్టాము.

ఎస్. గతంలో పెట్టిన బడ్జెట్‌లో సుమారు రూ.30,000కోట్లు కోత కనిపిస్తోంది. ఇది నూరు శాతం నిజం, ఇందులో అబద్ధం లేదు, ఇది ఎవరూ ఎస్కేప్ చేయడానికి లేదు. ఫాల్స్ ప్రిస్టేజికి పోవలసిన అవసరం లేదు. అదృష్టం కొద్దీ మన రాష్ట్ర ఆదాయం ఏదైతే అంచనా వేశామో, నూరు శాతం కొద్ది స్వల్ప తేడాతో పర్‌ఫెక్టుగా వచ్చింది. ఈసారి మనం వేసుకున్న అంచనా ఆల్‌మోస్ట్ పెట్టిన రూ.1,15,000కోట్లలో రూ.99,000కోట్లు, నేను గర్వంగా, సంతోషంగా చెపుతున్నాను. ఈ రూ.99,000కోట్లు మన ఎస్ఒఆర్ ఉంటుంది, స్టేట్ ఓన్డ్ రెవెన్యూ ఉంటుంది. అలాగే ఎస్ఒటిఆర్ ఉంటుంది, State owned tax revenue. ఎస్. ఒ.ఆర్. అంటే వివిధ పద్దుల క్రింద వచ్చేవి, ట్యాక్సులు వెయ్యకుండా వచ్చేవి. అది గనుల మీద వచ్చే రాయల్టీ కావచ్చు, సింగరేణి మీద, అటవీ సంపద మీద వచ్చేది కావచ్చు. అది అంతా స్టేట్ ఓన్డ్ రెవెన్యూ. మొత్తం అన్నీ కలిపి స్టేట్ ఓన్డ్ రెవెన్యూ అని అంటారు. ఇది నేను పక్కాగా చెపుతున్నాను. సుమారు రూ.99,000కోట్లు ఎస్.ఓ.ఆర్ ఉన్నది. నేను గర్వపడుతున్నాను, సంతోష పడుతున్నాను. ఆంధ్రా దోపిడీ నుంచి విముక్తి అయితే, మనది పక్కా, ధనవంతమైన రాష్ట్రం అని చెపుతున్నాను. అది నిజం అయింది. నేను ఈరోజు చెప్పలేదు. ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా చెప్పింది. దేశంలో రెండే రెండు సర్‌ప్లస్ రాష్ట్రాలు ఉన్నాయి.

అది ఒకటి గుజరాత్, రెండవది తెలంగాణ. మిగిలినవన్నీ లోటులో ఉన్నాయి. తెలంగాణా సర్ప్లస్ రాష్ట్రంగా ఉన్నది. 15 సంవత్సరాలు మనం ఏదైతే వాదించామో, అది నిజం అని బుజువయింది. తప్పకుండా మనం ధనిక రాష్ట్రంగానే ఉన్నాము. ఇక రూ.16,000కోట్లు. మేము పెట్టిన రూ.1,15,000కోట్లలో రూ.99,000కోట్లు మన సొంత ఆదాయం. ఇప్పుడు ఉన్న రూ.16,000కోట్లు ఎలా అని ప్రశ్న వచ్చినప్పుడు కమర్షియల్ టాక్సెస్‌లో ప్రభుత్వ పక్షాన మాట్లాడిన న్యాయవాదులే కుమ్మక్కు కావడం, ఆ నాటి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోక పోవడం, మూడు నుంచి ఐదు వేల కోట్ల రూపాయలు కమర్షియల్ టాక్సు బకాయిలు లీగల్‌లో లాకప్ అయి వివిధ కోర్టులలో పెండింగులో ఉన్నాయి. మొన్ననే ఆదేశాలు ఇచ్చాము. వీటి మీద సీరియస్‌గా రెవ్యూ చేశాము. అడ్వకేట్ జనరల్‌కి చెప్పాము. అవసరమైతే ఇంకొక ఇద్దరు, ముగ్గురు సుప్రీం కోర్టు అడ్వకేట్లను ఎంగేజ్ చేయమన్నాం. వాటన్నింటిని ముక్కు పిండి వసూలు చేస్తాము. క్రొత్త పన్నులు వెయ్యము. ఓల్డ్ డ్యూస్‌ను సమర్థవంతంగా పనిచేసి రాబట్టుకోవాలి. గత సంవత్సరం భూముల అమ్మకంపైన రూ.6,500 పెట్టాము. మనం వేసుకున్న అంచనాలు నూటికి నూరు శాతం కరెక్టు అని రుజువైంది. సుమారు రూ.60,000కోట్లు పై చిలుకు 10 నెలల్లో మనం కలెక్ట్ చేసి, ఖర్చు పెట్టాం. ఆ లెక్కలన్నీ తమ ముందు ఉన్నాయి. తమరు వాటిని పరిశీలించవచ్చు.

మ. 1.40 ఇంకా రెండు నెలలు కలిపితే మనం అనుకున్నది చేరుకుంటాము. గత సంవత్సరం మనం పెట్టింది పది నెలల బడ్జెట్. 60 వేల కోట్ల పై చిలుకు end of the session కలెక్ట్ అవుతుంది. అప్రాప్రియేషన్‌లో మొత్తం ఎంత అనేది ఫిగర్ చెబుతారు. మార్చి నెలలో Receipts ఎక్కువ ఉంటాయి. అది మీకు కూడా తెలుసు అధ్యక్షా. 31 మార్చి నాటికి ఫైనల్ లెక్క వస్తుంది. రూ.60 వేల నుండి 65 వేల కోట్లు పది నెలల్లో మనకు సమకూరింది. ఈ రెండు నెలలు కలిపితే దగ్గర, దగ్గర 99వేల కోట్లు వస్తుంది. పెరిగిన FRBM, సెంట్రల్ డివల్యూషన్ కలిపినప్పుడు 99 వేల కోట్లకు పోతున్నాము. మిగిలిన రూ.16వేల కోట్లలో గత సంవత్సరం మైనస్ కనిపిస్తున్నది. ఎందుకంటే కేంద్రప్రభుత్వం నేరుగా ప్రణాళికా వ్యయం మీద 40 శాతం కోత విధించింది. దాంతో మనకు రావలసిన రూ.26, 27వేల కోట్లు రాలేదు. తమరికి తెలుసు కేంద్ర ప్రభుత్వ పథకాల మీద కేంద్రం నుండి వచ్చే నిధులు కూడా మన బడ్జెట్‌లో చూపిస్తాము. రిఫ్లెక్ట్ చేస్తాము. వాళ్లు ప్లాన్ మీద కోత విధించారు కాబట్టి మనకు రాదు.

మేము ఆరున్నరవేల కోట్ల భూముల అమ్మకం ఏదైతే అనుకున్నామో వాటిని మేము అమ్మలేదు. తెలంగాణా మీద విషం కక్కే కొన్ని పిచ్చి పత్రికలు తెలియక పిచ్చి పిచ్చి రాతలు రాస్తాయి. మేము నవ్వుకుని పక్కన పడేస్తాము. భూముల అమ్మకాల మీద ఆశించింది రూ.25వేల కోట్లు, వచ్చింది వెయ్యి కోట్లు అని పిచ్చి వార్తలు వ్రాశారు. అది నిజం కాదు. నిజమేమిటంటే మేము ఒక్క గుంట భూమి కూడా అమ్మలేదు. ప్రభుత్వం ఆ పని చేయనే లేదు. అమ్ముతామని అనుకున్నాము, కానీ అమ్మలేదు. మేము చేసిన మరో ప్రయత్నమేమంటే, ఎప్పుడూ ఏ ప్రభుత్వమూ కలలో కూడా ఊహించని విధంగా, పేదలు తెలంగాణ వ్యాప్తంగా ఎంతమందైతే గుడిసెలు వేసుకొని 125 గజాల స్థలంలో నివసిస్తున్నారో వారికి ఉచితంగా పట్టాలిచ్చి క్రమబద్ధీకరించాలని నిర్ణయం తీసుకున్నాం. దానికి సంబంధించినంతవరకూ మూడు లక్షల అర్వై వేల మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. వాళ్లందరికీ ఉచితంగానే పట్టాలు కల్పిస్తున్నాము. 125 గజాల పైన ఉన్నవారు ఎవరైతే ఉన్నారో వారందరికి స్వల్ప ధరలు పెట్టి క్రమబద్ధీకరించుకోమని చెప్పినం. ఆ క్రమబద్ధీకరణ కోసం వచ్చిన దరఖాస్తుల డబ్బులు 12.5శాతంగా చూసుకుంటే దాదాపుగా రూ.133కోట్లు డిపాజిట్‌గా వచ్చింది. దానికి ఎనిమిదింతలుగా దాదాపు ఇంకో వెయ్యి కోట్ల పైచిలుకూ క్రమబద్ధీకరణ పూర్తి అయితే, ప్రభుత్వానికి వస్తుంది. మేము ఊహించని దానిలో వచ్చింది వెయ్యి కోట్లు, భూముల అమ్మకం మీద రాలేదు. అసలు

అమ్మకమే జరగలేదు. ఎందుకు జరగలేదంటే, భూమ్ లేకుండే. అన్ని అప ప్రచారాల వల్ల, దుష్ప్రచారం వల్ల అమ్మలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూములు అమ్మినప్పుడు ఉన్న భూం ఇప్పుడు లేకుండే, ఆ రేటు లేకుండే. విలువైన భూములు ఎందుకమ్మాలే, అమ్మద్దు. కొద్దిగా ఓపిక పడదాం. భూం రానివ్వండని ఊరుకున్నాం. మళ్లీ ఇప్పుడు హైదరాబాద్‌లో దుష్ప్రచారాలన్ని పటాపంచలు అయిపోయి, కమ్ముకున్న మేఘాలు విడిపోయి, క్లారిటీ వచ్చింది. మళ్లీ హైదరాబాద్‌లో భయంకరంగా భూం పుంజుకుంటుంది. మనం పెట్టే ఫార్మాసిటి కావచ్చు, మన అప్రోచ్ కావచ్చు, మనం పెట్టే పరిశ్రమల పాలసీలు కావచ్చు తెలంగాణ సర్ప్లస్ రాష్ట్రమని డిక్లేర్ చేయడం కావచ్చు. పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. అలాగే రియల్ ఎస్టేట్ భూమ్ కూడా పెరుగుతుంది.

బెజవాడలో రియల్ ఎస్టేట్ భూమ్ పండుకున్నది, హైదరాబాద్‌లో భూములకు పరుగెడుతున్నారని నిన్న Times of India రిపోర్టు చేసింది. ఆంధ్రాలో భూం ఉన్నప్పుడు అమ్ముకున్నోళ్లందరూ మళ్లీ హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టడానికి వస్తున్నారు. Hyderabad is any day is Hyderabad. హైదరాబాద్ మనది కావడం అది మనకే ఉండడం. వారన్నట్టు శ్రీమతి సోనియా గాంధీ గారే initiative. దానిని ప్రపంచంలో ఎవ్వరు కాదనరు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది ఒక చరిత్ర. చరిత్రను ఎవ్వరూ తుడిపేయలేరు. ఖచ్చితంగా శ్రీమతి సోనియా గాంధీ గారి దయ వల్లనే తెలంగాణ వచ్చింది. కాదంటే, వారు మూర్ఖులు అవుతారు తప్ప, మంచోళ్లు ఎవరు కాదు. బుద్ధి, విజ్ఞత ఉన్నవారు దానిని అంగీకరిస్తారు. అందువల్ల తెలంగాణ రాష్ట్ర చరిత్ర ఎవరు, ఎప్పుడు వ్రాసినా ఆమె పేరు వ్రాస్తరు. అందులో అనుమానం ఏమీ లేదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా) : పాఠ్యపుస్తకాల్లో పెట్టాలి.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు : తప్పేముంది అందులో, పెట్టినా కూడా తప్పులేదు. There is nothing wrong. కనీస మర్యాద అది. తెలంగాణాకు ఆ సంస్కారం ఉంది సుధాకర్ రెడ్డి గారు. "జిస్‌కా కాయ ఉస్‌కా గాయా" అంతమందమన్న కృతజ్ఞత లేకుంటే ధర్మం కాదు. కొద్దిగా ఆలస్యం చేయచ్చు, ఉద్యమాలు చేయచ్చు, పిల్లలు చనిపోయి ఉండవచ్చు, మనం కూడా జైళ్లకు పోవచ్చు, ఇవన్నీ బాధలు కావచ్చు. But at the end of the day, శ్రీమతి సోనియా గాంధీ గారి దీవెనలతోనే, వారి initiativeతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిన సత్యాన్ని ఎవరు కాదనలేరు. అది చరిత్రలో ఉండిపోతుంది. నేను పోయినసారి చెప్పాను, ఈరోజు కూడా చెబుతున్నాను. వారికి ధన్యవాదాలు కూడా చెప్పాము. Fact always remains a fact. దానిని తుడిచేస్తమని ఎవ్వరైనా భావిస్తే..... ఇంకోమాట కూడా మన మిత్రులు ఒప్పుకోవాలి. ఇచ్చింది శ్రీమతి సోనియా గాంధీ, తెలంగాణాను మరి తెచ్చిందెవరో కూడా చెప్పాలి. దానికి ధైర్యం కూడా ఉండాలి. విజ్ఞత రెండు వైపుల ఉండాలి. తప్పకుండా ఉండాలి కదా. ఉద్యమ చివరి దశలో మొత్తం తెలంగాణ కాంగ్రెస్ కాదు, కొంతమంది కాంగ్రెస్ నాయకులు. మొత్తం మంది కాదు కాని, కొందరు పదవుల్లో ఊరేగిన వారు ఊరేగారు చివరిదాక. కొంతమంది కాంగ్రెస్ నాయకులు మాత్రం చాలా ధైర్యంగా ముందుకు వచ్చారు. యాదవ రెడ్డి గారు, ఆమోస్‌గారు, ఇంద్రసేన రెడ్డి గారు ఇంకా కొంతమంది పెద్దలు ఉన్నారు. వారు ఏదైతే అది అవుతుందని తెగబడి ముందుకొచ్చి గాంధీభవన్‌లో జండా దగ్గర ఆంధ్రా ముఖ్యమంత్రిని కొట్లాడి నిలదీశారు. ఎవరు కాదంటారు? ఆ విధంగా చివరకు అందరం కలిశాము. విద్యార్థులను నేను రానీయలేదు. నేను ఆమరణ దీక్ష చేసిన తరువాతనే విద్యార్థులు ఎంటర్ అయ్యారు. అప్పటిదాకా విద్యార్థులను నేను రానీయలేదు.

ఎందుకంటే ఎమోషనల్ ఎలిమెంట్ వస్తే మళ్లీ గతంలోవలే అవుతుందని చెప్పి చాలా తెలివిగా వారిని నేను రానీయలేదు. తరువాత మాత్రం అందరూ జేరినారు.

అప్పుడు విద్యార్థులు కూడా వచ్చి ఫ్రంట్ రోలో చేరారు. ఏమైతేనేం తెలంగాణా తెచ్చుకున్నాము. ఇచ్చింది మాత్రం తప్పకుండా శ్రీమతి సోనియాగాంధీ గారే. అది చరిత్రలో ఉంటుంది. తెలంగాణా సమాజమంతా కలిసి తెలంగాణాను తెచ్చుకున్నాం. అందులో డౌట్ లేదు. ప్రజలంతా కలిసి తెచ్చుకున్నారు. మీరు లేవనెత్తిన అంశాలకు భగవంతుడు ఇచ్చిన విజ్ఞత మేరకు సమాధానం చెప్పేందుకు ప్రయత్నం చేశాను. నూరు శాతం నేను నిజమే చెప్పాను తప్ప అబద్ధాలు చెప్పలేదు. చెప్పే అక్కర కూడా లేదు. బిసిల విషయంలో, ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో త్వరలో I promise the House before end of the House అఖిల పక్ష సమావేశాన్ని పిలుచుకుందాము. శాసన సభలోనే పిలుచుకుందాము. అందరం కలిసి నిర్ణయాలు తీసుకుందాము. ఆ ప్రకారం ముందుకు పోదాము. ధన్యవాదాలు.

శ్రీ కె. నాగేశ్వర్ (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) (మైకు లేకుండా) ః శాసనసభలో లాగా మన సభ కూడా లైవ్ పెట్టాలి.

శ్రీ కె. చంద్రశేఖర రావు ః నాగేశ్వర రావు గారూ! చక్కటి మాట చెప్పారు. వాస్తవానికి ఇది అప్పర్ హౌస్. ఇక్కడ intellectual debate జరుగుతుంది. లైవ్ టెలికాస్ట్ పెట్టమని సెక్రటరీగారికి కూడా చెప్పాను. ఎవరు ఏది చూడాలనుకుంటే అది చూస్తారు. రెండింటినీ అందుబాటులోకి తీసుకువస్తే, రెండు ఫ్రేములు పెట్టండి, ఇష్టమున్నవాళ్లు చూస్తారు. నేను ఈ రోజే సెక్రటరీ గారిని రిక్వెస్ట్ చేస్తాను. తమరు కూడా ఆదేశించండి అధ్యక్షా. సభాపతి కాబట్టి తమరు, స్పీకరు గారు ఆదేశించండి. అసెంబ్లీతోపాటు మండలి కూడా తప్పకుండా లైవ్ టెలికాస్ట్ కావాలి. అది ధర్మం. ఆ విధంగా అయితేనే మనందరికీ గౌరవం ఉంటుంది.

శ్రీ డి. శ్రీనివాస్ ః గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా వివరంగా చెప్పారు. చిన్న విషయమైనా ముఖ్యమైన విషయం. ఏదైతే నేను గౌరవ ప్రజాప్రతినిధులకు ఇబ్బందులు వస్తున్నాయని, గౌరవం దొరకడం లేదని, వారికి harassment జరుగుతుందని అన్నానో, వారిని మీరు పార్టీలో జాయిన్ కాండీ అనేది కరెక్ట్ కాదు. మీరు పార్టీలో జాయిన్ అయితే మీ పనులు చేస్తాము, డబ్బులిస్తాము అనేది కరెక్ట్ కాదు. దయచేసి మీరు దానిమీద క్లారిటీతోటి instructions ఇవ్వాల్సిన అవసరం ఉంది.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు ః తెలంగాణాలో ఏ నియోజకవర్గమైన, మండలమైనా, జిల్లా అయినా అంతా మనదే. అంతకంతకూ అభివృద్ధి అయితేనే మనందరి గుండెలనిండా సంతృప్తి ఉంటుంది. మేము ఆ పద్ధతే పెట్టుకున్నాము. నిజానికి మా మంత్రులందరికీ నామీద కోపం కూడా వచ్చింది. ఎట్లా సార్ మేము పోతే కనీసం వారు మమ్మల్ని ఖాతర్ చేయలేదు. ఒక్క పైసా పని కూడా ఇవ్వలేదు. మీరేమో లిబరల్‌గా ఉండాలని అంటున్నారు. దానికి నేను అట్లే ఉండాలని కూడా చెప్పాను.

ఈరోజు "మిషన్ కాకతీయ" పెట్టాము. ఈ సంవత్సరం తీసుకున్న 20శాతం చెరువులు ఏవైతే ఉన్నాయో ప్రతి తాలూకాలో, ప్రతి మండలంలో, ప్రతి జిల్లాలో ఈ మండలంలో చెరువుల పని ఉంటుంది, ఈ మండలంలో చెరువుల పని ఉండదని ఉండదు. అది కాంగ్రెస్ ఎమ్మెల్యే నియోజక వర్గం కావచ్చు, లేకపోతే ఇంకో ఎమ్మెల్యే నియోజకవర్గం కావచ్చు, ఇంకో పార్టీ వారు కావచ్చు. ఆ వివక్ష లేదు.

"Drinking Water Grid" గురించి తీసుకుంటే, అక్కడ ఛైర్మన్ కాంగ్రెస్ వారు ఉన్నారా? టిడిపి వారున్నారా? టిఆర్ఎస్ వారున్నారా? లేక ఇంకెవరన్నా ఉన్నారా? వివక్ష లేదు. అందరికి వస్తుంది.

"Power Supply" గురించి తీసుకుంటే, అందరికి వస్తుంది. కానీ, గౌరవ సభ్యులు శ్రీ డి.శ్రీనివాస్ గారు చెప్పిన మాట వాస్తవం. నిజామాబాద్ జిల్లాలోని ఒక ప్రత్యేకమైన ప్రాంతంలో కొంత ఇబ్బంది జరుగుతోంది. అక్కడున్నటువంటి జడ్‌పిటిసి సభ్యులు బాధపడుతున్నారు.

జిల్లా పరిషత్తులో వాళ్లకు జడ్పీటిసిల మధ్య మీకింత, మీకింత అని కొంత, కొంత పంపిణీ చేసుకుంటారు. వారికి రావాల్సింది రాకుండా ఇబ్బందిపడుతున్నట్లుగా వారు నా దృష్టికి కూడా తెచ్చినారు. ఖచ్చితంగా అది సవరిస్తానని వారికి చెప్పాను. వారు నాతో చెప్పే నాటికే ఆ ఆర్డర్స్ అన్ని ఇచ్చారు. తరువాత జరిగే దానిలో అలా జరుగకుండా చూసేందుకు తప్పకుండా ప్రయత్నం చేస్తానని వారికి నేను హామీ ఇస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again on Monday, the 16th March, 2015 at 10.00 A.M.

(The House then adjourned at 1.50 p.m. to meet again at 10.00 am on Monday, the 16th March, 2015)

*******

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**